తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 132 పేజీలు: 16 వెల: 6.50

: fb.com/vaartha Digital
epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

విమాన ప్రమాదం వార్త వినగానే నా హృదయం ముక్కలైంది. అది మాటలకందని విషాదం

- ప్రధాని మోడీ



ఊహించని విధంగా కుప్పకూలిన విమానం 241 మంది ప్రయాణికులతో పాటు 20 మంది మెడికల్ విద్యార్థుల ప్రాణాలు హరించడం పెనువిషాదం. ఢిల్లీ-లండన్ వయా అహ్మదాబాద్ ఎయిరిండియా విమానం అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన ఐదు నిముషాల్లోనే కూలిపోవడం మొత్తం దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రమాదానికి కారణాలు తెలియవలసి ఉంది.

# ఘోర విషాదం

## కుప్పకూలి.. భగ్గుమన్న విమానం



గురువారం అహ్మదాబాద్‌లో మెడికల్ హాస్టల్ భవనంపై కూలిన విమానం



గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

## విమానంలో 169 మంది భారతీయులు

**అహ్మదాబాద్,జూన్ 12:** అహ్మదాబాద్ సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంనుంచి లండన్‌కు బయలుదేరిన కొన్ని సెకన్లలోనే ఎయిరిండియా విమానం ప్రమాదానికి లోనయింది. మొత్తం 242 మందిప్రయాణీకులతో వెళుతున్న విమానంలో సాంకేతిక సమస్య రావడంతో ఒక భవనంపై కూలిపోయింది. మొత్తంప్రయాణీకుల్లో 169 మంది భారతీయులున్నారు. 53 మంది బ్రిటన్‌పౌరులు, ఏడుగురు పోర్చుగల్ వాసులు, ఒకరు కెనడాకు చెందినవారు ఉన్నారు. 11 మంది చిన్నారులుంటే మరో ఇద్దరుపసికందులు కూడా ఉన్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. మరోవైపు విమానం బిజెమెడికల్‌కళాశాల హాస్టల్‌పై కూలడంతో విద్యార్థుల్లో కొందరు మృతిచెందారని వినిపిస్తోంది. ప్రమాదంపై దర్యాప్తునకు సంపూర్ణ సహకారం ఇస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. ప్రయాణీకులకోసం 1800-5691-444 నంబరును అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు హుటాహుటిన అహ్మదాబాద్‌చేరుకుని ప్రమాద వివరాలను తెలుసుకని ప్రధానికి నివేదించారు.



ఘటనా స్థలంలో మృతదేహాలను తరలిస్తున్న సహాయక సిబ్బంది



## కుమార్తెకోసం లండన్ బయలుదేరిన రూపానీ.. ప్రమాదానికి బలి

5



## మృత్యుంజయుడు ఒక్కడే

**అహ్మదాబాద్,జూన్ 12:** ఎయిరిండియా బోయింగ్ విమానప్రమాదం నుంచి ఏకైక ప్రయాణీకుడు మృత్యుంజయుడుగా బయటపడ్డాడు. అహ్మదాబాద్ పోలీస్ కమినర్ మాట్లాడుతూ 11ఎ సీటులో ఉన్న వ్యక్తి బయటపడ్డాడని, ప్రమాదం నుంచి నడుచుకుంటూ బయటకు వచ్చేసాడని, ఆ ప్రయాణీకుడిని రమేష్‌విశ్వాస్‌కుమార్(38)గా గుర్తించామని చెప్పారు. మరో ప్రయాణీకుడు ఢిల్లీనుంచి అహ్మదాబాద్‌కు వస్తున్న >>2

## అహ్మదాబాద్ విమానాశ్రయంలో పెను ప్రమాదం

### గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ సహా 241 మంది దుర్మరణం

### విమానం మెడికల్ హాస్టల్‌ను ఢీ కొనడంతో 20 మంది విద్యార్థుల మృతి

- టేకాఫ్ అయిన ఐదు నిమిషాల్లోనే పతనం
- ప్రధాని మోడీ దిగ్భ్రాంతి.. తక్షణ చర్యలకు ఆదేశం
- సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించిన కేంద్ర మంత్రులు అమిత్‌షా, రామ్మోహన్‌నాయుడు, ఉన్నతాధికారులు
- దుర్ఘటనపై డిజిసిఎ దర్యాప్తు ఆరంభం

**అహ్మదాబాద్,జూన్ 12:** భారత పౌరవిమానయాన రంగంలో దుర్దినం. అత్యంత అనుభవం కలిగిన పైలట్లు నడిపినా విమానం గాల్లోకి ఎగిరినట్లే ఎగిరి కేవలం 825 అడుగుల ఎత్తులో ఉండగానే కుప్పకూలిపోయింది. సిబ్బందితోసహా 241 మంది అగ్నికి ఆహుతయిపోయారు. అహ్మదాబాద్ సర్దార్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిక్షణాలకే బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం కుప్పకూలి మంటల్లో ఆహుతయిపోయింది. మృతుల్లో తన కుటుంబాన్ని చూసేందుకు వెళుతున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్‌రూపానీ కూడా ఉన్నారు. ఇటీవలే వివాహం అయిన నవవధువు తన భర్తను కలిసేందుకు లండన్ వెళ్లేందుకు ఇదే విమానంలో వెళుతున్నారు. ప్రమాదంలో ఎయిర్‌హోస్టెస్‌లు >>2

## మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం

### -టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్

**అహ్మదాబాద్,జూన్ 12:** అహ్మదాబాద్‌లో జరిగిన బోయింగ్‌విమాన ఘోరప్రమాదంలో మృతులకుటుంబాలకు ఒక్కొక్కరికి కోటిరూపాయలు పరిహారంగా చెల్లించనున్నట్లు టాటా గ్రూప్ ఎయిరిండియా ప్రకటించింది. అలాగే ప్రమాదంలో గాయపడిన వారి వైద్యఖర్చులను కూడా కంపెనీయే పూర్తిగా >>2



## మంటల వల్లే సాయం ఆలస్యం

### క్షతగాత్రులను పరామర్శించిన అమిత్‌షా

**అహ్మదాబాద్,జూన్ 12:** అహ్మదాబాద్ నగరశివార్లలో కుప్పకూలిన ఎయిరిండియా విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, విమానం పేలిన వెంటనే మంటలు వ్యాపించాయని, మంటలు వ్యాపించడంవల్లనే ఎవ్వరినీ కాపాడేపరిస్థితి లేకుండాపోయిందని కేంద్ర >>2

## సూపర్-6లో కీలకం 'తల్లికి వందనం'

### ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం

### ఎందరు పిల్లలుంటే అందరికీ పథకం: మంత్రి లోకేష్



**విజయవాడ,జూన్12.,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలున్నా ఇస్తామని ముందే చెప్పామని, అలా చెప్పినట్లుగానే అందరికీ ఇస్తున్నామని మానవ వనరులశాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. కూటమి ఏడాది పాలన సందర్భంగా సిఎం చంద్రబాబుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి నిధులు ఇవాళ్టి నుంచి తల్లుల ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ రూ.13,000 చొప్పున ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఒక్కో విద్యార్థికి సంబంధించి మిగతా 2000 రూపాయలను పాఠశాలల నిర్వహణ నిధి కింద ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్లుగా పరుగులు పెట్టిస్తామని లోకేశ్ అన్నారు. 67 లక్షల మందికి తల్లికి వందనం ఇస్తున్నామని దానికి రూ.10,091 కోట్లుఖర్చు అవుతుంది వివరించారు. ఈ నిధుల నుంచి స్కూళ్ల డెవలప్‌మెంట్‌కు రూ.1,346 కోట్లు వెళ్తాయని అన్నారు.అమ్మ ఒడి మార్గదర్శకాలే పాటిస్తూ అదనంగా ఎంతమంది పిల్లలున్నా ఇవ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. గత ప్రభుత్వం 42,61,965 మందికి అమ్మ ఒడి ఇచ్చిందని కాని కూటమి ప్రభుత్వం 67,27,164 మందికి తల్లికి వందనం ఇస్తున్నామని వెల్లడించారు. అలానే ఈ పథకానికి గత ప్రభుత్వం రూ.5,540 కోట్లు ఖర్చుపెడితే తాను రూ.8,745 కోట్లు ఇస్తున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రంలో ఒకే బిడ్డ ఉన్న తల్లులు 18,55,760, ఇద్దరు బిడ్డలు ఉన్న తల్లులు 14,55,322, ముగ్గురు పిల్లలు ఉన్న తల్లులు 2,10,684, నలుగురు పిల్లలు ఉన్న తల్లులు >>2



## మోగిన బడి గంటలు

### తగ్గిన పుస్తకాల బరువు

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బడి గంటలు మోగాయి. వేసవి శెలువులు ముగియడంతో బడికి బిలబిల మంటూ చేరుకున్నారు. నూతన విద్యాసంస్కరణ, విద్యావిధానం,తగ్గిన పుస్తకాల బరువు ఇతర నూతన అంశాలతో 2025-26 విద్యా సంవత్సరం ఆరంభమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 35 లక్షల మంది విద్యార్థులకు నేటి నుంచే విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీని ప్రభుత్వం ప్రారంభించింది. కిట్‌లోబ్యాగు, యూనిఫాం,బూట్లు, సాక్సులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బెల్టు, డిక్షనరీ ఉంటాయి. అలాగే పాఠశాలల్లో నేటి నుంచి సంసిద్ధత కార్యక్రమాలు చేపడతారు. అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభిస్తారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం అన్నం చోటు చేసుకుంది. విద్యాశాఖ సమాచారాన్ని అనుసరించి ఈ విద్యా సంవత్సరంలో 233 రోజులు బడులు నిర్వహిస్తారు. 83 రోజులు వివిధ రూపాల్లో సెల >>2

# రాష్ట్ర ప్రగతిని ఆపలేరు..

### యేడాదిలో విధ్వంసంనుంచి వికాసం వైపు పయనం

### ఏ రాష్ట్రంలో లేని పెన్షన్లు ఇస్తున్నాం

### 2036 ఒలింపిక్స్ అమరావతిలో జరిపేలా టార్గెట్: కూటమి ప్రభుత్వ యేడాది పాలనపై మీడియాతో సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దులబండి వంటిదని అని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.కూటమి పాలన ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు, ఐటి, విద్యా, మానవవనరుల మంత్రి నారా లోకేష్‌తో కలిసి మాట్లాడుతూ.. ప్రజలు, ప్రజాస్వామ్యంగెలిచి ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తిచేసుకుంటున్నాం. సుపరిపాలనలో తొలి అడుగు పడింది. విధ్వంస పాలన నుంచి ఏకంగా వికాసం వైపు మన ప్రభుత్వం ప్రయాణం ప్రారంభించింది. కేంద్రంలో ప్రధానమంత్రి సహకారంతో ఆంధ్ర రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. ఉద్యోగాల విషయంలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు ప్రజా ప్రభుత్వం భర్తీ చేస్తోంది. డిఎస్సీని ఎట్టిపరిస్థితుల్లో ఆపాలని ప్రతిపక్ష పార్టీ సుమారు 24 కేసులు వేసింది. ఈ రోజుతో 24వ కేసు కూడా సుప్రీం కోర్టులో డిస్మిస్ అయింది. అవన్నీ తట్టుకుని డిఎస్సీ ప్రక్రియను పూర్తిచేస్తున్నాం. గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం. రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. డొమెస్టిక్ ఇన్వెస్ట్ మెంట్స్‌లో ఏపీ భారతదేశంలోనే నెంబర్ వన్‌గా ఉంది. 16శాతం పెట్టుబడులు ఎపికి వచ్చాయి.

ఇందులో భాగంగా టిసిఎస్, ఎల్జీ, ఎన్టీపిసి గ్రీన్, ఆర్సెల్లార్ మిట్టల్, బిపిసిఎల్, రిలయన్స్ రెన్యూ పవర్ లాంటి సంస్థలు ఈ రోజు ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కనుకనే విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుకోగలిగాం. రైల్వేజోన్ సాధించాం. అంతేకాకుండా భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాంప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. వృద్ధులకు రూ.వెయ్యిపెంచి రూ.4వేలుఅందిస్తున్నాం. వికలాంగులకు రూ.3వేలు >>2

13-6pg2exHMNWJQE.qxd:13-6pg2exHMNWJQE.qxd 1/1/02 7:38 AM Page 1




విరిగిపడిన విమాన టైర్లు


సహాయం కోసం సిద్ధంగా అంబులెన్సులు


మృతదేహాలను తరలిస్తున్న సహాయకులు


చెల్లాచెదురుగా పడిన విమాన శకలాలు

# ఘోర విషాదం

>> కూడా మరణించడంతో వారి కుటుంబాలు ఒక్కసారిగా బావురుమన్నాయి. గురువారం మధ్యాహ్నం 1.30 గంటలప్రాంతంలో గుజరాత్‌లోని పటేల్ ఎయిర్‌పోర్టులో 23వ రన్‌వేనుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా ఎఐ-171 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. టేకాఫ్‌కు అవసరమైనంత వేగం కూడా విమానం అందుకోలేకపోయిందని చెపుతున్నారు. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్‌ప్రాంతంలో విమానం సాంకేతిక సమస్యల కారణంగా కుప్పకూలిపోయింది. విమానం 625 అడుగుల ఎత్తులో ఉన్నపుడే సిగ్నల్స్ కోల్పోయింది. అత్యవసర పరిస్థితిని వివరిస్తూ ఎటిసికి పైలట్లు 'మేడే'కాల్ చేసారు. ఇదిజరిగిన కొద్ది క్షణాలకే విమానం కూలిపోయింది. టేకాఫ్ 1.30 గంటలకు కాగా 1.39 గంటలకే విమానం 625 అడుగుల ఎత్తునుంచి క్రమేపీ కిందికి దిగిపోతూ ఒక చెట్టును ఢీకొని ఆపై ఒక వైద్యకళాశాల హాస్టల్‌భవనాన్ని కూడా ఢీకొన్ని పడిపోయింది. ఒక్కసారిగా మంటలు అలుముకోవడంతో విమానం పైలట్లతోసహా క్రూసిబ్బంది మొత్తం 241 మంది చనిపోయినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకించింది. ప్రమాదానికి గురయిన బోయింగ్ వైడ్‌బాడీ డ్రీమ్‌లైనర్ 707 విమానం 11 ఏళ్లుగా ఎయిరిండియాలోపనిచేస్తోంది. సుదూరప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీ మొత్తంలోనే ఉంది. అందువల్లనేప్రమాద తీవ్రత మరింతపెరిగింది. వీరిలో 53 మంది బ్రిటన్‌వాసులు కాగా 169 మంది భారతీయులు. మృతుల్లో 11 మంది చిన్నారులుంటే మరో ఇద్దరు పసికందులు కూడా ఉన్నారు.

వ్యాపార ట్రిప్‌ల్లో వెళ్లే ప్రముఖులు, తమ వారిని కలిసేందుకు వెళ్లే కుటుంబీకులు వీరంతా ఒక్కసారిగా మంటల్లో అహుతయిపోయారు.

విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్‌లు వ్యవహరించారు. సమిత్‌కు ఎల్టీసీగా 8200గంటలు, కోపైలట్‌కు 1100 గంటల అనుభవం ఉందని డిజిసిఎ వెల్లడించింది. ఎటిసి సమాచారం మేరకు రన్‌వే 23నుంచే గాల్లోకి టేకాఫ్ అయిందని, కొద్దిసేపటికే ఎటిసికి మేడేకాల్ అంటే అత్యవసరకాల్ వచ్చిందని ఆ కాల్ వచ్చిన కొద్ది క్షణాలకే విమానం కూలిపోయిందని తెలిపింది. ఎమర్జెన్సీ సమయాల్లో పైలట్లు మూడుసార్లు మేడే పదాన్ని చెపుతారు. ఫ్రెంచ్‌పదం మైడేర్‌నుంచి వచ్చింది. సాయంచేయండి అని దీని అర్థం విమానాలు, నౌకల్లోకూడా మేడేకాల్ వినియోగిస్తారు. ప్రస్తుతం ఎయిరిండియా బోయింగ్ పైలట్లుకూడా ఇదే పదం వినియోగించారు.

**మెయింటెనెన్స్‌లోపాలు..!**

ప్రమాదం జరిగిన విమానానికి సకాలంలో ఓవర్‌హాలింగ్‌చేయ డంలో కూడా నిర్లక్ష్యం వహించినట్లు ఎయిర్‌ఇండియాపై ఆరోప ణలున్నాయి. పలుపర్యాయాలు ఈవిమానానికేసాంకే తికలో పాలు ఎదురయ్యాయి. గడచిన ఏడాది డిసెంబరులో కూడా ఇదే విమానంలో పొగలు వచ్చాయి. ఏడాదిలో రెండుసార్లు సాంకేతిక సమస్యలు రాగా జూన్, డిసెంబరు మాసాల్లో కూడా భారీ ప్రమాదాలు తప్పినట్లు అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై డిజిసిఎ కూడా తన దర్యాప్తులో విమానం సాంకేతిక లోపాలేనని ప్రాథమికంగా గుర్తించింది. కాగా విమానంలో 10 మందిక్రూసిబ్బందితోపాటు మొత్తం 242 మంది ప్రయాణిస్తుండగా 241 మందిప్రాణాలు వదిలినట్లు తేలింది.

**ప్రమాదంనుంచి బయటపడిన మృత్యుంజయుడు**

కాగా ఎయిరిండియా బోయింగ్ విమానప్రమాదంనుంచి ఏకైక ప్రయాణీకుడు మృత్యుంజయుడుగా బయటపడ్డాడు. అహ్మదాబాద్ పోలీస్ కమినర్ మాట్లాడుతూ 11ఎ సీటులో ఉన్న వ్యక్తి బయటపడ్డాడని, ప్రమాదంనుంచి నడుచుకుంటూ బయటకు వచ్చేసాడని, ఆ ప్రయాణీకుడిని రమేష్ విశ్వాస్‌కుమార్(38)గా గుర్తించామని చెప్పారు. మరో ప్రయాణీకుడు ఢిల్లీనుంచి అహ్మదాబాద్‌కు వస్తున్న సమయంలోనే విమానంలో సమస్యలున్నట్లు గుర్తించి వాటిని విడియోతీసి వైరల్‌చేసాడు. ఎసి, సీట్లు, పారిశుధ్యం వంటి వాటితోపాటు విమానంలో సాంకేతికసమస్యలు కూడా ఉండొచ్చని ట్వీట్‌చేసాడు. వీటన్నింటినీ గుర్తించి విమానం ఢిల్లీనుంచి అహ్మదాబాద్‌కు చేరుకోగానే తాను దిగిపోయినట్లు ఆకాశ్‌అవస్థ అనే ప్రయాణీకుడు తన ట్వీట్‌తో వైరల్‌చేయడంతో విమానంలో సాంకేతికలోపాలు ఎక్కువగానే ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.

## మంటల వల్లే సాయం ఆలస్యం

>> హోంమంత్రి అమిత్‌షా ఆవేదన వ్యక్తంచేసారు. ఎయిరిండియా బోయింగ్‌డ్రీమ్‌లైనర్ కుప్పకూలిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. అహ్మదాబాద్ ఆసుపత్రులకువెళ్లి ఆయన క్షతగాత్రులను పరామర్శించారు. అలాగే ఏకైకమృత్యుంజయుడు రమేష్ విశ్వాస్‌కుమార్‌ను కూడా ఆయన ఓదార్చారు. అతనికి అన్నివిధాలా అండగా ఉంటాం. మృతులను గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్షలుచేస్తున్నామని పరీక్షలుచేసిన తర్వాతనే మృతుల వివరాలను వెల్లడిస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట పర్యటనలో కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, గుజరాత్‌సీఎం భూపేంద్రపటేల్ ఇతర మంత్రులు అధికారులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం

>> భరిస్తుందని, వారికి అవసరమైన అన్ని సంరక్షణ దీర్ఘకాలిక అవసరాలకు అండగా నిలుస్తుందని టాటాసన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ ప్రకటించారు. కాగా ఈ విమానంలో 169 మంది భారతీయులుంటే పదిమంది సిబ్బంది. 53 మంది బ్రిటన్‌పౌరులు, ఏడుగురు పోర్చుగల్ జాతీయులు, ఒకరు కెనడా దేశస్తుదున్నారు. మృతుల్లో 217 మంది పెద్దలు, 11 మంది పిల్లలు, ఇద్దరు పసికందులున్నారని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ స్వయంగా ప్రకటించారు. విమానప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్నట్లు చెపుతున్న వైద్యకళాశాల భవనాన్ని టాటా సన్స్ పునర్నిర్మిస్తుందని చంద్రశేఖరన్ హామీ ఇచ్చారు.

## మృత్యుంజయుడు ఒక్కడే

>> సమయంలోనే విమానంలో సమస్యలున్నట్లు గుర్తించి వాటిని విడియోతీసి వైరల్‌చేసాడు. ఎసి, సీట్లు, పారిశుధ్యం వంటి వాటితోపాటు విమానంలో సాంకేతికసమస్యలు కూడా ఉండొచ్చని ట్వీట్‌చేసాడు. వీటన్నింటినీ గుర్తించి విమానం ఢిల్లీనుంచి అహ్మదాబాద్‌కు చేరుకోగానే తాను దిగిపోయినట్లు ఆకాశ్‌అవస్థ అనే ప్రయాణీకుడు తన ట్వీట్‌తో వైరల్‌చేయడంతో విమానంలో సాంకేతికలోపాలు ఎక్కువగానే ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.

## సూపర్-6లో కీలకం 'తల్లికి వందనం'

>> 2,053 మంది ఉన్నారని వారందరికీ తల్లికి వందనం ఇస్తున్నామని లోకేష్ తెలిపారు. తల్లి లేని పిల్లలకు తండ్రికి లేదా గార్డియన్ ఖాతాలో తల్లికి వందనం డబ్బులు జమ చేస్తామని అలానే అనాథ పిల్లలుంటే జిల్లా కలెక్టర్ నిర్ధారించిన ప్రకారం వారి ఖాతాలో నిధులు జమ చేస్తామని అన్నారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి నిధులు ఇవాళ్టి నుంచి తల్లుల ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ రూ.13,000 చొప్పున ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లోని 76,000 మందికి కూడా తల్లికి వందనం వర్తింపచేశామని తెలిపారు. తల్లికి వందనం జాబితా సచివాలయం, గ్రామ, వార్డు కార్యాలయాల్లోనూ ఉంచుతామని, ఇంకా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే తెలియజేస్తే పరిష్కారం చేస్తామని తెలిపారు. ఫిర్యాదుల స్వీకరణకు జూన్ 26 వరకు గడువు పెట్టామని జూన్ 30న తల్లికి వందనం తుదిజాబితా పెడతామని తెలిపారు.

## నేడు, రేపు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాల్లో కదలిక రానుంది. రెండు వారాల విరామం తర్వాత రుతుపవనాల్లో కదలిక ఆరంభమైందని వాతావరణ శాఖ చెబుతుంది. గత నెల 29వ తేదీ తర్వాత నిలిచిపోయిన నైరుతి రుతుపవనాలు ఒకటి, రెండు రోజుల్లో మళ్లీ పురోగమించే వాతావరణం నెలకొంది. రెండు, మూడు రోజుల్లో కర్ణాటక, కొంకణ్, గోవా, ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. తమిళనాడు, తెలంగాణ, ఎపిలో వర్షాలు పెరగనున్నాయి.

## సిఎం నేటి విశాఖ టూర్ రద్దు

**విజయవాడ జూన్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** నేడు విశాఖలో నిర్వహిస్తున్న న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ రీజనల్ వర్క్ షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనాల్సి ఉంది. అయితే అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో విశాఖ కార్యక్రమం రద్దు అయింది. అలాగే ప్రమాదం కారణంగా రేపటికి వాయిదా పడిన సుపరిపాలనలో తొలి అడుగు పేరిట నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం కూడా రద్దు అయింది.

## ప్రభుత్వ విజయోత్సవ సభ నేటికి వాయిదా

**విజయవాడ.జూన్12,.ప్రభాతవార్తప్రతినిధి:** అహ్మదాబాద్ విమాన ప్రమాదం నేపథ్యంలో ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ సభను ఈ నెల 13 శుక్రవారానికి వాయిదా వేసింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా సభను వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

## వైఎస్సార్సీ నేత సజ్జలకు మహిళా కమిషన్ నోటీసులు

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామ కృష్ణారెడ్డికి రాష్ట్ర మహిళా కమీషన్ నోటీసులు జారీ చేసింది. వీళ్లంతా పిశాచాలు, రాక్షసులు కలిసిన సంకర తెగ అంటూ రాజధాని అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సజ్జలపై ఆరోపణలతో కూడిన ఫిర్యాదుపై ఈ నోటీసులు జారీ చేసినట్లు మహిళా కమీషన్ చైర్‌పర్సన్ శైలజా రాయపాటి తెలిపారు. అంతేకాకుండా ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వచ్చిన వార్తలను మహిళా కమీషన్ సూమోటోగా తీసుకుందని వివరించారు. దీనిపై అమరావతి మహిళలు, రైతులు సైతం మహిళా కమీషన్‌ను కలిసి ఫిర్యాదు చేశారనివివరించారు. ఈ నేపథ్యంలో ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఏ ఆధారాలతో ఇలాంటి వ్యాఖ్యలు చేశారో... ఈ నెల 18న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని కమీషన్ స్పష్టం చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 13-06-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
విదియ మ.3.16
పూర్వాషాఢ రా.11.18
వర్జ్యం ఉ.7.39-9.19
దు.ఉ.8.12-9.04, 2) మ.12.34-మ.1.26
శుభసమయం : ఉ.9.25-10.00, 2) సా.6.30-7.10
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఏపని చేపట్టినా విజయవంతంగా పూర్తిచేస్తారు. విలువైన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**వృషభం :** ఆరోగ్య, వాహనాల విషయాలలో మెలకువ చాలా అవసరం. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలు.

**మిథునం:** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**సింహం:** జీవితభాగస్వామి సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శుభవార్తలు వింటారు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు. గృహ యోగం.

**తుల :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** పారిశ్రామిక, వైద్య రంగాలలోని వారికి విదేశీ పర్యటనలువుంటాయి. ఉద్యోగ యత్నాలు కలిసివస్తాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**మకరం:** సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి.

**కుంభం:** వైద్య, విద్య రంగాలలో వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం :** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


గురువారం అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం దృశ్యం

## బ్లాక్‌బాక్స్ రికవరీలో అధికారులు నిమగ్నం!

### పక్షులు ఢీకొనడంవల్లే కూలిపోయిందా?

**అహ్మదాబాద్,జూన్ 12:** అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిరిండియా బోయింగ్‌డ్రీమ్‌లైనర్ విమానానికి సంబంధించి బ్లాక్‌బాక్స్‌ను రికవరీచేసేందుకు డిజిసిఎ అధికారులు కృషిచేస్తున్నారు. అటు సర్దార్‌పటేల్ ఎయిర్‌పోర్టు అధికారులతోపాటు, టాటా ఎయిరిండియా అధికారులు కూడా బ్లాక్‌బాక్స్ స్వాధీనం అయితే ప్రమాదానికి గల అసలు కారణాలు తెలుస్తాయని చెపుతున్నారు. బ్లాక్‌బాక్స్ అనేది విమానం పనితీరు, పైలట్లమధ్య సంభాషణలను రికార్డుచేసేందుకు ఈ బాక్స్ ఏర్పాటుచేస్తారు. ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ రెండు భాగాలను బ్లాక్‌బాక్స్‌గా పరిగణిస్తారు. ఫ్లైట్ డేటా రికార్డర్ విమానం ఎంత ఎత్తులో ఉంది. ఎంతవేగంతోప్రయాణిస్తోంది. ఫ్లైట్‌కంట్రోల్స్ పనితీరును రికార్డుచేస్తుం ది. ఫ్లైట్‌డేటా రికార్డర్ ఎత్తు వేగం ఇంజిన్‌థ్రస్ట్ ఫ్లైట్ పాత్ డేటాతోసహా మొత్తం ముఖ్యమైన టెక్నికల్ పారామీ టర్స్ అన్నీ నమోదుచేస్తుంది. ఇక కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ పైలట్లమధ్య సంభాషణలు ఎటిసినుంచి వచ్చే ఆదేశాలు సేకరిస్తుంది. ఈ బాక్స్ లభిస్తే విమానప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయి. ఈ బ్లాక్ బాక్సులు అత్యంత దృఢంగా ఉంటాయి. ఎలాంటి ప్రమాదం అయినా తట్టుకుంటాయి. ప్రకాశవంతమైన నారింజరంగులో ఉంటే ఈ బాక్స్ పేలుళ్లు, మంటలు, నీటిపీడనం, హైస్పీడ్‌క్రాష్‌లను కూడా తట్టుకుంటుంది. 25 గంటల ఫ్లైయిట్ సమాచారాన్ని రికార్డుచేసి ఈ బ్లాక్‌బాక్స్ భద్రపరుచుకునే సామర్థ్యంతో ఉంటుంది. వైమానికరంగంలోపనిచేసిన సీనియర్ పైలట్ కెప్టెన్ సౌరభ్ భట్నాగర్ బహుశా పక్షలు ఢీకొనడంవల్ల రెండు ఇంజన్ల శక్తిని కోల్పోయి ఉంటాయన్న అనుమానం వ్యక్తంచేసారు. టేకాఫ్ బాగానే ఉందని, లానయండింగ్‌గేర్ పైకి లేవడానికి ముందే విమానం కిందకు దిగుతున్నట్లుకనిపించిందన్నారు. ఇది ఇంజిన్ వైఫల్యాన్ని సూచిస్తోందని, విమానానికి లిఫ్ట్ అయ్యేందుకు కావాల్సిన శక్తిలేకపోవడంవల్లే జరిగినట్లు కనిపిస్తున్నదన్నారు. టేకాఫ్ అసమానంగా జరిగిందని, నియంత్రణలేకుండా కిందకు వచ్చిందని అందువల్లనే పైలట్ మేడేకాల్‌చేసినట్లు స్పష్టం అవుతోందన్నారు. టేకాఫ్ సమయంలో పక్షులు ఢీకొట్టి ఉంటే, ఆరేడు నిమిషాల తర్వాత పడిపోవడం ప్రారంభం అయి ఉండవచ్చని అంచనావేసారు. ఇది చాలా కొత్త విమానం అని చెపుతూనే 11 ఏళ్ల విమానంకాబట్టి సాంకేతికసమస్యలు కూడా తక్కువగానే ఉండవచ్చని అంచనావేసారు.


విమాన ప్రమాదంలో మరణించిన పైలట్లు

## బిజె వైద్యకళాశాల హాస్టల్‌పై పడిన విమానశకలాలు

### 20 మందికి పైగా విద్యార్థులు మృతి

**అహ్మదాబాద్, జూన్ 12:** నగరంలోప్రమాదానికి గురయిన ఎయిర్‌ఇండియా విభాగం ఎఐ-171 జనావాసాల్లోపడింది. దీనితోని కొన్ని భాగాలుఅక్కడే ఉన్న బిజె మెడికల్ కళాశాల యూజి హాస్టల్‌భవనాలపై పడ్డాయి. ఇందులోనే మెడికల్‌కళాశాల యుజి విద్యార్థులు బసచేస్తున్నారు. అందరికీ భోజనవిరామసమయం కావడంతో అందరూ హాస్టల్‌లోనే ఉన్నట్లు తేలింది. శకలాలు భవనంపైపడి ఒకచోట భారీ స్థాయిలో మంటలు చెలరేగాయి. కనీసం 20మందికిపై విద్యార్థులు మృతిచెందినట్లు అధికారులు చెపుతున్నారు. ప్రమాదంజరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీసారు. ప్రస్తుతంమూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలుచేపట్టాయి. వదోదరనుంచి మరో రెండు బృందాలను అక్కడికి తరలిస్తున్నారు. ప్రమాదస్థలినుంచి అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రివరకూ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటుచేసారు.

## బోయింగ్ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు!

### పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు

**అహ్మదాబాద్,జూన్ 12:** సాంకేతికలోపంతో కుప్పకూలిన టాటా ఎయిరిండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్‌ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించామని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విజయవాడలో ఉన్న కేంద్ర మంత్రి ప్రధానిమోడీ ఫోన్‌చేయడంతో హుటాహుటిన అక్కడినుంచే నేరుగా అహ్మదాబాద్‌కువెళ్లారు. అనంతరం ఆయన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన తర్వాత మాట్లాడుతూ ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ప్రధానిమోడీ ఫోన్‌చేసి ప్రమాదం గురించి ఆరాతీసారని, ప్రమాదం తెలిసినవెంటనే తాను నేరుగా ప్రమాదస్థలానికి వచ్చి పరిశీలించి మొత్తం వివరాలు ప్రధాని మోడీజీకి అందచేసానన్నారు. సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరుగుతోందని, అన్ని కోణాల్లో లోతైన నిష్పాక్షికమైన దర్యాప్తుచేస్తామని చెప్పారు. అధికారులతో సమావేశం తర్వాత మరిన్ని వివరాలు అందిస్తామన్నారు.

## విమాన ప్రమాద ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయింది. విమానం ప్రమాదానికి గురైన సమయంలో అందులో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బందితో సహా 242 మంది ఉన్నారు. అయితే ఈ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సిఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కోసం ప్రార్థిస్తున్నానని అన్నారు. అహ్మదాబాద్ లో విమాన ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఘటనలో బాధితులైన వారి కోసం ప్రార్థిస్తున్నానని తెలిపారు.

**అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం: డి.సిఎం పవన్**

అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం - టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాము. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఒక మహా విషాదంగా మిగిలింది. ఈ దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు దేశం బాసటగా ఉండాల్సిన సమయం ఇదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

**విజయవాడ నుంచి అహ్మదాబాద్ బయలుదేరిన రామ్మోహననాయుడు**

విమాన ప్రమాద ఘటన తెలియగానే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు విజయవాడ నుంచి హుటాహుటిన అహ్మదాబాద్ బయలుదేరి వెళ్లారు. కాగా ఈ ఘటనపై రామ్మోహన్‌తో ప్రధాని మోడీ ఫోన్‌లో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన వివరాలపై ఆరాతీశారు. క్షేత్రస్థాయిలో సహాయ చర్యలు స్వయంగా పర్యవేక్షించేందుకు తాను అహ్మదాబాద్ వెళ్తున్నట్లు రామ్మోహన్ నాయుడు ప్రధానికి తెలిపారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ, పరిస్థితిపై క్రమం తప్పకుండా సమాచారం అందించాలని ప్రధాని సూచించారు. సంబంధిత అన్ని సంస్థలను సమన్వయం చేసుకోవాలని ప్రధాని మోదీ ఆదేశించారు.

## మోగిన బడి గంటలు

>> వులు ఉంటాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ 2025-26 విద్యా సంవత్సరానికి అకడమిక్ క్యాలెండర్ విడుదల చేసింది. ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలకు వేర్వేరుగా క్యాలెండర్లు రూపొందించింది. సెప్టెంబరు 24 నుంచి అక్టోబరు 10 వరకు దసరా సెలవులు, జనవరి 10 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయి. సబ్జెక్టుల వెయిటేజీని పరిశీలిస్తే గణితం సబ్జెక్టుకు అత్యధికంగా 40 పీరియడ్లు కేటాయించారు. తెలుగుకు 30, హిందీకి 25, ఇంగ్లీష్‌కు 30, బయాలజీకి 30, ఫిజిక్స్‌కు 18, సోషల్‌కు 30 పీరియడ్లు కేటాయించాం. నవంబరు 10 నుంచి 19 వరకు సమ్మేటివ్ అసెసమెంట్1 పరీక్షలు, ఏప్రిల్ 6 నుంచి 15 వరకు సమ్మేటివ్ అసెసమెంట్ 2 పరీక్షలు జరుగుతాయి. పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రాథమిక తేదీలను ఈసారి ముందుగానే ప్రకటించారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగేలా షెడ్యూలు రూపొందించారు. మార్చి 2 నుంచి 12 వరకు టెన్త్ విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తారు. పబ్లిక్ పరీక్షలకు ముందు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తారు.

## రాష్ట్ర ప్రగతిని ఆపలేరు..

>> పెంచి రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి ప్రతినెలా రూ.15వేలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా 203 అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం జరిగింది. ఆగష్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం కూడా అమలుచేస్తున్నాం. దీపం పథకం ద్వారా ఇప్పటికే 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రజా ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులకు అందించడం జరిగింది. గ్యాస్ పథకంలో సవరణలు తీసుకువచ్చి సదరు నగదును మహిళల బ్యాంక్ అకౌంట్లకే నేరుగా బదిలీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. బాబు సూపర్ సిక్స్‌లో తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నాం. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం హామీ నిలబెట్టుకుంటున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేస్తామని చెప్పాం. హామీ ఇచ్చిన విధంగా జీవో విడుదల చేయడం జరిగింది. ఈ రోజు నుంచి నగదు తల్లుల అకౌంట్లలో జమచేయడం జరుగుతుంది. రూ.13వేలు తల్లుల అకౌంట్లలో పడతాయి. రూ.2వేలు పాఠశాలల్లో మెయింటెన్స్ గ్రాంట్ కింద ఖర్చు చేయడం జరుగుతుంది. తల్లికి వందనం కింద దాదాపు 60శాతం కుటుంబాలు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉన్నారు. వారికి ఇద్దరుంటే రూ.26వేలు, ముగ్గురుంటే రూ.39వేలు వస్తాయి. వారి అకౌంట్ల లోనే నగదు జమచేయడం జరుగుతుందన్నారు. అమరావతి మాస్టర్‌ప్లాన్‌లో ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా మార్పుచేర్పులు చేస్తున్నామని సిఎం చంద్రబాబు చెప్పారు. అప్పట్లో స్పోర్ట్స్ సిటీ కావాలనుకున్నామని, ఈ ఐదేళ్లలో చాలా మార్పులు వచ్చాయన్నారు. స్పోర్ట్స్ కోసం ప్రత్యేక నగరాలు ఏర్పాటవుతు న్నాయని, అమరావతిలో ఇప్పుడు కేవలం ఒక స్టేడియం సరిపోదని అభిప్రాయపడ్డారు. క్రికెట్ స్టేడియం, దానిచుట్టూ హోటళ్లు, నివాస ప్రాంతాలు, వివిధ ఈవెంట్ల నిర్వహణకు అవసరమైన ప్రాంగణాలను 500 నుంచి 1000 ఎకరాల్లో నిర్మిస్తామని అన్నారు. 2036లో ఒలింపిక్స్ నిర్వహించే అవకాశం భారత్‌కు వస్తుందని, వాటిని అమరావతిలోనే జరిగేలా టార్గెట్‌గా పెట్టుకున్నా మని పేర్కొన్నారు.

పోలవరం పనులను జగన్ మోహన్ రెడ్డి కక్షతో నిలిపేశారని, ఇంజినీర్లను, గుత్తేదారు సంస్థను మార్చారని చంద్రబాబు అన్నారు. రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రం వాల్ పర్యవేక్షణ లేక వరదల్లో ధ్వంసమైందని, ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పేవరకూ డయాఫ్రం వాల్ దెబ్బతిందని తెలియదని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గతంలో పనిచేసిన ఏజెన్సీనే పిలిపించి రూ.1,000 కోట్లతో డయాఫ్రం వాల్ కడుతున్నామని చెప్పారు. పోలవరం బనకచర్ల అనుసంధానంతో రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలమని, ఇప్పుడు రూ.81,000 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు, ఐదేళ్ల తర్వాత చేపడితే రూ.1.60 లక్షల కోట్లు అవుతుందని చంద్రబాబు అన్నారు. గోదావరి నుంచి ఏటా 3,000 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి పోతున్నాయని చంద్రబాబు వెల్లడించారు.

# కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌తో మరో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు భేటీ

**పామాయిల్ దిగుమతులపై సుంకం సవరించాలి**
**ఉపాధి హామీ బకాయిల సమస్య పరిష్కరించాలి**
**కందిదినుసుల సేకరణ గడువు పెంచాలని వినతి**

**విజయవాడ ,జూన్ 12,ప్రభాత వార్త ప్రతినిధి:** ఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో రాష్ట్ర రైతుల సమస్యలను చర్చించేందుకు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మూడు ప్రధాన అంశాల మీద ఇరువురి చర్చ జరిగింది. 2014-19 సంవత్సరాల మధ్య ఉపాధి పథకం కింద రాష్ట్రానికి చెల్లించాల్సిన బకాయిల సమస్యను త్వరితగతిన పరిష్కరించి నిధులు విడుదల చేయమని కోరారు. దేశం లోనే అత్యధిక పామాయిల్ ఉత్పత్తి చేసే రాష్ట్ర ఆంధ్రప్రదేశ్. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ ఎడిబుల్ ఆయిల్‌పై దిగుమతి సుంకం 20 శాతం నుండి 10 శాతానికి తగ్గించడం వల్ల దేశీయంగా పంట ఉత్పత్తి చేస్తున్న రైతులు మార్కెట్ హెచ్చు తగ్గుల వల్ల నష్టపోతారని, ఆ సుంకాన్ని పాత రేటు ప్రకారం కొనసాగించాలని కోరారు. అలాగే జాతీయ వ్యవసాయ కార్పొరేషన్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ద్వారా సేకరించిన పప్పు దినుసులు ముఖ్యంగా రెడ్ గ్రామ్ గడువు ఈ నెల జూన్ 15తో ముగియనుందని రైతుల సౌకర్యార్థం సేకరణ గడువు మరింత పెంచాల్సిందిగా కోరారు.

వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ చౌహాన్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు కేంద్రమంత్రి తెలిపారు.


కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో మంత్రి రామ్మోహన్‌నాయుడు భేటీ


జలవనరుల శాఖ మంత్రికి వినతి పత్రం అందిస్తున్న సుధీర్‌రెడ్డి

# కాళహస్తి అభివృద్ధికి నిధులిచ్చి సహకరించండి

## జలవనరుల మంత్రికి అభ్యర్థన సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూన్ 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యవసాయానికి పెట్టింది పేరు అని ఇక్కడ వ్యవసాయం కేవలం చెరువులు, బావులు, బోర్ల మీద ఆధారపడి సాగుతుందని అయితే రెండే రెండు ప్రాజెక్టులు ఉన్నాయని మల్లిమడుగు,స్వర్ణముఖి లని వాటికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంగా రాణిస్తుందని ఇక్కడి నియోజకవర్గంలో సుమారు 250 గ్రామాలున్నట్లు వివరించారు. ఓ వైపు స్వర్ణముఖి జీవనది తీరాన వ్యవసాయం సాగుతుందన్నారు. శ్రీకాళహస్తిని సస్యశ్యామలం చేసే ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన్న కోరారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయటానికి గతంలో తన తండ్రి గోపాలకృష్ణారెడ్డి సోమశిల-స్వర్ణముఖి ప్రాజెక్టును రూపకల్పన చేయించారని తెలుగుగంగ నీటిని ఎస్ ఎస్ కెనాల్‌లో అనుసంధానం చేసి సుమారు లక్ష ఎకరాలకు సాగునీటిని అదనంగా ఇవ్వటానికి మరో పంట పండించుకొనుటకు అవకాశం కల్పించారన్నారు. ఇందుకు ఏడు రిజర్వాయర్‌లను నిర్మించారు. కానీ అటవీశాఖ పేచితో ఎస్ ఎస్ కాలువ నిర్మాణ పనులు ఆగిపోయాయి. అయితే ప్రతి ఏడాది బడ్జెట్‌లో కేటాయింపుచేస్తున్నారు కానీ కాలువ పూర్తి కాకుంటే నీరు ఎలా వస్తుందని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ కాలువ పూర్తి అయితే శ్రీకాళహస్తి ఏర్పేడు మండలాల్లో రైతులు ౦రెండు పంటలు పండించుకోవచ్చునని అంతేకాక తొండమనాడుచెరువు నుంచి స్వర్ణముఖి నదిలోకి నీటిని విడుదల చేయటంతో పరివాహక ప్రాంతాల్లో సాగునీటితో పాటు శ్రీకాళహస్తి ప్రజల దాహార్తిని తీర్చుటకు స్వర్ణముఖినదిలో భూగర్భ జలాలు పెరుగుతాయని రాబోవు రోజుల్లో ఇదో పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుటకు అలాగే హైదరాబాద్ ట్యాంక్ బండ్‌ను మరిపించే విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని ఎంఎల్ఏ జలవనరులశాఖ మంత్రికి వివరించారు.

# జర్నలిస్టు కృష్ణంరాజుకు 14 రోజుల రిమాండ్

**సచివాలయం,జూన్12,ప్రభాతవార్త:**అమరావతి మహిళలను అనుచిత పదజాలంతో కించపరిచిన జర్నలిస్టు కృష్ణంరాజు పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ నేపథ్యంలో గురువారం అతన్ని మంగళగిరి కోర్టుకు హాజరు పరిచారు. న్యాయస్థానం అతనికి 14 రోజుల రిమాండ్ విధించింది. దాంతో కృష్ణంరాజును పోలీస్ బందోబస్తుతో జిల్లా జైలుకు తరలించారు. ఓ ఛానల్ డిబేట్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన అనలిస్టు కృష్ణంరాజును తుళ్లూరు పోలీసులు విశాఖ దగ్గరల్లో అరెస్టు చేశారు. . అక్కడి నుండి గుంటూరు తీసుకువచ్చారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఆయనను మంగళగిరి కోర్టుకు లో హాజరపరిచారు. న్యాయమూర్తి జర్నలిస్ట్ కృష్ణంరాజుకు 14 డిమాండ్ విధించారు. రాజధాని మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారని అమరావతి రాజధాని మహిళ నేత కంభంపాటి శిరీష తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కృష్ణంరాజుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయన మొదటి ముద్దాయి కాగా రెండవ ముద్దాయి జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో వీరిపై పలు కేసులు నమోదు అయ్యాయి. కోర్టు వద్ద రైతులు నిరసకాగా కృష్ణంరాజును మంగళగిరి కోర్టుకు తీసుకువస్తున్నారన్న సమాచారంతో రాజధాని ప్రాంతాలనుండి జేఏసీ నేతలు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున కోర్టుకు వద్దకు చేరుకున్నారు. ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిందితుని కోర్టు డిమాండ్ విధించి గుంటూరు జిల్లా జైలుకు తరలిస్తున్న సమయంలో అమరావతి ప్రాంత రైతులు నేతలు మహిళలు పెద్ద ఎత్తున కోర్టు బయట నిలబడి కృష్ణంరాజుకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

# రాష్ట్రంలో టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు గురువారం సాయంత్రం విడుదలయ్యాయి. మొత్తంగా 1,23,477మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 76.14శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. బాలికల్లో 80.10శాతం, బాలురలో 73.55 శాతం ఉత్తీర్ణత నమోదైందని అన్నారు. విద్యార్థులు జూన్ 13 నుంచి 19వ తేదీ వరకు రీకౌంటింగ్/ రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రీకౌంటింగ్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.500, రీవెరిఫికేషన్‌కు రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలను మే 19 నుండి 28వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించింది.

# అనంతపురం జిల్లా మీదుగా బళ్లారి-చిక్ జాజుర్ డబ్లింగ్ రైలు మార్గానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

**- ప్రాజెక్టు మొత్తం నిడివి 185కి.మీలు**
**- అంచనా వ్యయం రూ.3,342కోట్లు**



రైలు మార్గం ప్రాజెక్టు రూట్‌మ్యాప్

**గుంతకల్లు రైల్వే,జూన్ 12,ప్రభాత వార్త** అనంతపురం జిల్లా మీదుగా బళ్లారి-చిక్ జాజుర్‌ల మధ్య 185కి.మీల డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టును రూ.3,342కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు కేంద్రప్రభుత్వం ఆమోదించింది. న్యూఢిల్లీలో బుధవారం ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ రూ.3,342కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బళ్లారి-రాయదుర్గం- చిత్రదుర్గ-చిక్ జాజుర్‌ల మధ్య కొత్తగా నిర్మించనున్న డబ్లింగ్ రైలు మార్గంతో పాటు ఝార్ఖండ్ రాష్ట్రంలో కోడర్మ-బర్కకానా మధ్య చేపట్టనున్న మరో డబ్లింగ్ రైలు మార్గానికి సైతం కేంద్ర మంత్రి మండలి ఆమోదించిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. బళ్లారి-రాయదుర్గం- చిత్రదుర్గ-చిక్ జాజుర్ డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు వివరాలు : ప్రాజెక్టు నిడివి 185కి.మీలు, అంచనా వ్యయం రూ.3342కోట్లు కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని బళ్లారి,అనంతపురం, చిత్రదుర్గ జిల్లాలలోని 470గ్రామాలలో నివసించే 13లక్షల మందికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడనుంది. అలాగే ఇనుప ఖనిజం, బొగ్గు,స్టీల్,ఫర్టిలైజర్స్,ఆహార ఉత్పత్తుల,పెట్రోలియం వంటి సరుకు రవాణా అదనంగా 18.9మిలియన్ టన్నులు సరుకు రవాణా, ఆదాయం అదనంగా పెరుగుతుంది. 185కి.మీల ఈ ప్రాజెక్టులో 19స్టేషన్లు,29మేజర్ బ్రిడ్జిలు,230మైనర్ బ్రిడ్జిలు,21ఫ్లైఓవర్‌లు,85అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించనున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

# ఐఎస్‌డబ్ల్యూ సిబ్బందికి యూనిఫాం అలవెన్స్ పెంపు

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నిఘా విభాగంలో అంతర్భాగమైన ఇంటిలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ) సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ రూ.11 వేలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పోలీసు శాఖలో గ్రేహౌండ్స్,ఆక్టోపస్ విభాగాలకు ఇప్పటికే రూ.11వేలు అందుతుండగా ఐఎస్‌డబ్ల్యూ(వీఐపీల రక్షణ) సిబ్బందికి ప్రభుత్వం 8,750 మాత్రమే చెల్లిస్తోంది. నిఘా విభాగాధిపతి ప్రతిపాదనతో అలవెన్సు పెంచుతూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులిచ్చారు.

# 15న సిఎం చంద్రబాబుతో సినీ ప్రముఖుల భేటీ

## డిసిఎం పవన్ కూడా పాల్గొనే అవకాశం

**విజయవాడ.జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:**ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఈనెల 15వ తేదీన అగ్ర నటులు, నిర్మాతలు, సినీ ప్రముఖులు భేటీ కానున్నారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో సాయంత్రం నాలుగు గంటలకు ఈ భేటీ జరగనుంది. ఇందుకు సంబంధించి, ప్రదేశంతోపాటు అపాయింట్‌మెంట్ ఖరారైంది. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ భేటీలో పాల్గొనేందుకు అవకాశం ఉంది. అయితే ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమా చిత్రీకరణ జరుగుతున్నందున పవన్ కల్యాణ్ హాజరుపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. తెలుగు సినీరంగంలోని అగ్రనటులతోపాటు ఇతర ముఖ్యులకు కూడా సీఎం చంద్రబాబు నాయుడు అపాయింట్‌మెంట్‌కు చెందిన సమాచారం చేరింది. సినీరంగ ప్రముఖులు అంతా ఈనెల 15వ తేదీన కలిసి రావాలని, వారికి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి మార్కెట్ ఉంది, ఉంటుందని, అందరి సహకారం తీసుకుని సినీ పరిశ్రమకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందిస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గతనెల 24వ తేదీన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినీపరిశ్రమ వ్యవహరిస్తోన్న తీరుపై ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, అయినప్పటికీ తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని తెలుగు చలనచిత్ర మండలి, ఇతర ముఖ్యులు కనీసం ఒక్కసారి కూడా ఎందుకు మర్యాదపూర్వకంగా కలవలేకపోయారని ప్రశ్నించారు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రావడం లేదని, అంతా కలసి రావాలని గతంలో తాను సూచించినా వారెవరి నుంచీ సానుకూల స్పందన లేకపోవడం సరికాదని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటులను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఏ విధంగా ఇబ్బందులకు గురిచేసిందే మరచిపోయినట్లున్నాయనే భావనను పవన్ కల్యాణ్ వ్యక్తం చేశారు.

# మహిళలను చులకనగా మాట్లాడే వారిని పార్టీల నుండి బహిష్కరించాలి

**- భారత జాతీయ మహిళా సమాఖ్య నేత దుర్గాభవాని**


**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:**మహిళల గురించి చులకనగా,అసభ్యంగా మాట్లాడే వారిని పార్టీల నుండి బహిష్కరించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గాభవాని డిమాండ్ చేశారు. రాజకీయంశాల్లో ఉద్దేశపూర్వకంగా మహిళలపై అనుచిత విమర్శలు చేయడం సరికాదన్నారు. అమరావతి మహిళలపై ఓ ఛానల్‌లో జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఓ మ్యాగ్‌జైన్ ఎడిటర్ వీవీఆర్ కృష్ణంరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ విజయవాడ ప్రెస్ క్లబ్‌లో వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజధాని మహిళలను కించపర్చడం దారుణమన్నారు. వైకాంగ్రెస్‌పార్టీలో కీలక స్థానంలో ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి అసభ్యంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు,వారి వారి మహిళా సంఘాల ద్వారా ఇలాంటి అంశాలపై సమగ్ర చర్చలు జరపాలని కోరారు. స్త్రీలను ఇటువంటి విమర్శలు వారి మనోభావాలతో ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీస్తాయన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం మహిళలపై అసభ్య వ్యాఖ్యానాలు ఏంటన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ...సమాచార ప్రసార మాధ్యమాల్లో ప్రత్యర్థులపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు,ప్రతినిధులు శ్రీదేవి,కె.వసుంధర,పి.సుహాసిని,పంచదార్ల దుర్గాంబ,పి.దివ్యలక్ష్మి,నార్ల మాలతి,ధనలక్ష్మి, అరుణ్‌కుమార్, గోళ్ళ నారాయణరావు, ఎ.మల్యాద్రి, షరీఫా,ఓర్సు భారతి పాల్గొన్నారు.

# ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించిన ఇథియోఫియా ప్రతినిధి బృందం

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) ను ఇథియోఫియా దేశానికి చెందిన ప్రతినిధుల బృందం గురువారం సందర్శించింది. ఇథియోఫియా దేశ డిజిటల్ అగ్రికల్చర్ అండ్ ఫైనాన్స్ ప్రోగ్రామ్ డైరెక్టర్ గిరుమ్ కెటెమా టెక్లెమారియం నేతృత్వంలో 10 మంది ప్రతినిధుల బృందం అమరావతిలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా ఈ బృందం ఆర్టీజీఎస్‌ను సందర్శించింది. ఈ బృందానికి ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి స్వాగతం పలికారు. ఆర్టీజీఎస్ పనితీరు గురించి ఆమె ఈ బృందానికి వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సాంకేతిక వారధిలా ఆర్టీజీఎస్ పనిచేస్తున్న తీరు గురించి తెలిపారు. విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ వ్యవస్థ రూపుదిద్దుకుందన్నారు. ఇలాంటి సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న మొట్టమొదటి రాష్ట్రంలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల డేటాను అనుసంధానిస్తూ ఒక పెద్ద డేటాలేక్‌ను రూపొందిస్తున్నామని, దీని ద్వారా పాలన మరింత సరళీతరం చేయడానికి వీలవుతుందన్నారు. ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి మొబైల్ ఫోన్లోనే ప్రజలకు అన్ని సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం మన మిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం 455 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందజేస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రజలకు వెయ్యికి పైగా సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించాలన్నదే లక్ష్యమని చెప్పారు. ప్రజలకు వాతావారణ మార్పుల గురించి ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో అందించి వారిని అప్రమత్తం చేయడానికి వీలుగా అవేర్ హబ్ ఏర్పాటు చేశామన్నారు. ఇస్రో సహకారంతో వాతావరణాన్ని ఆర్టీజీఎస్ నిరంతరం పర్యవేక్షిస్తుంటుందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించి ప్రజలకు సత్వరం మెరుగైన సేవలందించడానికి వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పెద్ద ఎత్తున ఉపయోగిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం ఆర్టీజీఎస్‌లో ప్రత్యేకించి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ హబ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించడానికి కావాల్సిన సాంకేతిక సహకారాన్ని ఆయా ప్రభుత్వ శాఖలకు ఆర్టీజీఎస్ అందిస్తోందన్నారు. ఇథియోఫియా ప్రతినిధి బృంద సభ్యులు పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంలో విద్య, వైద్య రంగాలకు ఇతోధిక సేవలందించేందుకు విరాళాలు సేకరిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఉన్న ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు కూడా దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. గురువారం ఉదయం తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన పోతిరెడ్డి లోకేశ్ ఎస్వీ ప్రాణదానట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళాన్ని అందించారు. తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి డిడిని అందజేశారు.



# తిరుమల సమాచారం

# యోగాతో శారీరక అలసట ఉండదు

**- తిరుమలలో యోగాసనాల్లో పోలీసులు**



**తిరుమల,జూన్ 12ప్రభాత వార్తప్రతినిధి:** యోగాతో పోలీసులకు శారీరక అలసట ఉండదని, మనస్సు ఏకాగ్రత కలుగుతుందని తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్ తెలిపారు. ప్రతిరోజూ యోగాతో పోలీసులు ప్రశాంతంగా విధులు నిర్వహించగలరన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం తిరుమల ట్రాఫిక్, క్రైమ్ పోలీసులు ఎస్వీ హైస్కూల్‌లో యోగా ఆసనాలు చేశారు. ఉదయం 6గటంల నుండి 7గంటల వరకు ఈ ఆసనాలు చేసి, ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచారు.

# సంక్షేమం, అభివృద్ధి దిశగా సిఎం పాలన

**- ఆగస్ట్ 15నుండి మహిళలకు ఉచిత బస్సుప్రయాణం :మంత్రి మండిపల్లి**



**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడాదికాలంలో ఆంధ్రప్రదేశ్‌ను సంక్షేమం, అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడుగులువేయించి ,ఆ దిశగా కృషి చేస్తున్నారని రాష్ట్రరవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. సరిగ్గా ఏడాదిక్రిందట ఇదేరోజు సిఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేశారన్నారు. ఏడాదిలో సూపర్‌సిక్స్ పథకాలు అమలుచేయడం ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. గురువారం రాష్ట్రంలో తెరచుకున్న పాఠశాలలు,కళాశాలల విద్యార్థుల తల్లులకు సంతోషకరమైన విషయంగా ఈ రోజు ఉదయం తల్లికివందనం నిధులు మంజూరుచేశారన్నారు. ఇంకా రైతన్నలకు నిధులు జమచేసి ఆదుకుంటామన్నారు. ఇదే స్ఫూర్తితో ఆగస్ట్ 15నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తామని మంత్రి ప్రకటించారు. రానున్న నాలుగేళ్ళలో ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా పూర్తిగా అభివృద్ధి చెందడానికి కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు కోరానన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధిపథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం ఎంతో ముఖ్యమైన రోజుగా ఏడాదిపాలక పూర్తిచేసుకున్న సందర్భంగా తిరుమలేశుని దర్శించుకున్నట్లు తెలిపారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమల ఘాట్‌రోడ్ల మరమ్మతులు షురూ!

## వాహనాలను అప్రమత్తంగా నడపాలని టిటిడి విజ్ఞప్తి

**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల- తిరుపతి,తిరుపతి-తిరుమలకు రాకపోకలుసాగించే మొదటి,రెండో ఘాట్‌రోడ్లను పూర్తిస్థాయిలో వాహనాల ప్రయాణానికి పటిష్టం చేయడంలో భాగంగా తారురోడ్డు పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ పనులు ఇటీవల మొదలయ్యాయి. పనులు జరుగు తుండటంతో వాహనదారులు మరింత అప్రమత్తంగా వాహనాలను నడపాలని టిటిడి ఇంజనీరింగ్ విభాగం విజ్ఞప్తి చేసింది. సాధారణంగా తిరుమల ఘాట్‌రోడ్లను ప్రతి రెండేళ్ళకోసారి మరమ్మతులు చేయడం, అవసరమైతే పూర్తిగా బిటి తారురోడ్డునిర్మాణం పనులు చేపడుతుంది. ఈ పనులు తిరుమలకు వచ్చే భక్తుల వేసవిరద్దీ తగ్గిన సమయంలోగానీ, శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ముందుగానీ చేపట్టడం పరిపాటి. ప్రస్తుతం ఘాట్‌రోడ్లకు ఇరువైపులా రక్షణగోడలు నిర్మాణ పనులు చేపట్టడం, అక్కడక్కడా ఇప్పటికే ఘాట్‌రోడ్లు పాక్షికంగా దెబబ్బతినడం జరిగింది. వేకువజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు దీంతో రోజువారీగా తిరుమలకు వస్తున్న యాత్రికుల వాహనాలు ఎక్కువయ్యాయి. యాత్రికుల సురక్షిత ప్రయాణానికి ఘాట్‌రోడ్లను పటిష్టంగా నిర్మించాలని భావించారు. ఇందుకోసం ఇటీవలే కాంట్రాక్టు పనులకు పాలకమండలి అనుమతించింది. ప్రస్తుతం గత రెండురోజులుగా 18కిలోమీటర్లు వరకు ఉన్న మొదటి,రెండో ఘాట్‌రోడ్లుపై బిటిరోడ్లు నిర్మాణపనులు జరుగుతుండటంతో శ్రీవారి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తున్నారు. యాత్రికులకు ఇబ్బంది లేకుండా, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఘాట్‌రోడ్లను మూసివేయకుండా నిర్ధేశించిన సమయంలో మరమ్మతు పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టిరు. భక్తులు తమ తిరుమల ప్రయాణాన్ని ప్రణాళికాబద్దంగా మార్చుకుని గంటముందే ప్రారంభించాలని టిటిడి తెలిపింది. మరమ్మతుల కారణంగా వాహనాల ప్రయాణానికి అక్కడక్కడా నెమ్మదిగా ఆగి ఆ తరువాత ప్రయాణించాల్సి వస్తోంది. ఈ విషయంతో భక్తులు మరింత సులభంగా, సౌకర్యంగా ప్రయాణించేందుకు ఈ మరమ్మతులు పనులు చేపట్టింది. దేశంలోని నలు మూలల నుండి విదేశాల నుండి తిరుమలకు చేరుకునే రేణిగుంట విమానాశ్రయం, తిరుపతి రైల్వేస్టేషన్, ఆర్టీసి బస్టాండు ప్రాంతాలనుండి విచ్చేసే వాహనదారులు తమ ప్రయాణం గంటముందుగానే చేసుకోవాలని టిటిడి సూచించింది. ఘాట్‌రోడ్లు మరమ్మతు పనులు చేయడానికి ప్రతి విభాగంఅప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అత్యవసర సేవలకు టిటిడి టోల్‌ఫ్రీనంబర్ 155257కు సంప్రదించాలని టిటిడి అధికారులు విజ్ఞప్తి చేశారు.




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నిట్ నెం. 1 to 2/2025-26/TO/DB/EE/R&B NHVSP/2025-26 తేదీ: 10.06.2025
(R&B) NH డివిజన్‌లో 2 వాహనాలకు రూ.13.20 లక్షల మొత్తానికి ఆన్‌లైన్ టెండర్‌లు కోరబడుతున్నాయి. ఆన్‌లైన్ బిడ్స్ జారీకి తేది: 16.06.2025 మ.3.00గం. నుండి 30.06.2025 మ.3.30గం. వరకు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ NIT మరియు బిడ్ డాక్యుమెంట్‌లు యొక్క వివరాలు http://www.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) NH డివిజన్, విశాఖపట్నం.
DIPR.NO. 16678/CL/ADVT/1/1/2022-23 తేదీ: 12.06.2025

pnb Housing Finance Limited Ghar Ki Baat
అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు పర్యాయముతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
బ్రాంచి కార్యాలయం: ప్లాట్ నం. 39-3, 2వ అంతస్తు, ఎం.జి రోడ్, కళాంజలి షోరూమ్ దగ్గర, విజయవాడ-500010.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A మరియు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు/లులకు నోటీసు జారీ చేయనది ఏమనగా సెక్యూరిటీ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.D మరియు తెలుపబడిన స్థిరాస్తి(లు)ను (కాలమ్ నెం.C యందు పేర్కొనబడిన) వానిని M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకొని ఉన్నారు. మరియు క్రింద పేర్కొన్న వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ఏది ఎలా ఉన్నవి అక్కడ ఏది ఉందో అది అలా" ప్రాతిపదిక అమ్మివేయబడుతుంది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇట్టి తేదీ నాటికి సవరింపబడిన విధంగా గల రూల్ 8(6) మరియు 9 ప్రకారంగా కాలమ్ నెం.A యందు తెలిపిన విధంగా కేసును ఇట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెందిన ఉన్నట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కోసం (వేలానికి సంబంధించిన) M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యందు ఇవ్వబడిన లింకును, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌ను అనగా www.pnbhousing.com చూడవచ్చును.

| రుణం నెం./రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేదీ (B) | స్వాధీనత యొక్క స్వభావం (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వ్ ధర (RP) (E) | ఇయఎండి (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ పెంపుదల (H) | తనిఖీ తేదీ మరియు సమయం (I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/కోర్టు కేసులు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/0422/984451 అలమండ వీర సత్యనారాయణ / అలమండ పార్వతి & వెంకటేశ్వర ఆయిల్ అండ్ ఫ్లోర్ మిల్, B.O: విజయవాడ | రూ. 35,96,920.00 & 05.06.2024 | భౌతికం | ఫ్లాట్ నం.70 పార్ట్, RS నం.822, బ్లాక్ నం.2, వినాయక్ నగర్, వెంకటాపురం, LP నం.2/2006, ఇ.నం.6-20 దగ్గర, ఏలూరు, ఏలూరు, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్, ఇండియా, 534001. | రూ. 27,23,000 | రూ. 2,72,300 | 29.06.2025 | రూ. 10,000 | 20.06.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 30.06.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | లేవు / తెలియవు |
| HOU/VJWD/0518/534292 శ్రీ లక్ష్మి టెక్స్టైం / V. సత్యనారాయణ మూర్తి & సిరిమల్లి ఫ్లాట్ మ్యాజిక్, B.O: విజయవాడ | రూ. 26,51,922.84 & 18.07.2019 | భౌతికం | 35/464 [illegible] ఫ్లాట్ యొక్క U.D.S, RS నం.80 [illegible] ఫ్లాట్ నం.402, [illegible] ఏలూరు మండలం, [illegible] పశ్చిమగోదావరి జిల్లా-534007. | రూ. 19,69,000 | రూ. 1,96,900 | 29.06.2025 | రూ. 10,000 | 20.06.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 30.06.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | లేవు / తెలియవు |

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A. వర్తించే తగు వ్యయములు, ఇన్సిడెంటల్ ఖర్చులు, ధర, ఛార్జీలు మొ||నవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు అయినవి. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం.K యందు తెలుపబడినవి తప్పించి మరెటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నట్లో, అట్టి వానిని సఫలీకృతుడైన కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి ఉంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో అట్టి వాని నిజాలను తామే స్వయంగా తెలుసుకోవలసి ఉంటుంది.
1) పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL/PNBHFL యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఎటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజెక్షన్ గానీ లేదు. 2) కాలమ్ నెం.కెలో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా ఏవేని అభ్యర్థనలు వగైరాలు ఉన్నచో వానిని సర్వేక్షించుకొనగలరు. [illegible] 3) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొందలి రూల్ 9(3) నిబంధనలను అనుసరించి, [illegible] 4) ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ఫ్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారికి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్ www.bankeauction.com ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఎటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదేని ఇతర సందేహ నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, PNBHFL యొక్క అధీకృత అధికారి అయినే Mr. పల్లూర్ ఉదయ్ భాస్కర్ / విజయ్ సుంద్రియాల్ / మాధవ్, మొబైల్ నంబర్: 9703801419/7428193765/9948562888, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.
ప్రదేశము: విజయవాడ, తేదీ: 12.06.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

నిరాశానిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.

-షేక్‌స్పియర్

# పారని పాచిక!

ఓటమి పరంపరలో ముచ్చటగా మూడోసారి భారత్‌ను ఎదురించి గెలవలేమని అర్థమయ్యాక పాకిస్థాన్ మరో పిచ్చి ప్రయత్నానికి తెర తీసింది. విషయం ఊహాజనితమనదే అయిన చైనాతో జతకట్టి వ్యూహాత్మకంగా ముందుకు కదిలేందుకు అడుగులేస్తోంది. సాధ్యాసాధ్యాల మాటలాఉన్నా ప్రయత్నమైతే చెయ్యాలిగా! అనే ధోరణిలో ఓ ఊహాజనిత ప్రణాళికకు రూపకల్పన చేసిందనిపిస్తుంది. సింధు ఒప్పందం రద్దుచేస్తూ భారత్ నిర్ణయించాక సింధునీటి హక్కులపై అంతర్జాతీయ కోర్టులో తేల్చుకుంటామని ఇస్లాంబాద్ నుంచి సవాల్ ఎదురైంది. సరికదా! ఆ విషయంలో ఒక అడుగు ముందు కదలలేదు. పాకిస్థాన్ మరో పక్కదారి వెతుక్కుంది. చైనా బాసటగా భారత్‌ను ఎదుర్కొనే ప్రణాళిక రూపొందించింది. అందులో భాగంగానే నిజానికి ఈ వ్యూహంలో చైనా అంగీకరిస్తేనే పాక్ పాచిక పారుతుంది. చైనా ఈ విషయంలో భారత్‌తో తెగబడేందుకు సిద్ధంగా లేదు. మిత్రదేశానికి కష్టనష్టాలు వాటిల్లితే సహాయంచేయాలనే ఆలోచన మంచిదే. కానీ ఇతరుల ప్రయోజనాల కోసం తమ ప్రయోజనాలను తాకట్టుపెడితే ఏమి జరుగుతుందో చైనాకు తెలియనిది కాదు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్థాన్కు సింధు జలాలనుసరఫరా కాకుండా నిలిపి వేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంతో పాక్ అల్లాడుతోంది. అనలే నీటికొరతతో అల్లాడిపోతున్న పాకిస్థాన్కు భారత్ నిర్ణయంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. నీటి సరఫరా నిలిపి వేయడాన్ని పాకిస్థాన్ తీవ్రంగా తప్పుబట్టింది. నీటిని నిలిపివేయటం యుద్ధానికి కాలు దువ్వటమే అంటూ మండిపడింది. మొత్తానికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించింది. అయితే, గత కొద్దిరోజుల నుంచి నీటి సరఫరా లేకపోవటంతో పాకిస్థాన్లోని చాలా ప్రాంతాల్లో కరువు పరిస్థితి ఏర్పడింది. తాగడానికి కూడా నీళ్ల లేకుండా అక్కడి జనం అల్లాడుతున్నారు. సింధు జలాల నిలిపివేత నిర్ణయం పాక్‌లోతీవ్ర నీటి సంక్షోభానికి ఎదుర్కొంటుందని వార్తలు వస్తున్నాయి. సింధూ నదిలో నీరు ప్రవహించకపోతే పాక్ ప్రత్యర్థుల రక్తం పారుతుందంటూ పాక్ విపక్ష నేతబిలావల్ నోరు పారేసుకున్నారు. సింధూ నాగరికత పరిరక్షకులం తామే అంటూ భారత్కు హెచ్చరికలు జారీ చేశారు. సింధూనది మాదే. ఎప్పటికీ మాదే. నదిలో నీరైనా పారుతుంది లేదా వారి రక్తమైనా పారుతుంది. వేల ఏళ్ల నాటి సింధూ నాగరికతకు తాము వారసులమని మోదీ అంటున్నా, మేమే ఈ సంస్కృతీ పరిరక్షణకు వారసులమని ప్రకటించుకున్నారు. కానీ ఈ సంస్కృతికి పరిరక్షకులము మేమే. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని అంటూ ఒర్యాలీలో ప్రగల్భాలు పలికారు. భారత్ ఉదిక్తతలు మరింత ముదిరేలా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు. అంతకు మునుపు, పాక్ రక్షణ శాఖ మంత్రి కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్ మధ్య సింధూ, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ఈ ఒప్పందం కుదిరింది. సింధు జలాల ఒప్పందం రద్దుని యుద్ధ చర్యగా పాకిస్థాన్ అభివర్ణించింది. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తర్వాత పాకిస్థాన్ లోలోపల భయపడుతూనే, భారత ప్రతీకారాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది. భారతదేశంతో సరాసరి ఎదుర్కోలేక సమయం వచ్చినప్పుడల్లా, పాకిస్థాన్ తరచుగా తన మిత్రదేశాల మద్దతు కోరుతూ లేదా బెదిరింపుల ముసుగు వెనుక దాక్కుంటూ కనిపిస్తుంది. ఒకరిపై ఒకరు చర్చలు జరిపే నైతిక హక్కు లేకపోవడంతో, అది తరచుగా టర్కీ లేదా చైనా వంటి దేశాలపై ఆధారపడుతోంది. మరోసారి, ఇస్లామాబాద్ అదే వ్యూహాన్ని ఆశ్రయించింది. పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ సలహాదారు రాణా ఎహ్సాన్ అఫ్జల్ ఇటీవల భారతదేశం సింధు జలాలను అడ్డుకుంటే, బ్రహ్మపుత్ర నది విషయంలో కూడా చైనా అదే విధంగా ప్రతీకారం తీర్చుకోగలదని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులు ప్రపంచ యుద్ధానికిదారి తీస్తాయంటూ పరోక్షంగా ఆయన అన్నారు. దీనిపై అస్సాం ముఖ్య మంత్రి హిమంత బిస్వాశర్మ గట్టిగా స్పందిస్తూ, పాక్ వాదనను తిప్పికొట్టారు, బ్రహ్మపుత్ర నీటి ప్రవాహంపై చైనా నియంత్రణ వాస్తవ పరిమితులను బహిర్గతం చేశారు. ముఖ్యంగా, చైనా అలాంటి ప్రకటన చేయడానికి సాహసించలేదు. భారత్‌లోకి రాకుండా బ్రహ్మపుత్ర ప్రవాహాన్ని చైనా ఏమాత్రం ఆపలేదు. బ్రహ్మపుత్ర నదీ పరీవా హక ప్రాంతంలో నీటి ప్రవాహంలో 20 శాతం నుంచి30 శాతం మాత్రమే చైనా టిబెటన్ ప్రాంతం నుండివస్తుంది. ఈశాన్య భారతమే బ్రహ్మపుత్రను బలోపేతం చేస్తుంది. అందుకే ఇక్కడ ప్రవాహవడి వేగంగా ఉంటుంది. దాదాపు చైనాకు సమానం, అయినప్పటికీ నదిలో 6.7శాతం మాత్రమే దానిభూభాగం గుండా ప్రవహిస్తుంది. నది భౌగోళిక విస్తీర్ణంలో భారత దేశం 34.2 శాతం వాటా కలిగి ఉన్నా, దాని నీటిలో 39 శాతం ఆధిపత్యాన్ని కలిగిఉంది. మన దేశంలోకి ప్రవేశించే ముందు నదీ ప్రవాహం కేవలం 14శాతం మాత్రమే. అత్యధిక వర్షపాతంతో ఈశాన్యాన్ని దాటిన తర్వాత ఇది 86శాతానికి పెరుగుతుంది. భారతదేశంలోకి బ్రహ్మపుత్ర నది ప్రవాహాన్ని నిరోధించడం ద్వారా చైనా ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉందని హెచ్చరించిన తర్వాత పలు విశ్లేషణలు వెలువడ్డాయి. అన్నిటి సారాంశం ఒకటే. ఏ పరిస్థితుల్లోనూ బ్రహ్మపుత్ర నీటిని చైనా నిరోధింప జాలదు. దౌత్యపరంగా సానుకూల వాతావరణంలో పరిష్కరించుకోవలసిన వ్యవహారాలను బెదిరింపుల ద్వారానో, ఇతరత్రా పొరుగు దేశాలను రెచ్చగొట్టడం ద్వారానో ఫలితం సాధించాలనుకునే వారికి పర్యవసానం ఎలా ఉంటుందో రాబోయే రోజులే సమాధానమిస్తాయి.

ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనుకంజ వేయవద్దు.



అబ్రహాంలింకన్

చాతుర్యం వల్ల కష్టాలను అధిగమించవచ్చు. సోమరితనం కష్టాలను కొని తెస్తుంది.



ఐ.జాన్సన్

# డిజిటల్ మోసాలపై నియంత్రణ ఏదీ?

**కృత్రిమ మేధ, డీప్‌ఫేక్ టెక్నాలజీ వంటి రంగాలలో, మోసపూరిత పద్ధతులకు కొత్త మార్గాలను సృష్టిస్తాయి. దీనికి అనుగుణంగా నిబంధనలను నిరంతరం మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ లావాదేవీల సంక్లిష్టతలు నియంత్రణకు అదనపు కష్టాన్ని కలిగిస్తాయి. చివరగా నిబంధనలు ఉన్నప్పటికీ, వినియోగదారులలో విస్తృత అవగాహన పెంపొందించడం చాలా ముఖ్యం. తమ హక్కుల గురించి, మోసపూరిత పద్ధతులను ఎలా గుర్తించాలో తెలుసుకోవడం ద్వారా ప్రజలు సాధికారత పొందుతారు. వినియోగదారులు ఆన్‌లైన్ క్లెయిమ్‌లను విమర్శనాత్మకంగా అంచనా వేయడం, సమీక్షలను నిశితంగా పరిశీలించడం, తొందరపాటు నిర్ణయాలకు ఒత్తిడి చేసే పద్ధతుల పట్ల అప్రమత్తంగా ఉండటం నేర్చుకోవాలి.**

డి జె మోహన రావు

అరచేతిలో ఇమిడిపోయిన డిజిటల్ ప్రపంచం అపారమైన సౌలభ్యాన్ని అందిస్తుంది. ఇంటిపట్టునే కూర్చుని, వర్చువల్ దుకాణాలను పలకరించవచ్చు, ధరలు పోల్చవచ్చు, వస్తువులు క్షణాల్లో గుమ్మం ముందుకు వచ్చి వాలిపోతాయి. ఈకామర్స్ మన జీవితాలను ఊహించనంతగా మార్చేసింది. అయితే, ఈ తక్షణ సంతృప్తి, అనంతమైన ఎంపికల వెనుక ఒక క్లిష్టమైన కథనం దాగి ఉంది. ఇక్కడ నిజమైన విలువకు, మోసపూరిత వంచనకు మధ్య తేడా అస్పష్టంగా మారుతుంది. ఈ సవాలును దృష్టిలో ఉంచుకునే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ఈకామర్స్ ప్లాట్‌ఫామ్‌లు మూడు నెలల్లోపు తమ ప్రకటనలను, వెబ్‌సైట్ డిజైన్‌లను స్వయంగా తనిఖీ చేసుకుని, అందులో ఉన్న మోసపూరిత 'డార్క్ ప్యాటర్న్‌లను' తొలగించాలని స్పష్టంగా సూచించింది. మన డిజిటల్ కొనుగోలు అనుభవంలో పారదర్శకత, విశ్వసనీయత ఎంత అవసరమో ఈ చర్య కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. మన తెరలపై మెరిసే వ్యక్తిగతీకరించిన ప్రకటనలు మొదట చూసినప్పుడు ఏదో మాయలా అనిపిస్తాయి. 'నేను ఇప్పుడే కొత్త గ్యాడ్జెట్ గురించి ఆలోచిస్తున్నానని వీళ్లకెలా తెలిసింది?' అనిపిస్తుంది. ఈ కచ్చితత్వం వెనుక, మన బ్రౌజింగ్ అలవాట్లను, కొనుగోళ్లను, కనీసం మనం వెతికిన పదాలను కూడా నిశితంగా విశ్లేషించే అధునాతన అల్గారిథమ్‌ల శ్రమదాగి ఉంది. ఈ వ్యక్తిగతీకరణ నిజంగా పారదర్శకంగా, నైతికంగా జరిగినప్పుడు, ఇది మన కొనుగోలు అనుభవాన్ని మెరుగుపరుస్తుంది, మనకు కావాల్సిన వస్తువులను మన ముందుకు తీసుకువచ్చి, సమయాన్ని ఆదా చేస్తుంది. ఇది డిజిటల్ యుగం అందించిన నిజమైన సౌలభ్యం. అంతేకాదు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ధరలను పోల్చడం సులభతరం చేస్తాయి. ఆకర్షణీయమైన ఆఫర్‌లు, డిస్కౌంట్‌లు అందిస్తాయి. ఇవి నిజంగా వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే, ఈ అల్గారిథమ్‌ల నృత్యం ఒక్కోసారి మోసపూరిత వ్యూహాల లోతులకు నెట్టివేయగలదు. ఉదాహరణకు, మనం చూసే 'పరిమిత కాల ఆఫర్‌లు' ఎప్పటికీ ముగియవు, లేదా ఐదు నక్షత్రాల రేటింగ్‌లతో మెరిసిపోయే వస్తువులు సహజత్వం లేకుండా కనిపిస్తాయి. ఇక్కడే డిజిటల్ దుకాణ వీధి తన మోసపూరిత కోణాన్ని బయటపెడుతుంది. నిపుణులు 'డార్క్ ప్యాటర్న్‌లు' అని పిలిచే సూక్ష్మమైన, తరచుగా నమ్మశక్యం కాని డిజైన్ ఎంపికలను ఉపయోగించి మనకు తెలియకుండానే కొన్ని చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తాయి. డిజిటల్ ప్రపంచం ఎంత గొప్పదైనప్పటికీ, అది అబద్ధాలకు, మోసపూరిత పద్ధతులకు నిలయం. ఇవి తరచుగా 'డార్క్ ప్యాటర్న్‌లు' లేదా తప్పుదోవ పట్టించే ప్రకటనల రూపంలో వస్తుంటాయి. ఉదాహరణకు, మీరు చూడకుండానే కార్ట్‌లో అదనపు వస్తువులు చేర్చడం (బాస్కెట్ స్నీకింగ్), లేదా మీ నిర్ణయాన్ని మార్చడానికి అపరాధ భావంతో కూడినభాషను ఉపయోగించడం (కన్ఫర్మ్‌షేమింగ్) వంటివి సర్వసాధారణం. ఉత్పత్తుల లక్షణాలను అతిశయోక్తి చేయడం లేదా మార్చబడిన చిత్రాలను ఉపయోగించి తప్పుదోవ పట్టించే ఉత్పత్తి క్లెయిమ్‌లు కూడా మనం తరచుగా చూస్తుంటాం. అలాగే, కృత్రిమంగా సానుకూల అభిప్రాయాలను సృష్టించి, నకిలీ సమీక్షలు, టెస్టిమోనియల్స్ ద్వారా కొనుగోలుదారులను మోసగించడం జరుగుతుంది. మరో సాధారణ పద్ధతి దాగి ఉన్న రుసుములు లేదా డ్రిప్ ప్రైసింగ్, ఇక్కడ ప్రారంభ ధర తక్కువగా చూపించి చెల్లింపు దశలో షిప్పింగ్ లేదా ప్రాసెసింగ్ ఛార్జీలు వంటి అదనపు రుసుములు జోడిస్తారు. 'చివరికి 2 వస్తువులు మాత్రమే!'



లేదా 'పరిమిత కాల ఆఫర్!' వంటి ప్రకటనలతో తప్పుడు ఆవశ్యకత లేదా కొరతను సృష్టించి వినియోగదారులను తొందరపాటు కొనుగోళ్లకు ప్రేరేపిస్తారు. సబ్‌స్క్రిప్షన్ ట్రాప్‌లు కూడా ఒక పెద్ద సమస్య. ఇక్కడ ఉచిత ట్రయల్ తర్వాత సబ్‌స్క్రిప్షన్‌లను రద్దు చేయడం కష్టం. కొన్నిసార్లు తక్కువ ధర వస్తువును ప్రకటించి అది అందుబాటులో లేదని చెప్పి ఖరీదైన ప్రత్యామ్నాయాన్ని అంటగట్టే బైట్‌అండ్‌స్విచ్ పద్ధతులు కూడా ఉన్నాయి. చివరగా డబ్బు తీసుకుని చేసే ప్రమోషన్లను నిజమైన సిఫార్సులుగా చూపించే ప్రకటించని ఎండార్స్‌మెంట్లు కూడా వినియోగదారుల నమ్మకాన్ని దెబ్బతీస్తాయి. ఈ పెరుగుతున్న ఆందోళనలను గుర్తించి, భారత దేశంలో నియంత్రణ సంస్థలు తప్పుదోవ పట్టించే ఈ కామర్స్ ప్రకటనలను, డార్క్ ప్యాటర్న్‌లను అరికట్టడానికి తమ ప్రయత్నాలను తీవ్రతరం చేశాయి. ఈ దిశగా అనేక చట్టాలు, మార్గదర్శకాలు అమలులో ఉన్నాయి. కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్, 2019ని సిసిపిఎ రూపొందించింది. ఇది వినియోగదారుల హక్కులకు ప్రధాన రక్షకునిగా నిలుస్తుంది. సిసిపిఎ 'డార్క్ ప్యాటర్న్‌ల నివారణ నియంత్రణకు మార్గదర్శకాలు, 2023' వంటి చారిత్రాత్మక ఆదేశాలను జారీ చేసి 13 నిర్దిష్ట డార్క్ ప్యాటర్న్‌లను నిషేధించింది. ముఖ్యంగా, జూన్ 2025లో సిసిపిఎ జారీ చేసిన సలహా ప్రకారం, ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు మూడు నెలల్లోపు స్వీయఆడిట్‌లు నిర్వహించి, మోసపూరిత పద్ధతులను తొలగించాలని ఆదేశించారు. ఇది ప్లాట్‌ఫామ్‌లు తమ డిజిటల్ స్టోర్‌లను శుభ్రపరచుకోవడానికి బాధ్యత వహించేలా చేస్తుంది. సిసిపిఎ తన చర్యలను, అంచనాలను క్రమం తప్పకుండా వివరిస్తూ నివేదికలు, సలహాలు, పత్రికా ప్రకటనలను జారీ చేస్తుంది. కన్స్యూమర్ ప్రొటెక్షన్ (ఈకామర్స్) రూల్స్, 2020 ప్రత్యేకంగా ఈకామర్స్ సంస్థలు, విక్రేతలను పాలిస్తాయి. ఈ నియమాలు, ప్రకటనలు వాస్తవ ఉత్పత్తి లక్షణాలు, అందుబాటు, వినియోగానికి అనుగుణంగా ఉండాలని నిర్దేశిస్తాయి. ఉత్పత్తి ధర, వాపసు విధానాలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలలో పారదర్శకతను నిర్ధారిస్తాయి. నకిలీ సమీక్షలను, తప్పుదోవ పట్టించే ప్రకటనలను స్పష్టంగా నిషేధిస్తాయి. ముఖ్యంగా, కొనుగోళ్ల కోసం వినియోగదారుల స్పష్టమైన సమ్మతిని ఇవి తప్పనిసరి చేస్తాయి. ప్రభుత్వసంస్థ కానప్పటికీ, అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కీలకమైన స్వీయ నియంత్రణ పాత్రను పోషిస్తుంది. ఇది ప్రకటనదారుల కోసం ఒక నియమావళిని అమలు చేస్తుంది. తప్పుదోవ పట్టించే ప్రకటనలపై వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది. దీని మార్గదర్శకాలు తరచుగా ప్రకటనల పద్ధతులను ప్రభావితం చేస్తాయి. ఈ అన్నిటికీ మూలంగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000 ఆన్‌లైన్ లావాదేవీలు సైబర్ సెక్యూరిటీని నియంత్రిస్తుంది. అలాగే, నూతనమైన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2023చాలా కీలకమైనది. ఇది వ్యక్తిగత డేటా సేకరణ, ప్రాసెసింగ్ నిల్వను నియంత్రించే ఒక చారిత్రాత్మక చట్టం. ప్రకటనల ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను ఉపయోగించే ముందు స్పష్టమైన డేటా విధానాలు, ఖచ్చితమైన సమ్మతిని ఇది నిర్దేశిస్తుంది. ఈ పటిష్టమైన నియంత్రణలు ఉన్నప్పటికీ సవాళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. లెక్కలేనన్ని ప్లాట్‌ఫామ్‌లు, విక్రేతలతో కూడిన డిజిటల్ ప్రపంచం అపారమైన పరిధి, వేగం, నియంత్రణా సంస్థలకు అమలు ఒక నిరంతర పోరాటంగా మారుస్తుంది. సాంకేతిక పరిజ్ఞానంలో వేగవంతమైన పురోగతులు, ముఖ్యంగా కృత్రిమ మేధ, డీప్‌ఫేక్ టెక్నాలజీ వంటి రంగాలలో, మోసపూరిత పద్ధతులకు కొత్త మార్గాలను సృష్టిస్తాయి. దీనికి అనుగుణంగా నిబంధనలను నిరంతరం మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ లావాదేవీల సంక్లిష్టతలు నియంత్రణకు అదనపు కష్టాన్ని కలిగిస్తాయి. చివరగా నిబంధనలు ఉన్నప్పటికీ, వినియోగదారులలో విస్తృత అవగాహన పెంపొందించడం చాలా ముఖ్యం. తమ హక్కుల గురించి, మోసపూరిత పద్ధతులను ఎలా గుర్తించాలో తెలుసుకోవడం ద్వారా ప్రజలు సాధికారత పొందుతారు. వినియోగదారులు ఆన్‌లైన్ క్లెయిమ్‌లను విమర్శనాత్మకంగా అంచనా వేయడం, సమీక్షలను నిశితంగా పరిశీలించడం, తొందరపాటు నిర్ణయాలకు ఒత్తిడి చేసే పద్ధతుల పట్ల అప్రమత్తంగా ఉండటం నేర్చుకోవాలి. •

# భారత్, కెనడా సంబంధాలు తిరిగి చిగురించేనా?

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

కెనడా రాజధాని ఒట్టావాలో చాలా రోజుల ఊహాగానాల తర్వాత, కెనడా ప్రధాని మార్క్ కార్నీ రాబోయే జీ7 సదస్సుకు మోదీని ఆహ్వానించారు. భారత్ ప్రపంచ సరఫరా గొలుసులో ఇతర ముఖ్యమైన భౌగోళిక రాజకీయ విషయాలలో కీలకపాత్ర పోషిస్తుందని కార్నీ చెప్పారు. ట్రూడో హయాంలో అస్తవ్యస్తంగా ఉన్న భారత్, కెనడా సంబంధాలు ఇప్పుడైనా సరైన దారిలోకి వస్తాయని అనిపిస్తోంది. అయితే, ఒట్టావా సమావేశంలో సభ్యదేశాలు నిజాలు తెలుసుకోవాలి. ఖలిస్థానీ సమూహాలు భారత్‌కు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న విషయం తెలిసిందే. కనీసం ఈ సందర్భంలోనైనా వాస్తవాలు గ్రహించి తగిన చర్యలు తీసుకుంటేనే ఈ సంబంధాలు పూర్తిగా సుహృద్భావంగా మారతాయి. గతంలో భారత్ ఎన్ని వివరణలు ఇచ్చినా ట్రూడో ఈ సమస్యను గుర్తించడానికి నిరాకరించాడు. దీనికి ప్రధాన కారణం అతని కూటమి భాగస్వామి. ఖలిస్థాన్ అనుకూల జగ్‌మీత్ సింగ్, హర్దీప్ సింగ్ నిజ్జర్ మరణానికి భారత ప్రభుత్వ ఏజెంట్లు కారణం అంటూ కెనడా పార్లమెంటులో ఎలాంటి ఆధారం చూపకుండా ట్రూడో చేసిన అసంబద్ధ ఆరోపణలు భారత్, కెనడా సంబంధాలను దిగజార్చాయి. అదృష్టవశాత్తూ, కార్నీ ఇప్పుడు రెండు దేశాల మధ్య సంభాషణలు తిరిగి ప్రారంభమయ్యాయని చెప్పారు. ఇది మంచి పరిణామం. కానీ, కెనడాలో ఖలిస్థానీలు రెండు ప్రధాన రాజకీయ పార్టీలపై ప్రభావం చూపుతున్నందున, భారత్ న్యాయమైన ఆందోళనలపై సునిశిత లోపించే ప్రమాదం ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి అలాగే ఆపరేషన్‌సిందూర్ తర్వాత, భారత్ ఉగ్రవాదంపై కఠినమైన వైఖరిని స్పష్టం




చేసింది. ఇది చర్చకు తావులేని విషయం. ఖలిస్థానీ సమూహాలు పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చే ఉగ్రవాద సంస్థలతో సమన్వయం చేస్తున్నాయని తగిన ఆధారాలున్నాయి. 2021లో హడ్సన్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం, పాకిస్థాన్ నుండి నిధులు, మద్దతు, సైనిక శిక్షణ పొందే ఖలిస్థానీ కాశ్మీరీ సమూహాల సంబంధాన్ని హైలైట్ చేసింది. కాబట్టి, భారత భద్రతకు సంబంధించిన తీవ్రమైన ఆందోళనలు ఇప్పటికీ తాజాగా అలాగే ఉన్నాయి. కెనడాకు, ట్రూడో పరిపాలన వాషింగ్టన్ ఒట్టావా సంబంధాలను అస్తవ్యస్తం చేసిన నేపథ్యంలో, భారత్‌తో పరస్పర ప్రయోజనకరమైన సంబంధాలు ఇప్పుడు ముఖ్యం. ట్రంప్ సుంకాలను ఆయుధంగా ఉపయోగించే ధోరణి కూడా ఈ సహకారానికి కారణం. కెనడా సహజ వనరుల శక్తి కేంద్రం. భారత్‌కు ఆ వనరులు అవసరం. అలాగే, ఆర్కిటిక్‌లో వనరుల కోసం వ్యూహాత్మక పోటీ జరుగుతున్న నేపథ్యంలో రెండు దేశాలు కీలకపాత్ర పోషించగలవు. జీ7 అధ్యక్ష దేశంగా, కెనడా తన స్వప్రయోజనాల కోసం మోడీని 2019 నుండి ఆహ్వానిస్తోంది. భారతీయ దయాస్పోరా కారణంగా రెండు దేశాల మధ్య ప్రజల సం బంధం ఇప్పటికే బలంగా ఉంది. ఇప్పుడు వ్యూహాత్మక సం బంధాన్ని సరిచేయడానికి సమయం ఆసన్నమైంది. భారత విద్యార్థులకు రక్షణ, ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలను కెనడా పునరుద్ధరణ చేయాలి. తిరిగి అపోహలు, అపార్థాలు తొలగి అన్ని విషయాలలోనూ పరస్పర నమ్మకం, సహకారం పునరుద్ధరణ పూర్తిస్థాయిలో జరగాలి. పూర్వం వలే ఇరు దేశాల మధ్య సంబంధాలు సజావుగా సాగేందుకు ప్రస్తుత కెనడా నూతన ప్రధాని మార్క్‌కార్నీ అన్ని విధాలా చర్యలు తీసుకోవాలి. భారత్ ఖలిస్థానీ ఉగ్రవాద చర్యలను ఎప్పుడూ క్షమించదు. ఇంకా కెనడా వారితో సంబంధాలు తెగతెంపు లు చేసుకోకపోతే భారత ప్రభుత్వ ప్రతిస్పందన కఠువుగానే ఉంటుంది. •

# న్యాయవ్యవస్థపై నమ్మకం పెరగాలంటే..

భాస్కర్ యలకంటి

గత మార్చి నెలలో ఢిల్లీ న్యాయమూర్తి జస్టిస్‌యశ్వంత్ వర్మ అధికార నివాసంలో భారీ స్థాయిలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ దృశ్యాలన్నీ ప్రముఖ టీవీఛానల్లలో ప్రసారమవ్వడమే కాకుండా అన్ని పత్రికలు పతాకశీర్షికన ఆ వార్తను ప్రచురించడంతో న్యాయవ్యవస్థ విశ్వసనీయతపై నీలినీడలు కమ్ముకున్నాయని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాక అపనమ్మకం కలిగించే ఇలాంటి సంఘటనల గురించి ప్రజలు పలు విధాలుగా చర్చించుకునేందుకు తావివ్వడంతో పాటు ఇలాంటి సంఘటనలు అన్ని వ్యవస్థల్ని అసంతృప్తికి గురిచేస్తాయని వారు వాపోతున్నారు. సగటు పౌరుని అనుమానాన్ని నివృత్తిచేయడం ద్వారా న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం దిద్దుబాటు చర్యలకు పూనుకుంటోంది. దానికోసం వడివడిగా అడుగులు వేస్తోంది. అందుబాటులో ఉన్న అన్నిఅస్త్రాలను సంధించి జస్టిస్ వర్మను సాగనంపడానికి సిద్ధపడుతోంది. జస్టిస్ వర్మ ఇంట్లోకి ఆ నోట్లకట్టలు ఎలా వచ్చాయి? ఎవరిచ్చారు? అనే దానిపై విచారణ చేపట్టడానికి కోర్టులు అనుమతించలేదు. ఎఫ్ఐఆర్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. సుప్రీంకోర్టు ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ సుప్రీంకోర్టే చొరవ తీసుకుని ఇన్‌హౌస్ కమిటీని వేసి విచారణ చేపట్టి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. వర్మకు కీలక సూచనలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు జస్టిస్ వర్మను ఢిల్లీ నుండి అలహాబాద్ కోర్టుకు బదిలీ చేసింది. ఆయన అలహాబాద్‌కు వస్తే బహిష్కరిస్తామని అక్కడి బార్‌కౌన్సిల్ ప్రకటన చేసిన నేపథ్యంలో ఆయన రావడం రిపోర్టు చేయడం జరిగిపోయినప్పటికీ కేసులు అసైన్ చేయలేదు. అలా చేయడం న్యాయవ్యవస్థపై ప్రజల మనసులలో తొలుస్తున్న అనుమానాలకు సమాధానం కాదని పలువురు న్యాయకోవిదులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే అంశంపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ కూడా రెండోసారి వ్యాఖ్యానించడం ఈ సంఘటన ఎంత ప్రాధాన్యతను సంతరించుకున్నదో అవగతం అవుతున్నది. వ్యవస్థలను ప్రజలకు జవాబుదారీగా ఉంచాలనే ఉద్దేశంతోనే అభిశంసన తీర్మానమనేది రాజ్యాంగ ప్రక్రియ. ఈ అభిశంసన అనేది హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పారదర్శకతపై అనుమానాలు, విమర్శలు, ఆరోపణలు తలెత్తినప్పుడు వారిని తొలగించేందుకు చేపట్టే ప్రక్రియ. ఇది చట్టపరంగా పార్లమెంటుకు ఉన్న ప్రత్యేకమైన వెసులుబాటు. ఈ ప్రక్రియను జడ్జెస్‌ఎంక్వయిరీ యాక్ట్ 1968 ద్వారా చేపడతారు. లోక్‌సభలో అయితే కనీసం 100 మంది, రాజ్యసభ అయితే 50 మంది సభ్యులు ఈ తీర్మానం మీద సంతకం చేయాలి. రాజ్యసభ ఛైర్మన్ లేదా లోక్‌సభ స్పీకర్ చేత నియమించబడ్డ విచారణ కమిటీ



ద్వారా నివేదిక ఇవ్వబడుతుంది. ఆ నివేదిక ద్వారా న్యాయమూర్తి దోషిగా తేలితే దానిని పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టబడి మూడింట రెండో వంతు మెజారిటీతో ఆమోదించబడితే రాష్ట్రపతి సదరు న్యాయమూర్తిని తొలగిస్తారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఆ మెజారిటీ సాధించడం అధికార పక్షానికి పెద్ద కష్టమేమీకాదని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. విపక్షాలపై ఆధారపడకుండానే అభిశంసన ప్రక్రియను పూర్తిచేసే అవకాశం ఉన్నప్పటికీ వర్మ తీరును విపక్షాలు సైతం తప్పుపడుతుండడంతో అభిశంసనకు మరింత బలం చేకూరడం తథ్యమని విమర్శకులు సైతం విశ్లేషిస్తున్నారు. యశ్వంత్ వర్మ కేసు విషయంలో సుప్రీంకోర్టు నియమించిన ఇన్‌హౌస్ కమిటీ నివేదికలో భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టల ఆధారాన్ని బలంగా పేర్కొనడంతో అభిశంసనకు మరింత మద్దతు పెరగడం ఖాయమని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు అభిశంసన ప్రక్రియలు చాలా అరుదుగానే జరిగాయి. 1991లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నజస్టిస్ వి.రామస్వామిపై ఆర్థిక అవకతవకల ఆరోపణలతో లోక్‌సభలో 108 మంది సభ్యులచే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టబడినప్పటికీ కాంగ్రెస్ గైర్హాజరు కావడంతో ఈ తీర్మానం వీగిపోయింది. ఆయన పూర్తికాలం కొనసాగినప్పటికీ ఆయనకు కేసులు మాత్రం అసైన్ చేయలేదు. ఇక 2011లో కోల్‌కత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్రా సేన్ పై ఆర్థిక అవకతవకలపై రాజ్యసభలో తీర్మానం ప్రవేశపెట్టబడి ఆమోదించబడింది. లోక్‌సభలో ఓటింగ్‌కు ముందే ఆయన రాజీనామా చేయడంతో ఆవివాదంఅంతటితో ముగిసిపోయింది. 2017లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి నాగార్జున్ రెడ్డిపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టబడినప్పటికీ కొంతమంది ఎంపీలు తమ సంతకాలను ఉపసంహరించడంతో అది కూడా వీగిపోయింది. 2018లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాపై రాజ్యసభలో విపక్షాలన్నీ ఏకమై రాజకీయపరమైన అభిప్రాయాలతో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ రాజ్యసభ ఛైర్మన్ దాన్ని ప్రాథమిక దశలోని తిరస్కరించడంతో తీర్మానం ముందుకు పోలేదు. ఇలా వెలుగులోకి వచ్చిన సంఘటనలు కొన్ని మాత్రమేనని చీకట్లో ఇంకా ఎన్ని ఉన్నాయోనని ప్రజాస్వామికవాదులు అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగ పరమైన అంశాలపై ఇటీవల దాఖలైన పలు పిటిషన్లను నామమాత్రమైనా పరిశీలించకుండానే ఆదిలోనే కొట్టివేయడాన్ని ఈ సందర్భంగా ఉటంకిస్తున్నారు. ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా నిలిచే పార్లమెంటును సైతం న్యాయమూర్తుల నియామకంలో భాగస్వామ్యం చేయకపోవడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. మరోపక్క స్వయం ప్రతిపత్తి అనే పేరున న్యాయవ్యవస్థలో న్యాయమూర్తుల నియామకాన్ని న్యాయమూర్తులే చేపట్టడంవల్ల పారదర్శకత లోపిస్తున్నదని, జవాబుదారీతనం అడుగంటుతుండడమేకాక 'అంకుల్ జడ్జ్ సిండ్రోమ్' వల్ల తమ అనుయాయులకే పెద్ద పీట వేసే అవకాశంఉన్నదని న్యాయ కోవిదులు అభిప్రాయపడుతున్నారు. దీన్ని అధిగమించడానికి 99వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకువచ్చిన జాతీయ న్యాయ నియామకాల కమిషన్‌తరహాలో సరికొత్త కమిషన్‌ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని రాజ్యాంగ నిపుణులు సైతం కోరుతున్నారు. మొత్తం మీద పూర్తిస్థాయిలో వ్యవస్థనుప్రక్షాళనచేసి సగటు భారతీయునిలో న్యాయవ్యవస్థ పట్ల గౌరవాన్ని పెంపొందించేవిధంగా అడుగులుపడతాయని ఆశిద్దాం! •

# ప్రజావాక్కు



## ఇప్పటికైనా రెగ్యులర్ రైళ్లను పెంచండి

సామాన్య ప్రయాణికులకు అందుబాటులేని టికెట్స్ ధరలతో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, బుల్లెట్ రైళ్ల పేరుతో హడావుడి చేయడం మినహా సాధారణ ప్రయాణికుల రద్దీకితగినట్టుగా రెగ్యులర్ రైళ్లను నడపకపోవడం, కొన్ని పాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేయడం పలువురి ప్రాణాలను బలిగొంటోంది. దీనికి ఉదాహరణగా ముంబైలోని ముంబ్రా సమీపంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్ కు వెళుతున్న కిక్కిరిసిన రైలు నుంచి జారిపడి నలుగురు ప్రయాణికులు ప్రాణాలను కోల్పోగా తొమ్మిది మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఇలాంటి ఘటనలు ముందు ముందు జరగకుండా రైల్వే శాఖ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## సన్న బియ్యంతో బడి భోజనం

నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం అయ్యాయి. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడనున్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కిందవిద్యార్థులకు పాఠశాలల్లోనే మధ్యాహ్నభోజనం అందిస్తున్నారు. ఈ పథకం కింద సరఫరా చేసే బియ్యంతో వండిన అన్నం ముద్దగా ఉండడంతో కొందరు ఇళ్లనుంచి తెచ్చుకుని తినేవారు. మరికొందరుతిన్నామంటే తిన్నామని చిరుతిండ్లతో కడుపు నింపుకునేవారు. ఎపిప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం సరఫరా చేస్తుంది. దీంతో పాఠశాలలో మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల సంఖ్య భారీగా పెరగనుంది.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

ఆంధ్రప్రదేశ్లో స్కూళ్ల ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ప్రతిఒక్క విద్యార్థి కూడా కొత్త విద్యాసంవత్సరంలో వేళుతున్నారు. కనుక ఒక మొక్క నాటినట్లయితే వాళ్ల విద్యా సంస్థలతో పాటు ఆ మొక్క కూడా పెరుగుతుంది. సంవత్సరంలోఆ మొక్క ఎంత పెరిగింది, ఎలా కాపాడుకోవాలని విద్యార్థి కూడా తాపత్రయపడి ఆ మొక్కను పెంచుతాడు. కనుక ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి.

- కె.రాఘవేంద్ర బాబు, ఆంధ్రప్రదేశ్

## ఉచిత వైద్యం కల్పించాలి

కేంద్రప్రభుత్వం సుమారు ఏడాది క్రితం ఘనంగా ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ కార్డులు తెలంగాణా రాష్ట్రంలో అయితే ఇంతవరకు జారీ కాలేదు. మీ సేవ వారికి కూడా ఏ విధమైన సమాచారం లేదు. ఆధార్ కార్డు ద్వారా కె.వై.సి. తీసుకుంటే హాస్పిటల్ వాళ్లు దానిని వైద్యానికి ఒప్పుకుంటారని అంటున్నారు. ఇంతవరకు ఆపత్రాలను చూపించివైద్యం చేయించుకున్న వాళ్లెవరు తారస పడలేదు. మరొక విషయ మేమంటే ఈఆరోగ్యపథకం ఎమర్జెన్సీలో హాస్పిటల్‌లో చేర్చుకున్న వారికే వర్తింస్తుందట. అవుట్ పేషంట్లకు ఈ పథకం పనికి రాదట. 70 సంవత్సరాలు నిండిన కోట్ల మందిలో ఎంతమందికి ఈ పథకం సహాయ పడుతుంది? ఆపైన ఈ 5లక్షల పథకం ఏడాదికి భార్యాభర్తలకు కలిపి ఉంటుందట. కేవలం ఆధార్ కార్డు ద్వారా 70 ఏళ్ల దాటిన వారందరికి ఏ అడ్డంకులు లేకుండా సూచించిన వైద్యశాలల్లో ఉచిత వైద్యం కల్పిస్తే ఏ గందరగోళం ఉండదు కదా! ఏమిటో ప్రస్తుత పథకం పూర్తిగా ఎవరికి అర్థం కావడం లేదు. ఉచిత వైద్యం అందిరికి లభించేలా ఉండాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## నైతిక విద్యను బోధించాలి

నేడు విద్యారంగం వేగంగా మారుతూ విద్యార్థులను సాంకేతికంగా, అకడమిక్‌గా ముందుకు తీసుకెళ్తున్నప్పటికీ, మానవీయవిలువల బోధనలో పెద్దఎత్తున లోటు కనిపిస్తోంది. మంచి మార్కులు, ప్రవేశ పరీక్షల ఫలితాలు, ఉద్యోగ అవకాశాలు వంటి వాటికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల, విద్యార్థుల్లో నైతికత, సమాజంపట్ల బాధ్యత, మంచిప్రవర్తన వంటి గుణాలు నెమ్మదిగా నశిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. చదువుతోపాటు విద్యార్థులు మంచితనం, నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యత వంటి నైతిక విలువలతో పెరుగుతుంటేనే సమాజానికి వారు ఆస్తిగా మారగలుగుతారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పరిశోధన సీట్లు పెంచాలి

తెలంగాణ రాష్ట్రంలోఉన్న వివిధ యూనివర్సిటీలలో పరిశోధన చేయడానికిగాను మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ ( ఏంఫిల్ )డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పిహెచ్‌డి)పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ (పిడిఎఫ్) ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యూనివర్సిటీ గ్రాంట్‌కమిషన్(యుజిసి)పరిశోధనలను పెంచడానికి యూనివర్సిటీలను ప్రోత్సహించాలి. సీట్ల సంఖ్యపెంచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

13-6Pg5.qxd:13-6Pg5.qxd 1/1/02 7:53 AM Page 1



# ఘోర విమాన ప్రమాదాలు ఎన్నెన్నో..

## సాంకేతిక సమస్యలే ఎక్కువ కారణం..
## స్పెయిన్‌లో 1977 మార్చి 27న రెండు విమానాలు ఢీ, 583 మంది మృతి
## అడవుల్లో కూలిన విమానాలు కూడా అనేకం



**న్యూఢిల్లీ,జూన్ 12:** విమానప్రమాదాలు తరచూ సాంకేతిక సమస్యలు, సకాలంలో ఓవర్‌హాలింగ్ జరక్కపోవడం వల్ల కొన్ని జరుగుతుంటే వాతావరణ పరిస్థితులు, గగనతలంలో ఎదురవుతున్న పరిణామాలకారణంగా కొన్ని జరుగుతున్నాయి. మరికొన్ని హటాత్తుగా వచ్చిన సాంకేతిక సమస్యలు కూడా ఒక కారణమే. ఈ ప్రమాదాలు ఒక్క భారత్‌కే పరిమితం కాదు. వివిధ దేశాల్లోకూడా ఘోరమైన ప్రమాదాలు జరిగాయి. 1977 మార్చి 27న స్పెయిన్‌లోని లాస్ రోడియోస్‌లో ఉన్న టెనెరైఫ్ నార్త్ ఎయిర్‌పోర్ట్ వద్ద హాలండ్‌కు చెందిన కేఎల్‌ఎం ఫ్లైట్ 4085, గ్రీస్‌కు చెందిన పాన్ ఏఎం ఫ్లేన్1736 ఢీకొన్నాయి. ఈ రెండు విమానాలనూ లాస్ రోడియోస్ ఎయిర్‌పోర్టుకు దారిమళ్లించారు. పాన్ ఏఎం ఫ్లైట్ 1736 విమానం లాస్ రోడియోస్ ఎయిర్‌పోర్టు వైపుగా వస్తోంది. ఇదే సమయంలో కేఎల్‌ఎం విమానం క్లియరెన్స్ తీసుకోకుండానే టేకాఫ్ తీసుకుంది. ఇవి రెండూ గగనతలంలో ఎదురుపడ్డాయి. దట్టమైన పొగమంచు వల్ల పైలట్లు ఎదురుగా ఏముందో గుర్తించలేకపోయారు. ఈ ప్రమాదంలో 583 మంది చనిపోయారు. ఇవి రెండూ బోయింగ్ 747 విమానాలే.1985 ఆగస్టు 12న జపాన్ ఎయిర్ లైన్స్ విమానం 123 టోక్యో నుంచి ఒసాకాకు బయలుదేరింది. ఈ ఘటనలో విమానంలోని 524 మందిలో 520 మంది చనిపోయారు. విమానం తోక భాగాన్ని బోయింగ్ టెక్నీషియన్లు సరిగ్గా రిపేర్ చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గుర్తించారు. 1974 మార్చి 3న ఇస్తాంబుల్ నుంచి లండన్‌కు బయలుదేరిన విమానం ఫ్రాన్స్‌లోని ప్యారిస్ శివార్లలో ఉన్న ఎర్మెనో విల్లే అడవుల్లో కూలింది. విమానంలోని 346 మంది చనిపోయారు.1980 ఆగస్టు 19న సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న ఎయిర్‌పోర్టు రన్‌వేపై లఖీద్ మార్టిన్ ఎల్1011 విమానం ఉంది. అయితే అకస్మాత్తుగా విమానంలో పొగలు వ్యాపించాయి. ఆ పొగను పీల్చుకొని విమానంలోని మొత్తం 301 మంది చనిపోయారు. 1979 మే 25న మధ్యాహ్నం డీసీ10 విమానం అమెరికాలోని చికాగోలో ఉన్న ఓహేర్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరింది. అయితే ఈ విమానంలోని ఎడమ ఇంజిన్, రెక్క భాగం నుంచి తెగిపోయి కింద పడింది. దీంతో విమానం అదుపుతప్పి గింగిరాలు తిరిగింది. చివరకు రన్ వే నుంచి ఒక మైలు దూరంలో విమానం కూలిపోయింది. ఈ ఘటనలో 272 మంది చనిపోయారు.

2018 ఏప్రిల్ 11న అల్జీరియాలో రష్యాకు చెందిన ఇల్యూషిన్ రకం సైనిక రవాణా విమానం కూలింది. బౌఫారిక్ విమానాశ్రయానికి సమీపంలోని ఒక పొలంలో విమానం పడిపోయింది. ఈ ఘటనలో 257 మంది చనిపోయారు. మలేషియా ఎయిర్ లైన్స్ విమానం 2014 మార్చి 8న మలేషియాలోని కౌలలంపూర్ నుంచి చైనాలోని బీజింగ్‌కు బయలుదేరింది. అయితే ఈ విమానం రాడార్ తెర నుంచి మాయమైంది. బోయింగ్ 777 రకానికి చెందిన ఈ విమాన ప్రమాదంలో 239 మంది చనిపోయారని ప్రకటించారు. 1998 సెప్టెంబరు 2న స్విట్జర్లాండ్‌కు చెందిన స్విస్ ఎయిర్ ఫ్లైట్ 111 అమెరికాలోని న్యూయార్క్ నుంచి స్విట్జర్లాండ్‌లోని జెనీవాకు బయలుదేరింది. విమానం తోక భాగం నుంచి పొగ వాసన వస్తుండటాన్ని తొలుత గుర్తించారు. 65 మైళ్ల దూరంలో కెనడాలోని నోవా స్కాటియాలో ఉన్న హాలీ ఫ్యాక్స్‌కు విమానాన్ని తీసుకెళ్లి దింపాలని పైలట్లు భావించారు. పైలట్లు తీవ్రంగా శ్రమించి విమానాన్ని నోవా స్కాటియాకు 5 మైళ్ల దూరం వరకు తీసుకెళ్లారు. ఇంకొన్ని నిమిషాలైతే హాలీ ఫ్యాక్స్‌లో విమానాన్ని దింపొచ్చని భావించారు. అయితే అప్పటికే విమానంలో వేగంగా మంటలు వ్యాపించాయి. దీంతో మార్గం మధ్యలో అట్లాంటిక్ సముద్రంలో విమానం కూలిపోయింది. అందులోని 229 మంది ప్రాణాలు కోల్పోయారు. 2009 జూన్ 1న ఎయిర్ ఫ్రాన్స్ ఎయిర్‌లైన్స్ 447 బ్రెజిల్‌లోని రియో డీ జెనీరియో నుంచి ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌కు బయలుదేరింది. మార్గం మధ్యలో విమానానికి తీవ్ర పిడుగుపాట్లు ఎదురయ్యాయి. వాటి బారి నుంచి తప్పించుకునేందుకు పైలట్లు విమానాన్ని దాదాపు 38వేల అడుగుల ఎత్తుకు తీసుకెళ్లారు. మరీ అంత ఎత్తుకు చేరాక విమానంలోని ఏరో డైనమిక్ వ్యవస్థ దెబ్బతింది. చివరకు విమానం దక్షిణ అట్లాంటిక్ సముద్రంలో కూలింది. దీంతో అందులోని 228 మంది చనిపోయారు.



## బోయింగ్‌ప్రమాదంపై బ్రిటన్‌ప్రధాని దిగ్భ్రాంతి

**లండన్, జూన్ 12:** లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్ నగరంలో కూలిపోయిన ఘటనపై బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన గురించి తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందుతోందని ఆయన తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్నవారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలింది. ఇందులో 242 మంది ఉండగా, వారిలో 53 మంది బ్రిటన్ పౌరులే. ఈఘటనపై కీర్ స్టార్మర్ 'ఎక్స్' ద్వారా స్పందించారు. అహ్మదాబాద్ నగరంలో, లండన్ బయల్దేరిన విమానం కూలిపోయిన దృశ్యాలు హృదయ విదారకంగాఉన్నాయి. ఆ విమానంలో అనేక మంది బ్రిటిష్ జాతీయులు కూడా ఉన్నారు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు నాకు వివరిస్తున్నారు. ఈ తీవ్ర మనోవేదన కలిగించే సమయంలో ప్రయాణికులు మరియు వారి కుటుంబ సభ్యులకు నా ప్రార్థనలు అండగా ఉంటాయని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## బోయింగ్ ప్రమాదంపై సినీ ప్రముఖుల సంతాపాలు

**అహ్మదాబాద్, జూన్ 12:** అహ్మదాబాద్ ఎయిర్ పోర్టునుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్ల లోనే కుప్పకూలింది. ఈ ఘటనపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, రాఘవ్‌ఛద్దా, సోనూ సూద్, ఖుష్బూతోపాటు పలువురురాజకీయ సినీప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. ఈఘటన తమను ఎంతగానో కలిచివేస్తోందని సోషల్‌మీడియా వేదికగా పోస్టులుపెట్టారు. ఇండియన్ సూపర్‌క్రాస్ రేసింగ్‌లీగ్ ఈవెంట్‌ను బాలివుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ రద్దుచేసుకున్నారు. అహ్మదాబాద్‌నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్‌ఇండియా విమానం ప్రమాదానికి గురికావడం అత్యంత విషాదకరం. బాధి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. మరింత సమాచారం సత్వరమే అందచేస్తామని ఎయిరిండియా ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు. బాలివుడ్‌నటి జాన్వీకపూర్, అక్షయ్‌కుమార్, అనుపమ్‌ఖేర్, టాలివుడ్ నటులు ఎన్టీఆర్, మంచువిష్ణు, అల్లు అర్జున్, నటి దిశాపటాని తదితరులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# భారత్‌లోనూ విమాన దుర్ఘటనలు ఎక్కువే..!



**న్యూఢిల్లీ, జూన్ 12:** గుజరాత్ అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టునుంచి గురువారం లండన్ బయలుదేరిన విమానం నెంబరు ఎఐ171 ఘోరప్రమాదానికి గురయింది. విమానంలో 242 మందిప్రయాణీకులు, ఇద్దరు పైలెట్లు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గత ఐదేళ్లలో భారత్‌లో జరిగిన విమానప్రమాదాలో ఇది భారీస్థాయి ప్రమాదం అని నిపుణులు చెపుతున్నారు. 2020 కరోనా మహమ్మారి సమయంలో విదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లోభాగంగా బోయింగ్ 737-800విమానం దుబాయ్‌నుంచి కేరళలోని కోయ్‌కోడ్‌కు బయలుదేరింది. అదే సమయంలో భారీ వర్షం వల్ల ప్రమాదంజరగడంతో 30 అడుగుల లోయలోపడి విమానం రెండుగా చీలిపోయింది. ఈప్రమాదంలో ఇద్దరుపైలట్లతోసహా 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 100 మందికిపైగా గాయపడ్డారు. 2010మేలో కూడా మంగుళూరు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఐఎక్స్ 812 కుప్పకూలింది. అత్యంత భారీ ప్రమాదం.166మంది ప్రవాసభారతీయులు ఉన్న ఈవిమానం దుబాయ్‌నుంచి మంగళూరుకు వచ్చింది. సకాలంలో రన్‌వేపై ఆగలేకపోయింది. రన్‌వేదాటి లోయలోకి వెళ్లింది. మంటలు చెలరేగి 158 మంది మృతిచెందారు. వీరిలో 8 మంది మాత్రమే ప్రాణాలతో మిగిలారు. 1998జులైలో అలయన్స్ ఎయిర్ విమానం బోయింగ్ 737-2ఎ8 విమానం ల్యాండింగ్ సమయంలో అదుపు తప్పింది. జనాలు ఉన్న ప్రాంతంలోకి దూసుకుపోయింది. బీహార్‌లోని పాట్నా ఎయిర్‌పోర్టు సమీపంలో జరిగింది. ఈ ప్రమాదంలో 55 మంది ప్రయాణీకులు మరణించగా మరో ఐదుగురు స్థానికులు ప్రాణాలు కోల్పోయారు.

హరియానాలో కూడా మరోప్రమాదం జరిగింది. సౌదీ అరేబియా ఎయిర్‌లైన్స్ విమానం 763 కజకిస్థాన్ ఎయిర్‌లైన్స్ విమానం 1907లు ఢీకొన్నాయి. సమాచార లోపం కారణంగా ఈప్రమాదం జరిగింది. రెండు విమానాల్లో 340కిపైగా ప్రయాణీకులు సిబ్బంది మృతిచెందారు. 1993 ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని ఔరంగాబాద్ ఎయిర్‌పోర్టునుంచి బయలుదేరని ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం టేకాఫ్ సమయంలో ప్రమాదానికి గురయింది. రన్‌వేపైకివచ్చిన ట్రక్కును ఢీ కొట్టింది. దీనితో విమానంలో మంటలు చెలరేగాయి. ఈప్రమాదంలో 118 మంది ప్రయాణీకులు 55 మంది సిబ్బందితోకలిసి చనిపోయారు. బెంగళూరు ఎయిర్ పోర్టులో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం 605 కుప్పకూలింది. రన్‌వేను తీవ్రస్థాయిలో తాకడంతో ఈప్రమాదం జరిగింది. ఈ ఘటన 1990లో జరిగితే ఈ ప్రమాదంలో 146 మంది ప్రయాణీకులు 92 మంది సిబ్బందిచనిపోయారు. 1972 జూన్‌నెలలోజపాన్ ఎయిర్‌లైన్స్ డిసి-8 విమానం ఢిల్లీలో పాలం ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా మంటల్లో చిక్కుకుంది. విమానంలోని మొత్తం 89 మందిలో 83 మంది చనిపోయారు.

## కుమార్తె కోసం లండన్ బయల్దేరిన రూపానీ.. ప్రమాదానికి బలి



**అహ్మదాబాద్, జూన్ 12:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోజరిగిన ఘోరవిమాన ప్రమాదంలో విజయ్‌రూపానీ కూడా చిక్కుకున్నారు. లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిక్షణాలకే కుప్పకూలింది. ఇదే విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు. విమానప్రమాదం మంటల్లో చిక్కుకుని దుర్మరణం పాలయ్యారు. ఈ విమానంలో ఆయనపేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్ అయింది. అందులో బోర్డింగ్ సమయం 12.10గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధారించిన ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్‌రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్‌చేసుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. చివరకు కుప్పకూలిన విమానం మంటల్లో చిక్కుకోవడంతో విజయ్‌రూపానీ కూడా మృతిచెందారు. బిజెపికి చెందిన విజయ్‌రామ్‌నిక్‌లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021వరకూ రెండుసార్లు గుజరాత్ సిఎంగా పనిచేసారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తెకాగా చిన్న కుమారుడు పూజిత్ ఒక ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టునుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటలప్రాంతంలో లండన్ బయలుదేరి ఎయిరిండియా ఎఐ171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో 242 మందిప్రయాణీకులు సిబ్బంది ఉన్నారు.

## ముందు చెట్టును ఢీకొని ఆపై భవనంపై కూలిన విమానం

**అహ్మదాబాద్,జూన్ 12:** నగరంలోని పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టునుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా ఎఐ171 విమానం టేకాఫ్ అయిన కొద్దిక్షణాలకే కుప్పకూలిపోయింది. అక్కడికి సెకన్ల వ్యవధిలోనే చెట్టును ఢీకొట్టి ఒక భవనంపై కూలిపోయింది. సాంకేతిక సమస్య తలెత్తిన సమయానికి విమానం 825 అడుగుల ఎత్తునఉంది. ఫ్లైట్‌రాడార్ 24ప్రకారం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. క్రమంగా కిందికి కూలుతూ చెట్టును ఢీకొట్టింది. సమాచారం అందుకున్న విమానాశ్రయ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి వెళ్లి సహాయక చర్యలుచేపట్టారు. ప్రమాదానికి గురైన విమానంలో 242 మందిప్రయాణీకులుంటే వారిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్‌పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతోపాటు ఒక కెనడా వాసి కూడా ఉన్నారు. బాధిత కుటుంబాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు వీలుగా హాట్‌లైన్‌నంబరు 1800-5691-444ను ఏర్పాటుచేసారు.

## దేశంలోనే తొలిసారి చెన్నైలో 8 అంతస్థుల భవనంలో మెట్రో రైలు



**చెన్నై, జూన్ 12:** దేశంలోనే మొట్టమొదటిసారిగా తొమ్మిది అంతస్థుల భవన సముదాయంలో నిర్మించే రైలు పట్టాలపై మెట్రోరైలు పరుగులు తీయనుంది. ఈ అద్భుత దృశ్యం తిరుమంగళం మెట్రో రైల్వేస్టేషన్ వద్ద ఆవిష్కృతం కాబోతోంది. రాజధాని నగరం చెన్నైలో రెండో దశ మెట్రోరైలు ప్రాజెక్టులో భాగంగా తిరుమంగళం వద్ద షాపింగ్‌మాల్స్‌తో కూడిన బహుళ అంతస్థుల భవన సముదాయం మధ్య నుంచి వెళ్లేలా మెట్రోరైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు. ఈ కొత్త రైలు మార్గానికి సంబంధించిన తొమ్మిది అంతస్థుల భవన సముదాయం, టవర్ల ఊహాచిత్రాలను చెన్నై మెట్రో రైల్వే (సిఎంఆర్‌ఎల్) బుధవారం విడుదల చేసింది. నగరంలో రెండో దశ మెట్రో రైలు ప్రాజెక్టును 116.1 కి.మీ. వరకు మూడు మార్గాల్లో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. వీటిలో మాధవరం-షోలింగనల్లూరు మార్గంలోని తిరుమంగళం జంక్షన్ వద్ద మెట్రో రైల్వేస్టేషన్‌తోపాటు షాపింగ్‌మాల్స్‌తో 9 అంతస్థులతో ఎ, బి, సి పేర్లతో మూడు భవనాలు నిర్మించనున్నారు. ఈ భవన సముదాయంలో రెండంతస్థుల రైల్వే స్టేషన్ కూడా నిర్మితమవుతుంది. ఈ భవన సముదాయాలతో కూడిన మెట్రో రైల్వేస్టేషన్ నిర్మాణ పనులకు సంబంధించి త్వరలో టెండర్లు ఆహ్వానించనున్నారు. కొత్తగా నిర్మించబోయే ఈ భవనంలో పలు కార్యాలయాలు, చిల్లర దుకాణాలు, మూడు సొరంగమార్గాల పార్కింగ్ స్థలాలుంటాయి. భారత దేశంలోనే వాణిజ్య సముదాయాలు కలిగిన భవనంలో ప్రయాణించేలా మెట్రో రైలు మార్గాన్ని నిర్మించడం ఇదే ప్రప్రథమనని మెట్రో రైల్వే అధికారులు పేర్కొన్నారు.

ప్రస్తుతం జపాన్, చైనా దేశాల్లోనే భవన సముదాయాల మధ్య నుంచి రెళ్లు వెళుతున్నాయని, ఆ రీతిలోనే నగరంలోనూ బహుళ అంతస్థుల భవన సముదాయంలోకి మెట్రో రైళ్లు దూసుకెళతాయని తెలిపారు. ఈ భవన సముదాయంలోని నాలుగో అంతస్థులో మెట్రో రైళ్లు ప్రయాణిస్తాయని, మూడో అంతస్థులో ప్రయాణికుల వెయిటింగ్ హాల్స్ ఉంటాయని పేర్కొన్నారు.


## గుడ్‌బై టు ఇండియా..
### కన్నీళ్లు పెట్టిస్తున్న ఇద్దరు బ్రిటిషర్ల సెల్ఫీ

**అహ్మదాబాద్,జూన్ 12:** అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుసమీపంలో జరిగిన ఘోరవిమానప్రమాదంలో ఇద్దరు బ్రిటిషర్లు తీసుకున్న సెల్ఫీ కన్నీళ్లుపెట్టిస్తోంది. ఎలా బయటకు వచ్చిందో కానీ వారు చెపుతున్న మాటలుకూడా వైరల్ అయ్యాయి. విమానం ఎక్కేముందే వీరు సెల్ఫీతీసుకున్నట్లుతెలుస్తోంది. ఇండియా నుంచి ఇంగ్లండ్ వెళ్లిపోతున్నాం. మరికొద్దిసేపట్లో విమానంఎక్కేస్తాం. గుడ్‌బైటు ఇండియా చాలా సంతోషంగా ఉంది ఇంగ్లండ్ తిరిగి వెళుతున్నందుకు అంటూవీరు చెప్పిన విడియో ఇపుడు వైరల్ అయంది. దురదృష్టం కొద్దీ వారి సంతోషం కొద్దిసేపటికే గాలిలో కలిసిపోయింది. ఈ ఇద్దరూ కూడా ప్రమాదంలో మరణించారు. అంతకు కొద్దినిమిషాలముందు ఎంతో సంతోషంగా ఉన్న వీరిద్దరూ అంతలోనే అగ్నికి ఆహుతి కావడం వైరల్ అవుతున్న వీరిద్దరి విడియోనుచూసి నెటిజన్లు ఉద్వేగభరితం అయ్యారు.

**భర్తను కలుస్తానన్న సంతోషం ఆవిరైపోయింది...!**

లండన్ వెళుతున్న ఎయిరిండియా ఎఐ171 విమానంలో కుష్బూరాజ్‌పురోహిత్ అనే కొత్త పెళ్లికూతురు కూడా ప్రయాణిస్తోంది. ఇటీవలే వారికి పెళ్లికావడం ఆపై ఇదే విమానంలో ఆమె లండన్‌లో తన భర్తను కలిసేందుకు విమానం ఎక్కడం. అంతలోనే ప్రాణాలు వదిలేయడం వంటి ఘటన చూస్తే అందరికీ కన్నీటి పర్యంతం అయింది. రాజస్థాన్‌లోని బాలోతారా జిల్లాలోని అరబా గ్రామానికిచెందిన కుష్బూ మన్‌ఫూల్‌సింగ్‌ను ఈ ఏడాదిజనవరిలోనే పెళ్లాడింది. తనభర్త లండన్‌లో విద్యార్థికాగా ఆతడిని కలిసేందుకు మొదటిసారి ఆమె లండన్‌కు బయలుదేరింది. తల్లితండ్రులు మదన్‌సింగ్‌రాజ్‌పురోహిత్ దంపతులు ఎంతో సంతోషంగా కుమార్తెను సాగనంపారు. అంతలోనే తమ కుమార్తె మరణ వార్త వినాల్సి వచ్చింది. కుష్బూ తన భర్తను కలుస్తానన్న సంతోషం కూడా విమానప్రమాదంలో మంటల్లో ఆవిరైపోయింది. ఇదే విమానంలో కుష్బూతోపాటు మొత్తం 11 మంది రాజస్థానీయులు మరణించినట్లు తెలుస్తోంది. వీరిలో ఇద్దరు యుకెలో చెఫ్‌లుగా వెళుతున్నారు.

## మంగళసూత్రమే సోనమ్‌ను పట్టించింది మేఘాలయ డిజిపి



**షిల్లాంగ్,జూన్ 12:** దేశవ్యాప్తంగా సంచనలం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసు కీలక విషయాలు వెలుగులో వస్తున్నాయి. హోమ్‌స్టేలోని సూట్‌కేస్‌లో దొరికిన మంగళసూత్రమే సోనమ్‌ను పట్టించిందని మేఘాలయ డిజిపి వెల్లడించారు. రాజా రఘువంశీసోనమ్ దంపతులు ఉన్న హోటల్ రూమ్‌లో పోలీసులు సోదా చేస్తుండగా అక్కడ సూట్‌కేస్ దొరికింది. అందులో మంగళసూత్రం, ఒక ఉంగరం ఉన్నాయి. అయితే కొత్తగా పెళ్లి అయిన మహిళ రూమ్‌లోనే తాళిని, సూట్ కేస్‌లో ఉంగరాన్ని పెట్టి వెళ్లడం మాకు కొత్త అనుమానాలను కలిగించింది. హిందూ సంప్రదాయంలో మంగళసూత్రాన్ని స్త్రీ వైవాహిక జీవితానికి పవిత్ర చిహ్నంగా భావిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్లయిన వారు దానిని దాదాపుగా తీయరు. ఈ కోణంలోనే దర్యాప్తును మమురమ్మం చేశారు. అప్పుడే నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా నేరాన్ని అంగీకరించారని డిజిపి వెల్లడించారు. హనీ మూన్ కోసం మేఘాలయకు వచ్చిన సోనమ్, రఘువంశీ మే 22న సోహ్రాలో ఓ హోమ్‌స్టేకు వెళ్లారు. అయితే అక్కడ గది అందుబాటులో లేకపోవడం వల్ల తమ సూట్‌కేస్‌ను అక్కడే ఉంచి, నాంగ్రియాట్ గ్రామానికి ట్రెక్కింగ్‌కు వెళ్లారు.

ఆ రాత్రి నాంగ్రియాట్‌లోని మరో హోమ్‌స్టేలో బస చేసి, మే 23న ఉదయాన్నే అక్కడి నుంచి బయలుదేరారు. అనంతరం సోహ్రాకు తిరిగివచ్చి, తమ స్కూటర్‌ను తీసుకుని వీసాడాంగ్ జలపాతం వైపు వెళ్లారు. అక్కడే రాజా రఘువంశీ హత్యకు గురయ్యాడని పోలీసులు తెలిపారు. ఇక ఈ కేసులో రాజా రఘువంశీని తానే హత్య చేసినట్లు సోనమ్ ఒప్పుకున్నట్లు మేఘాలయ పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడిగా ఉన్న ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహా సమక్షంలో సోనమ్‌ను ప్రశ్నించగా, తన భర్త హత్యకు చేసిన కుట్రలో తన ప్రమేయం ఉన్నట్లు ఆమె అంగీకరించిందని పోలీసులు తెలిపారు. మరోవైపు తన చెల్లెలు ఆమె భర్తను చంపించిందని వందశాతం నమ్ముతున్నట్టు సోనమ్ సోదరుడు గోవింద్ స్పష్టం చేశారు. నేరం రుజువైతే ఆమెను ఉరి తీయాలని ఆయన అన్నారు.

# లింగసమానత్వంలో భారత్‌కు 131వ ర్యాంకు

## ఐస్‌ల్యాండ్ ఫస్ట్, న్యూజిలాండ్ టాప్ 5



**న్యూఢిల్లీ,జూన్ 12:** మహిళ, పురుష సమానత్వం విషయంలో భారత్ అట్టడుగున 131వ స్థానంలో నిలిచింది. ప్రపంచంలోని 148 దేశాల్లో లింగ సమానత్వ స్థితిగతుల సమాచారంతో 'గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2025'ను ప్రపంచ ఆర్థికవేదిక (డబ్ల్యూఇఎఫ్) గురువారం విడుదల చేసింది. 2024తో పోలిస్తే ఈ ఏడాదిలో భారత ర్యాంకింగ్ రెండు స్థానాలు దిగజారింది. గతేడాది 129వ స్థానంలో నిలిచిన భారత్ ఈసారి 131వ ర్యాంకుకు చేరింది. మహిళ, పురుషుల జనసంఖ్యకు సంబంధించిన 'ప్యారిటీ స్కోర్' విషయంలోనూ భారత్ అట్టడుగున ఉండిపోయింది. భారత్‌కు 64.1 శాతం 'సమానత్వస్కోర్' వచ్చిందని డబ్ల్యూఇఎఫ్ వెల్లడించింది. వరుసగా 16వ సారి ఈ జాబితాలో తొలి స్థానంలో ఐస్‌లాండ్ నిలిచింది. 2వ స్థానంలో ఫిన్‌లాండ్, 3వస్థానంలో నార్వే, 4వ స్థానంలో యూకే, 5వ స్థానంలో న్యూజిలాండ్ నిలిచాయి.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు మునుపటి కంటే బాగా మెరుగుపడింది. దీంతో ఆర్థిక వ్యవహారాల విభాగంలో అదనంగా 0.3 పాయింట్లను భారత్ సాధించింది. మహిళ, పురుషుల ఆర్థిక భాగస్వామ్యం పెరగడంతో అదనంగా 0.9 పాయింట్లతో 'ఆర్థిక భాగస్వామ్యం అవకాశాల' కేటగిరీలో మొత్తం 40.7 శాతం ప్యారిటీ స్కోర్‌ను సాధించింది. భారత్‌లోని మహిళ, పురుషుల ఆదాయ అంచనాల తేడా స్కోర్ 28.6 శాతం నుంచి 29.9 శాతానికి పెరిగింది. భారత్‌లోని వివిధ ఉపాధి కార్యకలాపాల్లో మహిళ, పురుష కార్మికుల భాగస్వామ్యం అనేది గతేడాది స్థాయిలోనే 45.9 శాతంగా కొనసాగుతోంది. అయితే విద్యాపరమైన కేటగిరీలో భారత్‌కు అత్యధికంగా 97.1 శాతం సమానత్వ స్కోర్ వచ్చింది. దేశంలోని మహిళ, పురుష జనాభా నిష్పత్తి, మహిళ, పురుషుల ఆరోగ్యకర ఆయుర్దాయాల్లో పెరుగుదల ఏటా జన్మిస్తున్న ఆడ, మగ పిల్లలు వంటి విభాగాల్లో భారత్ సమానత్వస్కోరు మెరుగుపడింది. రాజకీయ సాధికారతపరంగా భారత పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం అనేది 14.7 శాతం నుంచి 13.8 శాతానికి తగ్గింది. 2023 నాటి స్థాయితో పోలిస్తే గత రెండేళ్లుగా ఈవిభాగంలో భారతదేశ ప్యారిటీ స్కోరు తగ్గుతూనే ఉంది. భారత ప్రభుత్వంలోని మంత్రి పదవుల్లో మహిళల ప్రాతినిధ్యం 6.5 శాతం నుంచి 5.6 శాతానికి డౌన్ అయింది. ఈ విభాగంలో ప్యారిటీ స్కోర్ 5.9 శాతంగా నమోదైంది. 2019లో ఈ విభాగంలో భారత్ అత్యధికంగా 30 శాతం ప్యారిటీ స్కోర్‌ను సాధించింది.

**24వ ర్యాంకుకు బంగ్లాదేశ్ ఒకేసారి 75 ర్యాంకులు జంప్**

'గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2025'లో అనూహ్యంగా బంగ్లాదేశ్ ర్యాంకింగ్ మెరుగుపడింది. రాజకీయ సాధికారత, ఆర్థిక భాగస్వామ్యం వంటి విభాగాల్లో దక్షిణాసియాలోనే అత్యంత మెరుగ్గా బంగ్లాదేశ్ రాణించింది. ఒకేసారి ఏకంగా 75 ర్యాంకులు జంప్ చేసి ప్రపంచంలో 24వ ర్యాంకుకు చేరింది. భారత్ పొరుగుదేశాలైన పాకిస్థాన్ 148, మాల్దీవులు 138, శ్రీలంక 130, నేపాల్ 125, భూటాన్ 119 స్థానాల్లో నిలిచాయి.

# ప్రపంచానికి భారతదేశం యోగాని బహుమతిగా ఇచ్చింది...

**శారీరక, మానసిక ఆరోగ్యం అందించే యోగ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతుంది. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.**

**యోగేంద్ర కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి...**



ఎలమంచిలి, జూన్ 12 ,ప్రభాతవార్త:

నియోజకవర్గం అచ్చుతాపురం ఏపీఐఐసీ వన్ స్టాప్ సెంటర్ వద్ద గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ యోగాంధ్రా కార్యక్రమంలో పారిశ్రామిక వాడలో కార్మికులతో థీమ్ టిక్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం యోగా నీ బహుమతిగా ఇచ్చిందని, యోగ మూలాలన్నీ భారతదేశంలోనే ఉన్నాయని, శారీరిక, మానసిక ఆరోగ్యం అందించే యోగ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతుందని, ప్రతి ఒక్కరికీ యోగ అవసరమని, యోగ ప్రశాంతత విశ్రాంతి లభిస్తుందని అన్నారు. ఈనెల 21న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనే యోగాంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ప్రభుత్వ అధికారులు కంపెనీ యాజమాన్యం జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కాలబైరవ స్వామి ఆలయ ప్రవేశద్వారం కి అడ్డుగా వేసిన

# బారికేడ్లను తక్షణమే తొలగించాలి

**బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు**

విశాఖపట్నం, జూన్ 12 ప్రభాతవార్త

కాలభైరవ స్వామి ఆలయ ప్రవేశద్వారం కి అడ్డుగా వేసిన బారికేడ్లను తక్షణమే అటవీశాఖ అధికారులు తొలగించాలి అని బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు డిమాండ్ చేశారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానానికి అనుబంధ దేవాలయం, సింహాచలం క్షేత్రపాలకుడు అయిన భైరవకోన శ్రీ కాలభైరవ స్వామి వారి ఆలయ ప్రవేశ ద్వారం వద్ద బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరశురామ రాజు పత్రిక విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా కాలభైరవ స్వామి వారి ఆలయ ప్రవేశ ద్వారానికి అడ్డుగా వాహనాలు ఆలయం లోపలికి వెళ్లనీయకుండా ఫారెస్ట్ అధికారులు బారికేడ్లను ఏర్పాటు చేసి భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రవేశ ద్వారం నుండి ఆలయానికి సుమారు ఒక కిలోమీటర్ వరకు ఉండే దూరాన్ని నడక మార్గం ద్వారా రాళ్లు తేలి గుంతలమయం గా ఉండే రోడ్డులో సామాన్య భక్తులు, వృద్ధులు ఎంతో కష్టంగా నడిచి ఆలయాన్ని చేరుకొని స్వామి వారిని దర్శించుకోవాల్సి వస్తుందని అన్నారు. గతంలో ఏడాదిన్నర క్రితం వైస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ఈ విధంగా భక్తుల వాహనాలను లోనికి పోనీయకుండా అడ్డుగా బారికేడ్లను వేశారని, తక్షణమే ఈ బారికేడ్లను తొలగించి భక్తుల వాహనాలను ఆలయానికి సమీపం వరకు అనుమతించాలని పత్రికాముఖంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ యాదవ్, పొలిమేర శ్రీనివాస రావు, శ్రీరంగం ధనేశ్వర రావు, బీజేపీ జిల్లా కార్యదర్శి నాదెళ్ల జ్యోతి, జోగా గోవింద్ యాదవ్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస రావు, బీజేపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ ఎస్ ఆర్ ఎల్ ఎన్మురళి మోహన్ రాజు, బీజేపీ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ డిపి రమేష్, జెవి కైలాష్ రెడ్డి, బొచ్చా సురేష్ కుమార్ మరియు అధిక సంఖ్యలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వ విజయోత్సవం



(7వ పేజీ నుంచి తరువాయి)

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి "ఏడాది పండుగ"ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ శ్రీభరత్ , గత ఏడాది ప్రజలతో కలిసి నడుచుకుంటూ వారి సమస్యలపై స్పందించి, పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం గర్వంగా ఉందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాద బలంతో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావాలని సంకల్పించినట్టు చెప్పారు. "సుపరిపాలనలో వేసిన తొలి అడుగు ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కలిగించింది. ఈ విజయాన్ని సాధించడంలో సహకరించిన ప్రతి నాయకుడు, కార్యకర్త, అధికారులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

# సుపరిపాలనకు ఏడాది



విశాఖపట్నం, జూన్ 12 తర్వాత వార్త

రాష్ట్రానికి రాక్షస పాలన నుండి విముక్తి కలిగి రామరాజ్యం వచ్చిన రోజు జూన్ 12 అని పేరొన్నారు. వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంసకర పాలనకు ప్రజలు చరమగీతం పాడి సుపరిపాలనకు నాంది పలికిన రోజును రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నట్లు టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాస రావు తెలిపారు.జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజక వర్గ పధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ అమ్మో జగన్ పాలన అన్న పరిస్థితి నుంచి ఆహా చంద్రబాబు పాలన అని కొనియాడేలా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సుపరిపాలనను అందిస్తుందని ఇదే పాలన మళ్లీ మళ్లీ కొనసాగేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. చివరగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దుర్ఘటనకు చింతిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. పి జ్యోతిష్ కుమార్, పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు,

## అంతర్రాష్ట్ర

# గజదొంగ అరెస్టు

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తుతో సీపీ శంఖబ్రత బాగ్చి వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ప్రధాన నిందితుడు మహమ్మద్ సలీం ఖురేషి (51) మీద ఆరు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయని సీపీ తెలిపారు. మొత్తంగా ఇతనిపై 200 కేసులు నమోదయ్యాయని, ముంబాయిలో 35, పూణేలో 70 , తెలంగాణలో 65, రాజస్థాన్ లో 1, గుజరాత్ లో 1, కర్ణాటక - బెంగళూరులో 6,మన రాష్ట్రంలో 5 కేసులు ఉన్నట్టు ఆయన వివరించారు. వాటిలో విశాఖలోని పాండురంగపురంలో 2, వాల్తేరు అప్ లాండ్స్ లో 1, గుంటూరు లో 2 దొంగతనం కేసులు ఉన్నాయని, అపార్ట్మెంట్లలోని ఇళ్లల్లో చోరీలకు మహమ్మద్ సలీం పాల్పడుతూ బంగారు, వెండి, నగదు కాజేస్తూ ఉంటారని తెలిపారు. గ్యాంగ్ స్టర్ చోటా రాజన్ ఇంటిలోనే సలీం 10 కోట్లు విలువైన బంగారం, వజ్రాలు దొంగతనం చేశాడన్నారు. అదేవిధంగా రాజస్తాన్ కు చెందిన ఒక శాసన సభ్యుడు ఇంటిలో కూడా దొంగతనం చేశాడని తెలిపారు. మొత్తంగా ఇతని నుండి 300 గ్రాముల బంగారం, 10.5 కేజీల వెండి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నామని, ప్రధాని నిందితుడు మహమ్మద్ సలీంను అరెస్టు చేశామన్నారు. అతనితో పాటు సహకరించిన ముంబాయికి చెందిన మయూర్ జాదవ్, పటాన్ ని అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు. విలాస వంతమైన జీవితానికి అలవాటు పడి సలీం ఈ దొంగతనాలు చేశాడన్నారు. సలీం ను పట్టుకోవడం కృషి చేసిన ఏడుగురుకి ఈ సందర్భంగా సిపి రివార్డ్ ప్రకటించారు.

**నేరస్తుడి వేటకై రంగంలోకి దిగిన ప్రత్యేక క్రైమ్ విభాగం**

క్రైమ్ డిసిపి లతా మాధురి, క్రైమ్ ఏడిసిపి మోహన్ రావు, క్రైమ్ ఏసిపి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఈస్ట్ క్రైమ్ సీఐ సిహెచ్ రాజుల నాయుడు తమ సిబ్బందితో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. నేరం జరిగిన ప్రదేశంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశిలించారు .నిందితుడి కదలికలను గుర్తించారు. అతని ఫోటోను వాట్సాప్‌లోని అన్ని నేషనల్ క్రైమ్ గ్రూప్‌లకు పంపించారు. తద్వారా నిందితుడి అంతర్-రాష్ట్ర నేరస్థుడు అయిన మహమ్మద్ సలీం ఖురేషి గా గుర్తించారు. నిందితుడు అతని కుటుంబ సభ్యుల సెల్ ఫోన్ నంబర్స్, వాటి కాల్ డేటా రికార్డును టెక్ సెల్ ద్వార సమక్రించారు.కాల్ డేటా రికార్డులను నిశితంగా ధృవీకరించారు. నిందితుడి స్థానాన్ని మహారాష్ట్ర పొలిసుల సహాయంతో ట్రాక్ చేశారు.మహమ్మద్ సలీం ఖురేషి ని అరెస్టు చేసి ఫోర్త్ ఏసీ ఎంఎం కోర్టులో హాజరపరిచారు..

**ప్రతిభకు ప్రశంసలు,రివార్డులు**

అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఈస్ట్ క్రైమ్ సీఐ రాజుల నాయుడు, ఎస్సైలు సల్మాన్, సునీల్, రఘురాం, పీసీలు సతీష్ బాబు, గోవింద్, అజిజుద్దీన్ లను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అభినందించారు.. అనంతరం వారికి రివార్డులను అందజేశారు..

## అమ్మ పేరుతో మొక్క నాటండి

# పర్యావరణాన్ని కాపాడండి

గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం గురువారం గాజువాక 72వ వార్డు పాతకర్నవానిపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుతో ఒక మొక్క నాటి దానికి ప్రతి రోజు నీరు పోసి పెంచాలని కోరారు. స్కూల్ హెడ్ మాస్టర్ రమాబాయి ,నాగేశ్వరరావు ,రంగనాయకులు ,మనోహర్ ,రాజశేఖర్ ,రామునాయుడు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలతో రికార్డింగ్ డాన్సులను ఆపేయండి

**ప్రజలకు పెందుర్తి పోలీసుల విజ్ఞప్తి**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త):

మహిళల గౌరవాన్ని కించపరిచే మహిళలతో రికార్డింగ్ డాన్సులను ఆపేయాలని పెందుర్తి పోలీసులు స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పెందుర్తి సీఐ సతీష్ కుమార్ మీడియాతో గురువారం మాట్లాడుతూ గ్రామ, పట్టణ వాతావరణంతో సమ్మిళతమైన సంస్కృతి కలిగి ఉన్న ప్రాంతం అని చెప్పారు. ఎప్పుడో నిరక్షరాస్యులు ఎక్కువగా ఉన్న కాలంలో 70, 80, 90 దశకాలల్లో ఊర్లలో, వార్డుల్లో ఏదైనా శుభకార్యాలు జరుగుతున్న వినాయక చవితి, దసరా లాంటి పండగలలో అమ్మవారి ఉత్సవాలు జరుపుకున్న సమయాల్లో అమ్మాయిలతో డ్యాన్సులు వేయించడం అనేది ఒక సాధారణ విషయంగా ఉండేదని తెలిపారు. అప్పుడు పరువు, హోదాకు సంబంధించిన గుర్తింపుగా కొనసాగుతూ వచ్చేదన్నారు. ఒకసారి విచక్షణ విజ్ఞాతతో ఆలోచించగలిగితే మన ఇంటిలో ఉన్న తల్లి, అక్క, చెల్లిగా ఉన్న మహిళ బయటకు వెళ్ళినప్పుడు ఎన్నో జాగ్రత్తలు చెప్పే పంపిస్తామని గుర్తు చేశారు. మనం ఎవరో ఇంటి ఆడబిడ్డ మన కళ్ళముందు స్టేజిపై అశ్లీలపు దుస్తులు, వేషధారణతో నాట్యం చేస్తే మన కళ్ళు మన మనసు ఎలా స్వీకరించగలదో ఆలోచించాలని కోరారు. సమాజంలో నడుస్తున్న నవతరానికి ఏదైనా మంచి అందించాలన్న అది ప్రస్తుత తరం నుండే ప్రారంభించాలని సూచించారు. ఎప్పటి నుండో వస్తుంది అని అనుకుంటున్న ఈ దుస్సంప్రదాయాన్ని మార్చాలని విజ్ఞప్తి చేశారు. పురాతన రోజుల్లో మహాభారతంలో ద్రౌపతి వస్త్రాభరణం జరగడం అనేది సాంప్రదాయాలకు విరుద్ధం అని భావించే సాంప్రదాయాల నుండి పెరిగామని గుర్తు చేశారు. ఇంటి సోదరుడుగా, కొడుకుగా, తండ్రిగా ఈ అశ్లీల నాట్యాలు వద్దని చెబుతున్నానని ఆలోచించండని విజ్ఞప్తి చేశారు. చాలామంది దీనిని సంస్కృతిగా భావించేవారు ఉన్నప్పటికీ ఇది సంస్కృతి కాదని, యువత నవ సమాజపు నూతన నిర్మాణానికి అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రదేశాల్లో అశ్లీల దృశ్యాలు మహిళలు చేయడం, చేయించడం యాక్ట్-1986 క్రింద శిక్షార్హులని స్పష్టం చేశారు. కాబట్టి శుభకార్యాలు, పండుగలు, జాతరలో మహిళలతో డాన్సులు ప్రదర్శనలు నృత్యాలు చేయించవద్దని సీఐ హితవు పలికారు.

## గాజువాక తుంగ్లం వెళ్లే రోడ్డులో

# ఘోర రోడ్డు ప్రమాదం ..అన్నా చెల్లెలు మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని గురువారం ఉదయం గాజువాక తుంగ్లం వెళ్లే రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. ఈ విషాద ఘటనలో అన్నా చెల్లెలు మృతి చెందారు.. స్థానికుల సమాచారం మేరకు తుంగ్లం మార్గంలో అన్నా చెల్లెలు గొంప గీత (27) ,గొంప సతీష్ కు (30) స్కూటీ పక్కన నిల్చొని ఉండగా అటుగా వెళుతున్న భారీ టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా మలుపు తిప్పాడు. దీంతో వెనుక టైరు కింద ఆ ఇరువురు పడిపోవడంతో నుజ్జునుజ్జయ్యారు. ఆ ఇరువురు కొన ఊపిరితో ఉండగా స్థానికులు అంబులెన్స్ కి ఫోన్ చేసినా సకాలంలో స్పందించకపోవడంతో ప్రైవేట్ అంబులెన్ కి సమాచారాన్ని ఇచ్చి హుటాహుటిన స్థానిక హాస్పిటల్ కి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలుస్తుంది.. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పైసా వసూల్..!

- డ్రంకెన్ డ్రైవ్ లో ఖాకీల చేతివాటం..!
- అనధికారికంగా డబ్బులు వసూలు
- దృష్టిపెట్టని ఉన్నతాధికారులు
- పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి దృష్టి సారించాల్సిందే

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)


**డ్రంకెన్ డ్రైవ్ నేరం.. ప్రమాదకరం.. అయినప్పటికీ మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారా? అయితే జాగ్రత్త.. ఎప్పుడో కోర్టులో కట్టాల్సిన జరిమానా అప్పటికప్పుడే అనధికారికంగా చెల్లించి కేసు లేకుండా వెళ్లిపోవచ్చట..? ఇది కొందరు ఖాకీలు అనధికారికంగా చెబుతున్న మాటలు..! డ్రంక్ అండ్ డ్రైవ్ లో కొందరు పోలీసులు చేస్తున్న దందా ..! ఈ తరహా దందాలో ఇప్పటికే పలువురు ఖాకీలపై వేటుపడినప్పటికీ ఇంకా కొందరిలో మాత్రం మార్పు రాలేదు..**




మద్యం తాగి వాహనాలు నడపకుండా కట్టుదిట్టం చేయాల్సిన ట్రాఫిక్ పోలీసులు చేతివాట ప్రదర్శిస్తున్నారు . రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొంతమంది పోలీసులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకూ ముఖ్య ప్రాంతాల్లో పోలీసులు బ్రీత్ అనలైజర్లతో తనిఖీలు చేస్తున్నారు. ఆ సమయంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వారి నుంచి కొందరు పోలీసులు డబ్బులు తీసుకుని కోర్టులో ప్రవేశపెట్టకుండా తప్పించేస్తున్నారనే విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి..దీనిపై ఎవరో ఫిర్యాదు చేస్తేనేగానీ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడం లేదు.. విశాఖ నగర పోలీస్ కమిషనర్ గా శంఖబ్రత బాగ్చి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ తరహా దందాకు పాల్పడిన పలువురు ఖాకీలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడం తెలిసిందే.. అయినప్పటికీ ఆ తరహా దందాలకు పాల్పడే కొంతమంది పోలీసులలో మాత్రం మార్పు రాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.. మద్యం సేవించి వాహనాలు నడపడాన్ని నియంత్రించేందుకు ఎక్కడికక్కడ బ్రీత్ అనలైజర్లతో తనిఖీలు చేసి మద్యం సేవించినట్టు తేలితే వారిపై కేసు నమోదుచేసి వాహనం సీజ్ చేయాలి. ఆ తర్వాత కోర్టులో హాజరు పరిచాలి..కానీ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన చాలామంది నుండి కొందరు పోలీసులు జేబులు నింపుకుంటున్నట్టు సంబంధిత శాఖలోనే ప్రచారం జరుగుతుంది..పట్టుబడిన వ్యక్తులను కోర్టు పేరు చెప్పి... మరింత ఆందోళనకు గురిచేసి భారీగా డబ్బులు గుంజేసి విడిచిపెట్టేస్తున్నారనే విమర్శలు కోకొల్లలు. ఒకవేళ కేసు నమోదుచేయక తప్పని పరిస్థితి ఏర్పడితే మాత్రం ఎంతో కొంత జరిమానా అధికారికంగా కట్టినట్టు చూపించి, వారిని కోర్టుకు తరలించకుండా తప్పించేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. చాలాచోట్ల సిబ్బంది ఇదే ధోరణి అవలంబిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఈ తరహా దందాలకు పాల్పడే సిబ్బందికి రైటర్, అధికారుల సహకారం ఉండడంతో గుట్టుచప్పుడు కాకుండానే వసూళ్లపర్వం సాగిపోతోందనీ చెప్పుకుంటున్నారు.. గతంలో ఇలాంటి ఉదంతాలు పలు పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి రావడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో అనధికార వసూళ్లు కొనసాగు తున్నప్పటికీ ఉన్నతాధికారులు సీరియస్‌గా దృష్టిసారించడం లేదనే విమర్శలు ఉండనే ఉన్నాయి.. ఎవరైనా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటున్నారే తప్పితే, ప్రత్యేకంగా సిబ్బంది పనితీరుపై నిఘా పెట్టక పోవడంతో



అందరు పోలీసులు జేబులు నింపుకుంటున్నారు..పీఎంపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లా కాలేజీ, పనోరమ హిల్స్ కు వెళ్లే మార్గంలో అలాగే మారికవలస జంక్షన్ లో ఇదే తరహా దందా జరుగుతున్నట్లు తెలుస్తుంది.. డ్రంక్ అండ్ డ్రైవ్ సమయంలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో కొందరిపై కేసులు నమోదు చేయకుండా రూ.5 వేలు నుండి రూ.10 వేలు వరకు కొందరు సిబ్బంది అనధికారికంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి..మద్యం సేవించి వాహనాలు నడపడాన్ని నియంత్రించేందుకు ఎక్కడికక్కడ బ్రీత్ అనలైజర్లతో తనిఖీలు చేస్తున్నారు. వాహనం నడిపే వ్యక్తి బ్రీత్ అనలైజర్‌లోకి గాలి ఊదినప్పుడు మద్యం సేవించినట్టు తేలితే వారిపై కేసు నమోదుచేసి వాహనం సీజ్ చేయాలి. అలా పట్టుబడిన వ్యక్తి మరుసటిరోజు ఉదయం పోలీస్ స్టేషన్‌కు వెళితే అతని వద్ద నుంచి ఫోన్ నంబర్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు తీసుకుని వాహనాన్ని ఇచ్చేస్తారు. కోర్టుకు హాజరవ్వాల్సి వచ్చినప్పుడు ముందుగానే ఫోన్ ద్వారా సమాచారం ఇస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వారికి న్యాయమూర్తి జరిమానా లేదంటే జరిమానాతోపాటు జైలుశిక్ష కూడా విధిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే చాలామంది కేసు లేకుండా చూడాలంటూ పోలీసులను ప్రాధేయపడుతుంటారు. అవసరమైతే జరిమానా అక్కడే విధించేస్తే...చెల్లించి వెళ్లిపోతామని వేడుకుంటారు. కేసు నమోదుచేస్తే స్టేషన్ చుట్టూ, కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుందని, భవిష్యత్తు ఏదైనా సమస్య రావచ్చుననే భావనతో ఎంతో కొంత అక్కడే చెల్లించేందుకు సిద్ధపడుతుంటారు. ఇలాంటి వారి బలహీనతను అవకాశంగా తీసుకుని కొంత మంది పోలీసులు జేబులు నింపుకుంటున్నట్టు తెలుస్తుంది..పట్టుబడిన వ్యక్తులను కోర్టు పేరు చెప్పి, మరింత ఆందోళనకు గురిచేసి భారీగా డబ్బులు గుంజేసి విడిచిపెట్టేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..ఈ నేపద్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరుగుతున్న తీరుతెన్నులతోపాటు సంబంధిత సిబ్బందిపైనా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రత్యేక నిఘా పెట్టి ఈ తరహా దందాలతో పాల్పడిన వారిని తెంచి చర్యలు చేపట్టాలని అభిప్రాయాలు అవుతున్నాయి..పోలీసుల శాఖ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చేలా జరుగుతున్న ఈ తరహా దందా వలన నిజాయితీగా పనిచేసే పలువురు పోలీసు సిబ్బంది, అధికారులపై కూడా ముచ్చపడే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..







## ప్రపంచానికి భారతదేశం యోగాని బహుమతిగా ఇచ్చింది..

శారీరక, మానసిక ఆరోగ్యం అందించే యోగ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతుంది. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.

యోగేంద్ర కార్యక్రమంలో పాల్గొన్న హెూంమంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి...

6 లో..

# ఫార్మా సెజ్‌లో.. మరో ప్రమాదం

### విషవాయువు లీక్ ఇద్దరు కార్మికుల మృతి






(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో ఉన్న జేఎన్ ఫార్మా సిటీలో విషాదం చోటు చేసుకుంది. బుధవారం అర్ధరాత్రి సాయిశ్రేయాస్ (ఎస్.ఎస్) ఫార్మా కంపెనీలో ఘోర ప్రమాదం సంభవించింది. కంపెనీలోని రసాయన వ్యర్థాల ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద ఈ ఘటన జరిగింది. అందిన సమాచారం ప్రకారం, ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద నిల్వ చేసిన కెమికల్స్ లెవెల్స్ చెక్ చేయడానికి ముగ్గురు కార్మికులు వెళ్లారు. ఈ సమయంలో మ్యాన్హాల్ను ఓపెన్ చేయడంతో ప్రమాదవశాత్తూ తీవ్ర విషపూరిత వాయువులు బయటకు విడుదలయ్యాయి. దీనివల్ల అక్కడి పని చేస్తున్న ముగ్గురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ విషవాయువులను పీల్చిన ముగ్గురిలో ఇద్దరు చికిత్స పొందుతున్న సమయంలో కోలుకోలేక మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషయంగా ఉంది. మృతి చెందిన తెలంగాణకు చెందిన సేఫ్టీ మేనేజర్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ , అనకాపల్లి మునగపాక కు చెందిన సేఫ్టీ ఆఫీసర్గా పనిచేస్తున్న సరగడం కుమార్ లుగా గుర్తించారు. మరో కార్మికుడు ఒడిశా కు చెందిన హెల్పర్ గా పనిచేస్తున్న బైడూ భైసాల్ పరిస్థితి విషయమించడంతో ఆయనను చికిత్స నిమిత్తం విశాఖపట్నం షీలానగర్లోని ఆసుపత్రికి తరలించారు. పరవాడ సీఐ మల్లికార్జునరావు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుల దేహాలను విశాఖ కేజీహెచ్ మార్చురీకి తరలించారు. పరిశ్రమ భద్రతా ప్రమాణాలపై ఇప్పటికే అనేక సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఈ ఘటన మరింత చర్చకు దారితీస్తోంది. ఈ ప్రమాదం ప్రధాన పరిశ్రమలో కాకుండా ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద జరిగిందని అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే కెమికల్ హ్యాండ్లింగ్, సేఫ్టీ ప్రోటోకాల్లపై పరిశ్రమ యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటికే స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఎన్డీఏ ప్రభుత్వ విజయోత్సవం

### విశాఖలో ఘనంగా నిర్వహించిన "ఏడాది పండుగ" పాల్గొన్న విశాఖ ఎంపీ శ్రీభరత్






విశాఖపట్నం , జూన్ 12 ప్రభాతవార్త

ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, సంక్షేమం, అభివృద్ధి, ప్రజల మేలు అనే ధ్యేయంతో ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖపట్నంలో ఘనంగా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ తూర్పు నియోజకవర్గంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ , తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తో కలిసి పాల్గొన్నారు. అనంతరం

తరువాయి 6లో..



## నేడు సీఎం చంద్రబాబు విశాఖ టూర్ రద్దు...

### అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనతో కార్యక్రమాలు రద్దుకు నిర్ణయం.

విశాఖపట్నం, జూన్ 12 ప్రభాతవార్త

విశాఖలో నిర్వహిస్తున్న న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ రీజనల్ వర్క్ షాప్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనాల్సి ఉంది. అయితే అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో విశాఖ కార్యక్రమం రద్దు అయింది. అలాగే ప్రమాదం కారణంగా నేటి కి వాయిదా పడిన 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం కూడా రద్దు అయింది.



## కాలభైరవ స్వామి ఆలయ ప్రవేశద్వారానికి అడ్డుగా వేసిన బారికేడ్లను తక్షణమే తొలగించాలి

6 లో..

బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు





## పల్లాను పరామర్శించిన గుడివాడ

విశాఖపట్నం, జూన్ 12 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే , కార్మిక నాయకుడు పల్లా సింహాచలం మృతి అతని కుమారుడు పల్ల శ్రీనివాస్ కు గుడివాడ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పల్లా సింహాచలం తో గుడివాడ అమర్నాథ్ కు ఉన్న సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ అమర్నాథ్ తో పాటు మరి కొంతమంది వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర గజదొంగ అరెస్టు

- పరారీలో మరో ఇద్దరు
- నేరస్తుడిపై ఆరు రాష్ట్రాల్లో 200 కేసులు
- విశాఖలో మూడు దొంగతనాలకు పాల్పడిన వైనం
- 300 గ్రాముల బంగారం, 10.5 కేజీల వెండి, ఇతర వస్తువులు స్వాధీనం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీపీ శంఖబత్ర బాగ్చి




ఆరు రాష్ట్రాల్లో అవలీలగా 300 చోరీలు చేసి అంతర్ రాష్ట్ర గజదొంగగా పేరుగాంచాడు..అన్నిటికన్నా గ్యాంగ్ స్టర్ చోటా రాజన్ ఇంటిలోనే రూ.10 కోట్లు విలువైన బంగారం, వజ్రాలు దొంగతనం చేశాడు.. అలాంటి నేరస్తుడు చూపు విశాఖ పై పడింది.. అంతే చేతివాటం ప్రదర్శించి పాండురంగపురం, వాల్తేరు అప్ లాండ్స్ లో దొంగతనాలు చేశాడు కానీ మన పోలీసుల నుండి తప్పించుకోలేకపోయాడు.. ఎంతో

చాకచక్యంగా అంతర్రాష్ట్ర గజదొంగ మహమ్మద్ సలీం ఖురేషి ను విశాఖ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కరుడుగట్టిన అంతర్రాష్ట్ర గజదొంగను విశాఖ నగర క్రైమ్ పోలీసులు ఎంతోచాకచక్యంగా అరెస్టు చేశారు... ఈ మేరకు గురువారం మధ్యాహ్నం పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ మందిరంలో

తరువాయి 6లో..

## పాఠశాలలు పునః ప్రారంభం



విశాఖపట్నం, జూన్ 12 ప్రభాతవార్త

విద్యార్థుల సందడితో పాఠశాలలో కళకళలాడుతున్నాయి. వేసవి సెలవులు ముగిసిన తర్వాత గురువారం నుండి పాఠశాలను పున ప్రారంభం కావడంతో కొత్త తరగతి గదులకు వెళ్లేందుకు విద్యార్థులు ఆనంద తో సందడి చేశారు.

## వేతనాలు పెంచాలని జీవీఎంసీ ఔట్సోర్సింగ్ డ్రైవర్లు మేయర్‌కు వినతి



**విశాఖపట్నం, జూన్-12 ప్రభాతవార్త**

వేతనాలు పెంచాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అవుట్సోర్సింగ్ డ్రైవర్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్ లో అందించారు. జీవీఎంసీలో ఎన్నో సంవత్సరాలుగా ఇంజనీరింగ్ విభాగం మరియు ఇతర ఉన్నతాధికారుల వద్ద ఉదయం నుండి రాత్రి వరకు విధులు సక్రమంగా నిర్వహిస్తూ, ఏ అధికారికి ఎటువంటి ఆటంకం కలగకుండా పనిచేస్తున్న మాకు ఎటువంటి గుర్తింపు లేదని, జీవీఎంసీ పబ్లిక్ హెల్త్ డ్రైవర్లు, వర్కర్లకు వేతనాలు పెరిగాయని, వారి వేతనాలతో పాటు ఇంజినీరింగు విభాగం అవుట్ సోర్సింగ్ డ్రైవర్లులకు విధులు నిర్వహిస్తున్న మాకు కూడా సమాన వేతనం రూ.24,500 పెంచేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం డ్రైవర్లు వినతి పత్రంలో పేర్కొని మేయరుకు అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఔట్సోర్సింగ్ లోని ఇంజనీరింగ్ విభాగం డ్రైవర్లు గా విధులు నిర్వహిస్తున్న వారి విన్నపాన్ని పరిశీలించి తగిన న్యాయం జరిగేలా చర్యలు చేపడతానని మేయర్ వారికి తెలిపారు.

## ఆంధ్ర రాష్ట్ర కూటమి సుపరిపాలనకు ఏడాది పూర్తి

**ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర పాలన - అదే స్ఫూర్తితో విశాఖ నగర అభివృద్ధి**

**నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం జూన్ 12 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది కాలం పూర్తి అయిందని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర పరిపాలన చేస్తుందని , అదే స్ఫూర్తితో విశాఖ నగర అభివృద్ధి జరుగుతున్నదని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు.గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా బిజెపి,జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్లు, పలువురు కార్పొరే టర్ల తో కలసి కేక్ ను కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం లోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్ర రాష్ట్ర కూటమి సుపరిపాలన కు ఏడాది పూర్తయిందని ,అందుకు రాష్ట్ర ప్రజలు ఓట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన సందర్భంగా ఎంతో సంతోషంగా వేడుకలు జరుపుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే వృద్ధులకు 4000 దివ్యాంగులకు 6000 రూపాయలు పింఛన్లను పెంచారని, గత ప్రభుత్వంలో మూసేసిన అన్న క్యాంటీన్లను ను తెరిచి ఎంతో మంది పేద ప్రజలకు 5 రూపాయలకే కడుపునిండా ఆహారాన్ని పెడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కొల్లగొట్టినప్పటికీ అన్ని సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తుందని తెలిపారు. అందులో భాగంగా నేడు తల్లికి వందనం ప్రారంభించారని, ఇప్పటికే దీపం పథకం అమల్లోకి తీసుకొచ్చారని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధిత కాలంలో నిరుద్యోగ భృతి కు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ విశాఖను ఆర్థిక రాజధానిగా నెలకొల్పేందుకు అనేక ఐటీ పరిశ్రమలు ఈ రాష్ట్రానికి తీసుకు వస్తున్నారని, వైయస్సార్సీపి నాయకులు రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని దుష్ట ప్రచారం చేస్తున్నారని అది రెడ్ బుక్కు కాదని ప్రజా పాలన బుక్ అని తెలుసుకోవాలన్నారు. అదే స్ఫూర్తితో విశాఖ నగర అభివృద్ధి దిశగా మేయర్ గా నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నానని, అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రజలకు కల్పించడానికి ప్రణాళికలు చేపడుతున్నానని, ప్రజా సంక్షేమమే దిశగా జీవీఎంసీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని, విశాఖ నగరంలో ప్రజాప్రతినిధులు, వార్డు కార్పొరేటర్లు సహకారంతో విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు చేపడుతున్నామని మేయర్ ఈ సందర్భంగా తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి యోగాను పరిచయం చేసి 10 సంవత్సరాల పూర్తయి 11వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా కార్యక్రమాలను 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం అయిన జూన్ 21న నిర్వహించి గిన్నిస్ బుక్ రికార్డు తోపాటు చరిత్రను ఈ విశాఖ నగరం సృష్టిస్తుందన్నారు. అందుకు విశాఖ నగర ప్రజలందరూ యోగాంధ్ర 2025 కార్యక్రమాలు పాల్గొని యోగా దినోత్సవం జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి, బిజెపి పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత, పలువురు కూటమి కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత నేరస్తులు అరెస్టు

**ఇద్దరిపై దాడి చేసి దోపిడీకి పాల్పడిన నేరస్తులు**

**రంగంలో దిగిన పెందుర్తి క్రైమ్ పోలీసులు**

**రిమాండ్‌కి నిందితులు**



**( విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**

ఇద్దరు వ్యక్తులపై దాడి చేసి దోపిడీకి పాల్పడిన పాత నేరస్తులను పెందుర్తి క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..ఈనెల 10వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో బాపూజీ నగర్, 104 ఏరియా వాలీబాల్ గ్రౌండ్లో ఎం. చిట్టి పడాల్ అతని స్నేహితుడు రాయిన అనిల్ కుమార్ అనే స్నేహితుడు ఇద్దరు వాలీబాల్ గ్రౌండ్లో కూర్చొని మాట్లాడుతున్నారు.. ఆ సమయంలో పాత నేరస్తులు సంపత్ రావు సురేష్ (25), గుమ్మడి కార్తీక్(30) లు వారి వద్దకు వచ్చారు. రుబాబుగా మాట్లాడి బెదిరించి వారిని వారిపై దాడి చేసి సిల్వర్ చైన్, సిల్వర్ బ్రాస్లెట్ ను లాక్కొని పరారయ్యారు.. దీంతో బాధితులు ఏర్పోర్ట్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఈ మేరకు ఎస్సై సుదర్శన్ రావు వెంటనే సంఘటన స్థలం కు చేరుకొని వివరాలు తెలుసుకొని బాధ్యులపై కేసు నమోదు చేశారు. అనంతరం నిందితులను అదుపులోని తీసుకొని రిమాండ్ కు తరలించారు. నేరస్తులు తరచుగా ఇలాంటి తరహా నేరాలకు పాల్పడుతున్నట్టు ఎస్సై సుదర్శన్ రావు తెలిపారు.. నిందితులలో సంపత్ రావు సురేష్ పై గతంలో ఒక మర్డర్ కేసు, కొట్లాట కేసులు ఉందనీ అతనిపై ఏర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ కూడా ఉందని తెలిపారు.అలాగే మరో నేరస్థుడు గుమ్మడి కార్తీక్ పై కూడా పెందుర్తి పిఎస్ లో రెండు గంజాయి కేసులు అలాగే ఎయిర్పోర్ట్ పిఎస్ లో చైన్స్ మ్యాచింగ్ లతో పాటుగా ఇతర కేసులు ఉన్నాయని, ఎయిర్పోర్టు క్రైమ్ పిఎస్ లో సస్పెక్ట్ షిటు కూడా ఉందని మీడియాకు తెలిపారు..

## ఘనంగా ముగిసిన శ్రీ విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు



**విశాఖపట్నం,జూన్ 12. ప్రభాతవార్త**

జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల ఆరవ తేదీ నుండి 12వరకు జరిగిన శ్రీ విశ్వేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాలు గురువారంతో ముగిసినట్లు మేనేజర్ అడపా దేముళ్ల తెలిపారు.ఈ సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దేవదాయ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు కీర్తి శ్రీనివాసరావు, బొంగరాల మురళీమోహన్రావు మరియు దేవస్థానం ప్రధాన అర్చకులు బాదంపూడి విశ్వేశ్వర శర్మలు భక్తులకు స్వయంగా వడ్డించారు. గురువారం నిర్వహించిన పుష్పాంజలి సేవతో ఉత్సవాలు ముగిశాయి.

## వైభవంగా జగన్నాథుని జ్యేష్ఠాభిషేకం

**విశాఖపట్నం,జూన్ 12. ప్రభాతవార్త**



విశాఖపట్నం టౌన్ కొత్త రోడ్లో వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామివారి దేవస్థానంలో శ్రీ జగన్నాథ స్వామికి జ్యేష్ఠాభిషేకం వైభవంగా జరిగింది. జ్యేష్ఠాభిషేకం అనంతరం రెండు వారాల పాటు స్వామి వారిని ఉక్కులో పెట్టి మళ్లీ ఈ నెల 26న ఉదయం నేత్రోత్సవం కార్యక్రమంతో స్వామి వారి పునః దర్శనాలు మొదలవుతాయి. అభిషేకానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారని ఆలయ కార్య నిర్వహ ణాధికారి టి. రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

### జీవీఎంసీ 68వ వార్డు సమస్యలు పరిష్కరించాలంటూ

# మేయర్ పీలాకు వినతి



**గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త:**

జీవీఎంసీ 68వ వార్డ్ లోని ప్రజా సమస్యలను,పెండింగ్ పనులకు పూర్తి కి కృషి చేయాలని వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్, వైయస్సార్ సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ నగరమేయర్పీలాశ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. గురువారం జీవీఎంసీలోని మేయర్ కార్యాలయంలో మేయర్ను కలిసి, వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చిస్తూ, పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయించాల్సిందిగా కోరామని, పరిస్కారానికి కృషి చేస్తామని మేయర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ తెలిపారు.

## పద్మశాలీల సామాజిక వర్గానికి అన్నిరంగాలలో ప్రాధాన్యత కల్పించాలి

**గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త:**



పద్మ శాలీల సామాజిక వర్గానికి రాజకీయ, ఆర్థిక,విద్యా,వైద్య ఉపాధి రంగాలలో తగినప్రాధాన్యత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం కన్వీనర్ పప్పు రాజారావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. నగరంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పద్మశాలిల కుల జనగణన సర్వే నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ లో పద్మశాలీ కుల ప్రముఖులు ఒక సర్వే చేయడనికి, ఆ సర్వే ఆంధ్రప్రదేశ్ తో పాటు ఆల్ ఇండియా ప్రపంచవ్యాప్తముగా పద్మశాలి గ్లోబల్ యాప్ రిజిస్ట్రేషన్ చేయడమైనదని తెలిపారు. మొదటిగా ఉత్తరాంధ్ర జిల్లాలలో విశాఖపట్నం నుండి సర్వే ప్రారంభించటానికి పద్మశాలిల భవనం శంకరమఠం ఎదురుగా ఈ నెల 15వ తేదీ ఆదివారం ఉదయం ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతముగా పద్మశాలీలుగా సంఖ్యా బలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసే విదముగా తద్వార అన్ని రంగాలలో ఎదగడానికి అవకాశము ఉంటుందని అన్నారు. ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మంచి సలహాలు,సూచనలను ఇవ్వాలని సామాజికవర్గంలోని పెద్దలను కోరారు. ఈ కార్యక్రమములో పద్మశాలి కుల పెద్దలు రాపర్తి సుబ్బారావు, చిక్కా సత్యనారాయణ, కొలిపాక అప్పారావు, తెడ్లపు సతీష్, కొల్లి కుంచారావు తదితరులు పాల్గొన్నారు.

## మునివానిపాలెంలో శిథిలావస్థకు చేరుకున్న మంచినీటి ట్యాంకు, సామాజిక వేదిక





**పద్మనాభం, జూన్ 12,ప్రభాతవార్త :**



మండలంలో మునివానిపాలెం గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి ట్యంకు, సామాజిక వేదిక శిధిలావస్థకు చేరుకున్నాయి. దీంతో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మంచినీటి ట్యాంకు గది శ్లాబు పెచ్చులూడిపోయాయి. ఇదే గదిలో ఉన్న మోటారు వేయడానికి గదిలోపలకి వెళ్లలేకపోతున్నారు. అలాగే ఈ ట్యాంకు మెట్లుకు సంబందించి స్థంబం కూలడానికి సిద్దంగా ఉంది. అలాగే ఈ ట్యాంకు దగ్గరే ఉన్న సామాజిక వేదిక కూడా శిధిలావస్థకు చేరుకుంది. దీనికి ఉన్న నాలుగు స్థంబాలకు కిందబాగంన పెచ్చులూడి ఇనుప ఊచలు బయటికి కనిపిస్తున్నాయి. అయితే వీటి వద్ద ఉన్న మంచినీటి కుళాయి ఉండడం వల్ల తరచుగా గ్రామ ప్రజలు ఇక్కడే ఉంటారు. దీంతో గ్రామ ప్రజలు భయంతో వణుకుపోతున్నారు. ఇప్పటకైనా పాలకులు స్పందించి మంచినీటి ట్యంకుకి మరమ్మత్తులు చేసి, సామాజిక వేదికను అనుకోని ప్రమాదం జరగక ముందే కూల్చివేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## గాజువాక టీడీపీ కార్యాలయంలో కూటమి శ్రేణులు సంబరాలు

**గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో సుపరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా విశాఖ జిల్లా,పాత గాజువాక తెదేపా కార్యాలయంలో గురువారం కూటమి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జరిగిన కార్యక్రమంలో పాలనపై ముద్రించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రానికి రెండు కళ్ళులాంటివారని నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే నేతలు అని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్,బొండా జగన్,రాజాన రామారావు,రౌతు శ్రీనివాస్ ,ఇల్లపు లక్ష్మీ ప్రసాద్, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డులో ఏడాది పాలనపై కూటమి నేతలు సంబరాలు



**ఆరిలోవ, జూన్ 12, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక పదో వార్డ్ లో ఉన్న పార్టీ కార్యాలయంలో వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి, జనసేన , బిజెపి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రజా శ్రేయస్సు కోరి బడుగు వర్గాలకు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు తో పాటు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మనాభంలో యోగా శిక్షణా కేంద్రం ప్రారంభం





**పద్మనాభం, జూన్ 12, ప్రభాతవార్త**

మండలం కేంద్రంలో ఉన్న ఆధ్యాత్మిక కేంద్రం కుంతీమాధవస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణా కేంద్రంను గురువారం మండల బి జె పి అధ్యక్షురాలు తమటపు నాగమణి ప్రారంభించారు. ఆమె ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో శ్రీహరి 21రకాల యోగాలను చెప్పారు. ఈ యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈనెల 20 వతేదీ వరకు ఈ శిక్షణ ప్రతిరోజు సాయంత్రం నాలుగు నుండి ఐదు వరకు జరగనున్న ఈ యోగా శిక్షణకి ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, మహేష్, పాల్గొన్నారు.

## జీతాలు పెంచాలని విమ్స్ వైద్యులు మౌన నిరసన




**ఆరిలోవ , జూన్ 12 , ప్రభాతవార్త**

విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ (విమ్స్) లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న వైద్యులకు జీతాలు పెంచడం లేదని , ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జీతం పెంచాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విమ్స్ ఆసుపత్రిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు తమ మౌన నిరసన తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధుల్లో చేరి మూడేళ్లు దాటిన 92,000 జీతానికే విధులు నిర్వహిస్తున్నామని కాంట్రాక్టర్ పద్ధతిలో ఆంధ్ర ప్రదేశ్లో పలాస కిడ్నీ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు దాదాపు లక్ష 60,000 ఇస్తున్నారని అదే క్యాడర్ కు చెందిన తమకు మాత్రం 92000 ప్రభుత్వం ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇక పీజీ స్టూడెంట్స్ టైఫండ్ మాకంటే ఎక్కువ వస్తుందన్నారు. మూడేళ్లు దాటినప్పటికీ రెన్యువల్ చేయలేదని భవి ష్యత్తులో పెంచిన జీతాలతో కాంట్రాక్టు రెన్యూ చేయాలని విమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోరారు. అయితే కేవలం ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు మాత్రమే రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేస్తున్నామని 11 గంటలకు యధావిధిగా విధులు నిర్వ హిస్తామని తెలియజేశారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు . మా ఆవేదనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైద్యశాఖ మంత్రులు అర్థం చేసుకొని తమకు న్యాయం చేస్తారని ప్రభుత్వాన్ని కోరి నట్లు విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు తెలిపారు.



## గుజరాత్ విమాన ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరం

**మృతుల కుటుంబాలను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుంది. - బిజెపి బీసీ నేత మూల వెంకట్రావు.**

**మాధవధార జూన్ 12, ప్రభాతవార్త**

గుజరాత్ లో గురువారం మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదం ఘటన అత్యంత దురదృష్టకరమని బిజెపి బీసీ నేత మూల వెంకటరావు ఆవేదన వెలిబుచ్చారు. అహ్మదాబాద్ నుండి బయలుదేరిన నిమిషాల్లోనే విమానం ప్రమాదానికి గురి కావడం అందులో 241 మంది ప్రయాణికులు మృత్యువాత పడటం విచారకరమని పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానం బీజే మెడికల్ కాలేజీ పై పడి మరో 20 మంది విద్యార్థులు దుర్మరణం చెందారని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని మృత్యువాత పడటం బాధాకరమని మూల వెంకటరావు తెలిపారు. మృతుల కుటుంబాకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే విమానయాన సంస్థ టాటా సన్స్ మృతులకు భారీ నష్టపరిహారం ప్రకటించిందని అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఆదుకుంటుందని వెల్లడించారు ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించిందని త్వరలోనే వివరాలు తెలుస్తాయని తెలిపారు. అత్యంత దురదృష్టకరమైన గుజరాత్ విమాన ప్రమాద ఘటన భారతీయులను కలచివేసిందని ప్రతి ఒక్కరూ బాధితులకు సానుభూతి తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారని తెలియజేశారు.

# కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, పుస్తకాల యూనిఫాం విక్రయిలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్



ఎలమంచిలి, జులై 12, ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాలో విద్యా సంస్థలు చైతన్య, నారాయణ, భాష్యం స్కూల్ అక్రమ ఫీజులపై విద్యకు చట్టం ఉల్లంఘిస్తూ పుస్తకాలు యూనిఫామ్ అమ్ముతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆఫీసులో జి.పార్వతి సూపరిడెంట్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.బాలాజీ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా విద్యకు చట్టాన్ని ఉల్లంఘించి పుస్తకాలు, యూనిఫామ్స్ విక్రయిస్తున్నారు ఇది అత్యంత దుర్మార్గంపూ చర్యని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ స్పందించి కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అన్నదాత సుఖీభవ

## బయోమెట్రిక్ విధానం తప్పనిసరి : వ్యవసాయ అధికారి మోహన్ రావు



ఎలమంచిలి, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని అన్నదాత సుఖీభవ రైతుల జాబితా ప్రతి రైతు సేవ కేంద్రము లో అంతర్జాలంలో ఉంది అని అర్హులు కలిగిన రైతులు వ్యవసాయ సహాయకులు ద్వారా రైతు సేవా కేంద్రములో బయోమెట్రిక్ వేసుకొని స్కీమ్‌కి లబ్ది పొందాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు తెలిపారు. గురువారం రామారాయుడుపాలెం గ్రామంలో యాప్ యొక్క పురోగతిని పరిశీలించడం మీదట మొత్తం మీద మండలంలో 8124 మందికి బయోమెట్రిక్ వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబురావు, మార్నేశవ రావు, మురళి వ్యవసాయ సహాయకులు అరుణ,స్వాతి మరియు రైతులు పాల్గొన్నారు.

# తుమ్మపాలలో సామూహిక అక్షరాభ్యాసం



అనకాపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని తుమ్మపాల అంగ న్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల టీడీపీ అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసి నాయుడు (బాబీ) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పంచాయతీలోని 5వ నంబరు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన లిఅంగన్వాడీ పిలుస్తోంది-సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు తల్లిదండ్రులతో కలిసి అక్షరాభ్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మండలంలోని అంగన్వాడీ, పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఏడాది కాలంలో అనేక సంక్షేమ, అభివృధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. పిల్లలకు తన సొంత నిధులతో పలకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో ఏడాది పాలన సంబరాలు



అనకాపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ పాలన ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరిపారు. కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 70/శాతం హామీలు అమలు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి సంక్షేమం తో దూసుకుపోతుందని బుద్ద నాగ జగదీష్ వారికి అభినందనలు తెలియజేశారు. ఈరోజు ఉదయం పార్లమెంట్ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు సమక్షంలో ముందుగా బాణాసంచా పేల్చి ఆనందోత్సవంలో చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేసి అనంతరం కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ఏడాది పాలన లో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆనందం వ్యక్తపరిచి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారని నాగ జగదీష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సత్యనారాయణ, బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, మల్ల గణేష్, పొలిమేర నాయుడు, కొణతాల రమణబాబు, గుడాల సత్యనారాయణ, కాండ్రేగుల రవీంద్ర, పివి రమణ, యలమంచిలి బంగారు రాజు, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, వేగి వెంకటరావు, రేబాక లోవ, బుద్ధ శ్రీను, బుద్ధ భువనేశ్వర్రావ్, బొడ్డేడ నూకరాజు, సాలాపు నాయుడు, పెంటకోట శివరాం, బర్నికాన శ్రీనివాసరావు, రామోజు శ్యాంసుందర్ పిల్లా తారకేశ్వరరావు రాము కొణతాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంపత్ వినాయక ఆలయ వార్షికోత్సవం.. తరలివచ్చిన భక్తులు







నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెంకట నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ సంపత్ వినాయక ఆలయ సప్తమ వార్షికోత్సవ గురువారం భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి వేద పండితులు పండు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా, గణపతి హెూమం నిర్వహించి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికిపట్టణ పరిసర ప్రాంతాల్లో నుండి భారీ ఎత్తున మహిళలు హాజరై దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్ర మంలో వీసం రామకృష్ణ కుమారులు సురేష్, మణికంఠ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త నవర నూకరాజు శర్మను గ్రామ పెద్దలు వీసం రామకృష్ణ, నానాజీ ,రాజు లతోపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# ప్రారంభమైన పాఠశాలలు.. ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన విద్యార్థులు.!






నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని 2025 -26 విద్యా సంవత్సరం ప్రారంభంలో భాగంగా అన్ని పాఠశాలలో గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఓపక్క బదిలీలు పూర్తిచేసుకుని నూతనంగా ఆయా ఉన్నత, ఎలిమెంటరీ పాఠశాలలకు వచ్చిన ఉపాధ్యాయులకు ఆ పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు స్వాగతం పలికారు. మండల విద్యాశాఖ అధికారి నరేష్ ఆధ్వర్యంలో గురువారం 50 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. వారికి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, నిఘంటువులు, ప్రతి పాఠశాలలోనూ ఆయా ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. మొదటి రోజే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సన్నోబియ్యంతో వంటలను ప్రారంభించారు. బ్యాగులు ఏకరూప దుస్తులు ఇంకా రావాల్సి ఉంది. వచ్చిన వెంటనే వాటిని కూడా పిల్లలకి ఇవ్వబడతాయి ఎంఈఓ నరేష్ తెలిపారు. చాలా పాఠశాలలో పిల్లలకు స్వాగతం పలుకుతూ విద్యార్థులను కొత్త విద్యా సంవత్సరానికి ఆహ్వానించడం వేంపాడు పాఠశాలతో పాటు పెద్ద బోదిగల్లం పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ఆశ్చర్యాన్ని గురయ్యారు.

విద్యార్థులు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనము వేడిగా తయారుచేసి వడ్డించడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. వేంపాడు ఉన్నత పాఠశాలలో స్కూల్ కమిటీ ఛైర్మన్ బాబురావుతోపాటు ఉప సర్పంచ్ ఐనంపూడి అప్పలరాజు, గ్రామ శాఖ టిడిపి అధ్యక్షులు కల్లేపల్లి వెంకటపతి రాజు, పళ్ళ రాంబాబుల చేతుల మీదుగా అందజేశారు.

# వేంపాడులో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు ప్రమాణస్వీకారం చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం కార్మికులకు వేంపాడు గ్రామ తెలుగుదేశంపార్టీ, కూటమి నాయకులు అయనంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, కళ్లేపల్లి వెంకటపతి రాజు, అయనంపూడి రవి రాజు, పల్లా నాగరాజు, దేనుముకొండ సూరిబాబు, దారబలా బుజ్జి, కమిడి బాబురావు, కంద్రకోట చిన్ని, కామిడి వెంకటరమణ, సబ్బు అప్పారావు, కర్రీ దుర్గాప్రసాద్, ఈసారపు రమణ, దొంగల చిన్న, కోన సాయి, చందక తాతబాబు లా చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు.

# అంగన్వాడి కేంద్రాల్లో అక్షరాభ్యాస కార్యక్రమం.!




నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని చందనాడ, బుచ్చిరాజుపేట, రాజయ్యపేట, బోయపాడు అంగన్వాడి కేంద్రాల్లో గురువారం ఆయా అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీను తో పాటు ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బి .వరలక్ష్మి ,రవణమ్మ తదితరులు ఉన్నారు.



రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఎస్.రాయవరం మండలం గోకుల పాడులో జరిగిన ఏరువాక కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఉమా ప్రసాదును అభినందించిన దృశ్యం (నక్కపల్లి- ప్రభాతవార్త)

# పాఠ్యపుస్తకాలు పంపిణీ





నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆయా అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమంతో పాటు ఎంపిటిసి మెరుగు నాగేశ్వరరావు చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# సంపతి వినాయకుని దర్శించుకున్న 'నానాజీ'



నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

సంపత్ వినాయక వారిస్ కోసం సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,దేవి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితోపాటు పలువురు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన




పాడేరు,జూన్12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో పాడేరు కాఫీ హౌస్ లో శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆ శాఖ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని డిఆర్ఓ పద్మలత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా సందర్శించి రక్తదాతలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ నరసింహులు, డాక్టర్ షేక్ ఎండి షరీఫ్ చొరవతో ఈ కార్యక్రమం నిర్వహించడం ప్రాణాపాయంలో ఉన్నవారికి ప్రాణం దాతలు కావడమేనని ఆయన ప్రశంసించారు. జిల్లాలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విస్తృత సేవలు అందిస్తుందని రక్తపు నిలువలు పెంచేందుకు విశేష కృషి చేస్తుందని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో రెడ్ క్రాస్ సొసైటీకి మరింత ప్రోత్సాహం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. మిగతా శాఖల అధికారులు కూడా స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఆయా శాఖల ఉద్యోగులు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అందరూ పాటించాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణపాయంలో ఉన్న రోగులకు ప్రాణదాతలు కావడమే కాకుండా సమాజం స్ఫూర్తి కలిగిన వారు అవుతారని అన్నారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అన్నారు. రక్తదానం చేసేందుకు యువకులు ముందుకు రావాలని కోరారు. రక్తదాన శిబిరానికి 21 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. డాక్టర్ రాఘవేంద్ర,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు కార్యదర్శి జి.గౌరీ శంకర్ కోశాధికారి పి. సూర్యారావు,సభ్యులు టి ప్రసాద్ నాయుడు,సుబ్రహ్మణ్యం,రవి, కోఆర్డినేటర్ సత్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెర్జి విధానం వల్ల విద్య ప్రమాణాలు మెరుగు

### విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ: చేస్తున్న దారెల సర్పంచ్, టీడీపీ డివిజన్ నాయకులు పాంగిపాండురంగ స్వామి




పాడేరు,జూన్12,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా దారెల పంచాయితికి చెందిన గన్నెడ, పెద్దపేట స్కూల్స్ సర్పంచ్ పాండురంగస్వామి సందర్శించారు.. అనంతరం పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వామి మాట్లాడుతూ మెర్జి విధానం వల్ల విద్య ప్రమాణాలు మెరుగుపడుతాయని, విద్యార్థులకు ఒత్తిడి లేకుండా, పుస్తకాలు బరువు లేకుండా ఒక పుస్తకంలో తెలుగు- ఇంగ్లీష్ సబ్జెక్టులు, గణితం- సైన్స్ సబ్జెక్టులు ఒక పుస్తకంలో పెట్టడం వల్ల విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గడమే కాకుండా చదువుకోవడానికి కూడా సులువుగా ఉంటుందని, అలాగే నేటినుంచి మధ్యాహ్న భోజన పథకంలో బాగంగా పిల్లలకు సన్న బియ్యంతో భోజనం ఉంటుందని, ఈ సదుపాయాలన్నీ కూటమి ప్రభుత్వం చలవేనని అయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఎం.పీ.టీ.సీ మలిఖర్జున్, పెసా సభ్యులు సిద్దు, సి.ఆర్టీ.పి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కన్వీనర్ ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌గా తిరుపల్లి యోగి ఎన్నిక



పాడేరు,జూన్12, ప్రభాతవార్త

ఏబీవీపీ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్) అల్లూరి సీతారామ రాజు జిల్లా కన్వినర్‌గా తిరుపల్లి యోగి ఎన్నికయ్యారు,అనంతపురం జిల్లాలో ఈ నెల 9,10,11 తేదీల్లో జరిగిన ప్రాంత అభ్యాస వర్గాలో తిరుపల్లి యోగిని జిల్లా కన్వినర్‌గా ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు నూజిల్లా శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి వెంకట గోపి ప్రకటించారు. తిరుపల్లి యోగి గతం లో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేసారు. ప్రస్తుతం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బిఎస్సి జువలాజీ విద్యను అభ్యశిస్తున్నారు. జిల్లాలో నెలకొన్న విద్యారంగా సమస్యల పరిస్కారం కోసం తన వంతు బాధ్యతలు నిర్వహిస్తానని యోగి తెలిపారు,ఈ సందర్బంగా వీరికి ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ ఏంఏంఎల్ పాత్రుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రీతి, వెంకట్, శంకర్, గీతా, కృష్ణ వేణి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు మూడు మండలాలకు విద్యుత్ అంతరాయం



రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త

శుక్రవారం ఉదయం 8 గం. నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకూ 33 కె.వి. ప్రధాన విద్యుత్ సరఫరా లైన్లపై చెట్టుకొమ్మలు తొలగింపు పనులు వల్ల మూడు మండలాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. అడ్డతీగల, వై.రామవరం, రాజవొమ్మంగి మండలాల విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఇ.ఇ గాబ్రియేలు తెలియజేస్తున్నారు.

## బి. సి బాలుర వసతి గృహ సంక్షేమాధికారిగా విజయ్ కుమార్



రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాత వార్త

రాజవొమ్మంగి బి.సి సంక్షేమ బాలుర వసతి గృహ సంక్షేమాధికారిగా విజయ్ కుమార్ గురువారం విధుల్లోకి చేరారు. వి.ఆర్ పురం నుండి బదిలీపై అయన వచ్చారు. ఇప్పటివరకూ ఐదేళ్లు పాటు పనిచేసిన సంక్షేమాధికారి శంకరం కాకినాడ జిల్లా జగ్గంపేట కు బదిలీ అయ్యారు. గురువారం శంకరం నుండి విజయ్ కుమార్ బాధ్యతలను తీసుకొన్నారు. రాజవొమ్మంగి బి.సి వసతి గృహంలో ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులకు భోజన వసతి సౌకర్యంతో బాటు ప్రభుత్వ విద్యా సంక్షేమ పథకాలను కూడా ఇవ్వడం జరుగుతుందని విజయ్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో విజయ్ కుమార్, శంకరం, సిబ్బంది పల్లి శ్రీనివాస్, అవుగడ్డ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అంబులెన్సు రోడ్డు ఎక్కింది..

రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త




ఈ నెల తొమ్మిదో తేదీన అంబులెన్సు నిర్వహణ లో అధికారులు నిర్లక్ష్యం.. ప్రాణాపాయ స్థితిలో అందని సాయం అంటూ వెలువడిన వార్త పై 108 డివిజన్ ఓ.ఇ శ్రీనివాస్ స్పందించారు. టైరు పాడయి మూలకు చేరిందని వార్త పరిస్థితిని సమగ్రంగా వివరించడం జరిగింది. 11 తేదీన అంబులెన్సుకు నూతనంగా టైర్లు ఏర్పాటు తో బాటు వాహన మరమ్మత్తులు పనులు పూర్తి అయ్యి రాత్రి రాజవొమ్మంగి మండల కేంద్రానికి వాహనం

## జడ్డంగి ప్రధానోపాధ్యాయురాలిగా ప్రసన్నకుమారి



రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త

జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ఇసుకపాటి దైవ కృపా వర ప్రసన్నకుమారి విధుల్లోకి చేరారు. ఇప్పటి వరకూ పనిచేసిన ప్రధానుపాధ్యాయులు రాజు కాకినాడ జిల్లా తొండంగి మండలం పైడికొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. నూతనంగా విధుల్లోకి చేరిన ప్రసన్నకుమారి ప్రభాతవార్త తో మాట్లాడుతూ సోషల్, లెక్కలు బోధనకు టీచర్స్ వచ్చారని అన్నారు. పిజికల్ సైన్స్ బోధనకు టీచర్ భర్తీ కావాలన్నారు. రాజవొమ్మంగి, లాగరాయి, ఎల్లవరం జడ్పీ ఉన్నత పాఠశాలల నుండి గుమ్మడి నానాజీ, పి. దేవుడు, మిరియాల చిన్నబ్బాయి ముగ్గురు ఉపాధ్యాయులు వచ్చినట్లు వెల్లడించారు. స్థానికంగా నివాసం ఉంటూ విధ్యాభివృద్ధికి కృషి చేస్తానని ప్రసన్నకుమారి అన్నారు. తను ధవలేశ్వరం ఉన్నత పాఠశాల నుండి వచ్చానన్నారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. ఇ.దైవకృపా వరప్రసన్నకుమారి, గుమ్మడి నానాజీ, పి. దేవుడు, మిరియాల చిన్నబ్బాయి, పి. డి. చిన్నారావు, లింగేటి సింహాద్రి, చీడి దేవుడమ్మ, సిబ్బంది కోనేటి వెంకట్రావు పాల్గొన్నారు.

## 15న జడ్డంగిలో చంటిపిల్లల ఉచిత వైద్యశిబిరం

రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త

15 తేదీ ఆదివారం జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చంటి పిల్లలు కోసం ఉచిత చంటి పిల్లలు వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఏలేశ్వరం ఉదయ్ కాంత్ చిల్డ్రన్ క్లినిక్ డా.ఎం.ఉదయ్ కాంత్, ఎం.ఆదిలక్ష్మి తెలియజేస్తున్నారు. చిన్న పిల్లలు వచ్చే అనారోగ్య సమస్యలపై వైద్యశిభిరానికి తీసుకొని వచ్చి ఉచిత సేవలను పొందవచ్చునని అన్నారు.

## 238.4 క్వింటాళ్ళ వరి విత్తనాలు సిద్ధం: ఏ.ఓ చక్రధర్



రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త

జడ్డంగి రైతు సేవాకేంద్రానికి అనకాపల్లి నుండి ఏ. పి. సీడ్స్ వారి వరి విత్తనాలు 238. 4 క్వింటాళ్లు గురువారం వచ్చాయని ఏ.ఓ చక్రధర్ అన్నారు. వరి విత్తనాల్లో మొలక శాతాన్ని పరిశీలించి, అనంతరం రైతులకు పంపిణీ జరుగుతుందని అన్నారు. రైతులకు కావాల్సిన విత్తనాల కోసం గిరిజనులు విత్తన మొత్తం విలువలో 10 శాతం, గిరిజనేతరులు 85 శాతం సొమ్ములు చెల్లించాలన్నారు. రైతు పట్టా, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకొని వచ్చి రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. విత్తన నిల్వ ధరలు ఇలా ఉన్నాయి. యం.టి.యు..1024 రకం 453 బస్తాలు (30 కిలోలు) 136 క్వింటాళ్ళు, యం.టి.యు. 1121 రకం 143 బస్తాలు 42 క్వింటాళ్ళు, యం.టి.యు.. 1138 రకం 147 బస్తాలు 44 క్వింటాళ్ళు, నెల్లూరు సన్నాలు 34449 రకం 25 బస్తాలు 7.5 క్వింటాళ్ళు, బి.పి.టి 5204 రకం 32 బస్తాలు 8 క్వింటాళ్ళు కలిపి 800 బస్తాలు 238.4 క్వింటాళ్ళు విత్తనాలు వచ్చాయన్నారు. వరి విత్తన 1318 రకం 30 కిలోలు రూ.1,440లు, నెల్లూరు రకం రూ.1,260లు, బిపిటి రకం రూ.1,075లు, 1121 రకం రూ.1,260లు, 1024 రకం రూ.1,400లు ధర అని అన్నారు. ఏ.ఇ.ఓ భవాని, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ వాడపల్లి ప్రవీణ్ కుమార్, వాతంగి అగ్రికల్చర్ అసిస్టెంట్ వనపల సతీష్ పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవకు ఇ.కె.వై.సి చేయించుకోవాలి : ఏ.ఓ చక్రధర్



రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త

అన్నదాత సుఖీభవ పథకానికి ప్రతీ రైతు ఇ.కె.వై.సిని సమీప రైతు సేవా కేంద్రంలో చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి చక్రధర్ తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకాన్ని పొందాలనుకునే రైతు మిత్రులం దరూ ఆన్ లైన్ వేలిముద్ర ను తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని తెలియజేస్తున్నారు. ఓ.టి.పి ద్వారా నమోదు చేసే అవకాశం లేదన్నారు ఎవరు ఇ. కె. వై. సి వెయ్యాలో పేర్లు మీ రైతు సేవాకేంద్రంలో అందుబాటులో వివరాలు ఉన్నాయని అన్నారు. ఈ పథకానికి అర్హత పొందాలంటే, మీ రైతు సేవ కేంద్రం వద్ద మీ ఇ.కె.వై.సిని గుర్తింపు నమోదు చేయించుకోవాల్సి ఉందన్నారు. ఇ. కె.వై.సిలో వేలిముద్ర నమోదు చేయని రైతులకు పథకం మంజూరుకాదని అన్నారు. మీకు అర్హతలుండి, సరైన సమయానికి నమోదు చేస్తేనే ఈ పథకం లబ్ధి పొందగలుగుతారని వివరించారు. ఈకార్యక్రమంలో ఏ.ఇ.ఓ కె.భవాని, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ వాడపల్లి ప్రవీణ్ కుమార్, వాతంగి సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ వనపల సతీష్, రైతు దబ్బకోట కాసులమ్మ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద కుటుంబానికి 108 సహాయం

రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త



అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి 108 సిబ్బంది తమవంతు సహాయాన్ని అంధించి మానవత్వం చాటుకొని మన్ననలను అందుకున్నారు. అడ్డతీగల మండలం దుచ్చర్తి పంచాయితీ జాగిపాలెం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో అల్లాడి వీరబాబు, సత్యవతి లకు చెందిన ఇల్లుతో బాటు సర్వం కాళిపోయాయి. గురువారం 108 పైలట్ ఎస్. కె.బి. నవాబ్, ఈఎం. టి అశోక్ లు ప్రమాద కుటుంబీకులకు 30 కిలోలు బియ్యం, వంట సామాగ్రి, కూరగాయలను అందించారు.

## విద్యార్థులకు కిట్లు పంపిణీ... సన్న బియ్యంతో వంటకాలు




రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త

గురువారం పాఠశాలలు ప్రారం భమయ్యాయి. గురు వారం రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్.యం. ఏ ఆదిలక్ష్మి అధ్య క్షతన విద్యాకమిటీ చైర్మన్ యం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి విద్యార్థినీ, విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ పథకంలో కిట్లును పంపిణీ చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి నూతనంగా ప్రభుత్వం ఇచ్చిన సన్న బియ్యం 25 కిలోలు సంచులను మిడ్డే మీల్స్ వర్కర్లకు ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి పంపిణీ చేశారు. ఎంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. మానసిక ఒత్తిడి నివారణకు ప్రతీ విద్యార్థి యోగాకు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.ఆదిలక్ష్మి, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం.ఇ.ఓలు కె.వి.వి. సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ యం శ్రీనివాస్, సిఆర్పీ డి. శ్రీనివాస్, సి. హెచ్. శివకృష్ణ, టి. బొజ్జయ్య, కొండబాబు, ఉదయ్, పాల్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇద్దరు హెల్త్ అసిస్టెంట్స్ బదిలీలు

రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త

జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇద్దరు హెల్త్ అసిస్టెంట్స్ బదిలీలపై వెళ్లారని డా. నాగార్జున తెలిపారు. జి.రాంబాబు దేవీపట్నం పి.హెచ్.సి డి.ఎన్ పాలెంకు బదిలీ అయ్యారు. సి.హెచ్. గోవిందరాజులు వై. రామవరం అప్పర్ పార్ట్ మంగంపాడు పి. హెచ్.సి బొడ్డగండి వెళ్లారు.

## జి.మాడుగులలో ఘనంగా ఎన్డీయే విజయోత్సవ ర్యాలీ



పాడేరు,జూన్12, ప్రభాతవార్త

సీతారామరాజు జిల్లా జీ.మాడుగుల మండలం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో క రాష్ట్ర ఎన్డీయే ప్రభుత్వం సంవత్సరం పరిపాలన పూర్తి అయిన సందర్భంగా జి.మాడుగుల ఎంపీపీ అప్పలరాజు ఆధ్వర్యంలో విజయోత్స ర్యాలీ నిర్వహించారు. ఎన్డీయే కేక్ కట్ చేసి నాయకులు తినిపించుకొని మిఠాయి పంచి ఘనంగా విజయోత్స ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా మాజీ మంత్రి ఎం.మణికుమారి, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వం రావు, ట్రెయికర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు, మార్కెట్ చైర్మన్ మంగతల్లి, జిల్లా అధ్యక్షురాలు మటంశాంత కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, రాష్ట్ర నాయకులు గోపాల్ పాత్రుడు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి, టిడిపి నాయకులు ఎస్.సింహాచలం, టి.సత్యవతి, పార్వతి, టీడీపీ నాయ కులు చిట్టిబాబు, బీజేపీ నాయకులు కళ్యాణ్, చిరంజీవి, సుబ్బారావు, జనసేన తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యోగా పాటల పోటీలలో నేరుగా పాల్గొనవచ్చు

### తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో పాడవచ్చు -రాష్ట్ర స్థాయిలో గెలుపొందితే లక్ష రూపాయలు బహుమతి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, జూన్12, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెల రోజుల పాటు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గ్రామ, మండల స్థాయి యోగా పోటీలలో అనివార్య కారణాలతో ఆయా విభాగాలలో జిల్లా ప్రజలకు పాల్గొనలేక పోయినప్పటికీ జిల్లా స్థాయిలో శుక్ర, శనివారాలలో (ఈ నెల 13, 14 తేదీలలో) నిర్వహించనున్న యోగా పాటల పోటీలో నేరుగా పాల్గొనవచ్చని అయన సూచించారు. ఆసక్తి గల జిల్లా ప్రజలు, విద్యార్థులు ఎవరైనా ఈ పోటీలలో పాల్గొని గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావచ్చని, రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది లక్ష రూపాయలు నగదు బహుమతి పొందవచ్చని కలెక్టర్ వివరించారు. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో నచ్చిన బాషలో యోగ సంబంధిత పాటలు పాడవచ్చని, ఈ అవకాశాన్ని జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. యోగా పాటల పోటీలలో పాల్గొనదలచిన వారిని జేసి లాగిన్ ద్వారా యోగా పాటల పోటీకి పంపిస్తామన్నారు. ఆసక్తి గల వారు అయుష్ విభాగం డాక్టర్ మౌనికను 93811 48549 నంబరులో సంప్రదించి నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత నెల 21 నుండి వివిధ రూపాలలో, వివిధ కేటగిరీలలో, వివిధ స్థాయిలలో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాలతో ప్రజల జీవన విధానంలో మార్పుకు యోగా దోహదం చేస్తుందన్న నమ్మకంతోనే ముఖ్యమంత్రి నెల రోజుల పాటు యోగ కార్యక్రమాలు నిర్వహించడానికి ఆదేశించారని, యోగా కార్యక్రమాల సమన్వయ ఏర్పాట్లకు గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్ ఎంవిఎస్ లోకేశ్వర రావును జిల్లా యోగా ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఇప్పటికే విద్యార్థులలో, ప్రజలలో ఆరోగ్య పరంగా, విజ్ఞాన పరంగా మంచి మార్పులను గమనిస్తున్నామన్నారు. ఇటీవల 21 వేల మంది పైగా విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించి ప్రపంచ రికార్డు సాధించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఈ నెల 21న విశాఖపట్నం బీచ్ రోడ్‌లో ఐదు లక్షల మందితో నిర్వహించనున్న యోగాలో ప్రధాని సమక్షంలో మన గిరిజన విద్యార్థులు 25 వేల మంది విద్యార్థులతో గిన్నిస్ బుక్ రికార్డు సాధనకు కృషి చేస్తున్నామని వివరించారు.

## గ్రావెల్ ట్రాక్టర్ సీజ్.!



నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు- అమలాపురం రహదారి మార్గంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ను సీఐ కె.కుమారస్వామి ఆధ్వర్యంలో గురువారం ఉదయం పట్టుకున్నారు. పట్టుకున్న గ్రావెల్ ట్రాక్టర్ పై కేసు నమోదు చేసి సీజ్ చేసి తహశీల్దార్ పర్యవేక్షణకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ANSHUMAN SARVESETTY S/O RAJSEKHAR SARVESETTY previously called SARVISETTY ANSHUMAN KUMAR R/O 3-104-86, FNO.416, ABHIRAM BLUE HEAVENS, AGANAMPUDI, VIZAG now changed my name from SARVISETTY ANSHUMAN KUMAR to ANSHUMAN SARVESETTY Hence forth I will be called as ANSHUMAN SARVESETTY for all purposes.
(Ro.9999)

★ నేను బుడపన పద్మావతి W/O బుడపన నూకరాజు (లేట్). గతంలో బుడపన పద్మ అని పిలిచేవారు. R/o 5-698, SIG నగర్, వినాయక దేవాలయం దగ్గర, రవీంద్ర నగర్, పాత డైరీ ఫామ్, విశాఖపట్నం. ఇప్పుడు నేను నా పేరును బుడపన పద్మ నుండి బుడపన పద్మావతిగా మార్చాను. ఇకనుండి అందరూ అన్ని ప్రయోజనాల కోసం బుడపన పద్మావతి అని పిలవబడతారు.
(Ro.No.9954)

★ I, SARIPALLI LAKSHMANA SIVARAMA RAJU S/O SARIPALLI VENKATA VARA PRASADA RAJU, previously called SARIPALLI LAXMANA SIVARAMARAJU R/O 50-53-2/1, PNO.288, SEETHAMMADHARA, VIZAG now changed my name from SARIPALLI LAXMANA SIVARAMA RAJU to SARIPALLI LAKSHMANA SIVARAMA RAJU Henceforth I will be called as SARIPALLI LAKSHMANA SIVARAMA RAJU for all purposes.
(Ro.No.9985)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# అట్టహాసంగా అంగన్వాడీ పిలుస్తుంది..

## అక్షరభ్యాసానికి తరలివచ్చిన చిన్నారులు..!





నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రాలు పిలుస్తుంది అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు అంగన్వాడి సెంటర్ పరిధిలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం తరలివచ్చిన తల్లిదండ్రులు చిన్నారులు నడుమ గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద నూక రత్నం, గ్రామ పెద్దలు అయినంపూడి మణి రాజు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, సిడిపిఓ శ్రీవిద్య, సూపర్వైజర్ లలిత. సత్యవతి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంబరాలు చేసుకున్న కూటమి నాయకులు





నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మండలంలోని వివిధ ప్రాంతాలతో పాటు పట్టణ కేంద్రంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్, బిజెపి అధ్యక్షులు పోలినాటి నానాజీ ల ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వెంకటేష్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి బాణాసంచా కాల్చారు. అనంతరం ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ,రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ కూటమి నాయకత్వం రాష్ట్ర ప్రజలకు ఏ హామీలు అయితే ఇచ్చిందో హామీలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందజేసి పండగ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకు ప్రోత్సాహం ఇచ్చే ప్రధాని మోదీ సహకరించే పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు సహకారం అందించబట్టే ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయగలిగామని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఎన్నడూ ఊహించిన విధంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఒక విజన్ తో సంవత్సర కాలంలో ఊహించిన అభివృద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ప్రారంభించడమే కాకుండా ఐదు సంవత్సరాలు కాలంలో వైయస్సార్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వలేకపోయిందని ,మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం సన్న బియ్యంతోనే విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని, అది మాటక కట్టుబడే ప్రభుత్వాన్ని ఇది ప్రజల గ్రహించారని అన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీగా పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులకు స్వాగతం పలికి సన్న బియ్యాన్ని పరిశీలించి విద్యార్థులకు తయారుచేస్తున్న భోజనాన్ని వెంకటేష్ తో పాటు కూటమి నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, సీనియర్ పార్టీ నాయకులు దేవరపు కొండలరావు,



మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, దేవస్థానం మాజీ చైర్మన్ లు కొప్పిశెట్టి బుజ్జి, పెంకుల రాజు, అడ్డూరి లోవరాజు, కూటమి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, మీగడ సత్యనారాయణమూర్తి, అయినంపూడి అప్పలరాజు, వేలగా శ్రీనివాసరావు ,కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ ),మీసాల ఉమామహేశ్వరరావు అడ్డూరి భూషణం, గింజల శ్రీనివాసరావు, నానేపల్లి రాఘువులు ,పొడగట్ల వెంకటరమణ, దివానం ,నున్న కాశి విశ్వనాధ్ ,కొప్పిశెట్టి జగదీష్, తోలేటి శ్రీను ,సూరకాసుల పెద్ద గోవిందు, కొరిమి సూర్య గణేష్, అజీమ్, బిసి సంఘం నాయకులు కోసూరి శ్రీనివాసరావు, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, నడిగట్ల వెంకటరమణ, కొప్పిశెట్టి వీరబాబు, దేవవరపు లోవరాజు, తుమ్మల శ్యామ్ కిషోర్, జగన్నాధపురం శ్రీను ,కుర్ర బాబ్జి, అమలకంటే హరికృష్ణ ,గింజల తాతలు, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

## ఏపిలో సుపరిపాలనకు ఏడాది పూర్తి

# విజయవంతమైన తెలుగుదేశం పార్టీ వార్షికోత్సవ సభ

## ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం.. పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాస్..

## ప్రజాసమస్యల పరిష్కారం మే కూటమి లక్ష్యం.. ఎండి జమాల్ ఖాన్





చింతూరు, జూన్ 12, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం -కూటమి ప్రభుత్వ లక్ష్యమని గురువారం ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వార్షికోత్సవ విజయోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రంపచోడవరం నియోజకవర్గం పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సభ అధ్యక్షులుగా మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్ వ్యవహరించగా పలువురు మండల నాయకులు తెలుగుదేశం పార్టీ వార్షికోత్సవ దినాన్ని పురస్కరించుకొని మాట్లాడినారు. పరిశీలకులు శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషదేవి, నాయకులు మఠం భాస్కర్ ఆదేశాలతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ ఫాస్ట్గా ప్రజలకు అందించే దాంట్లో తెలుగుదేశం ప్రభుత్వం కూటమి మీతో జతకట్టి సంక్షేమ ఫలాలను అందించే దాంట్లో విజయవంతమైందని తెలిపారు. నేటితో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలు జరుగుతుందని ప్రతి విద్యార్థి ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించి ఇంట్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులందరికీ ఈ పథకాన్ని అమలు అయ్యేలా తెలుగుదేశం ప్రభుత్వం ఖచ్చితత్వంతో పనిచేస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో గత ప్రభుత్వం హయాంలో రహదారులు పూర్తిగా ధ్వంసం అయినాయని పట్టించుకోకుండా పాలకులు నిర్లక్ష్యం వహించడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని నేటి తెలుగుదేశం ప్రభుత్వం శరవేగంగా గోతుల మయంగా ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేసి రవాణా సౌకర్యం కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని అన్నారు. ఇది మన అందరి విజయమని తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు ప్రజలు ఎన్నుకున్న సాధించుకున్న గొప్ప ప్రభుత్వమని ఆయన కొనియాడారు. మహిళా తెలుగుదేశం నాయకురాలు పో డియం సావిత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో హత్యలు మహిళలపై అత్యాచారాలు ప్రతిపక్ష నాయకుల పై కేసులు పెడుతూ కక్ష సాధింపు పాలన కొనసాగించారని ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని అన్నారు. జీవో నెంబర్ 3 ఆనాడు చంద్రబాబు నాయుడు అమలు చేస్తే జగన్ ప్రభుత్వం రద్దుచేసి ఆదివాసీల భవిష్యత్తును మట్టిలో కలిపిందని మరల చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ హయాంలో జీవో నెం.3కి బదులుగా మరో జీవో తీసుకువచ్చి ఆదివాసీలను ఆదుకుంటామని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా తెలిపారు. జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ మన్యంలో నేడు మారుమూల పల్లెల్లో ఆదివాసీలు బడుగు బలహీన వర్గాల వారు అనేక మౌలిక వసతులు కొరవడి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తన శ్రేయ శక్తుల ట్రస్ట్ ద్వారా వారికి సహాయం చేయటం జరుగుతుందని అది కూడా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశాలు,భరోసాతో నేను మరీ ముందుకు వెళ్లడం జరుగుతుందని వారి ఆశీర్వాదమే నాకు అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వార్షికోత్సవ భారీ కేకును కట్ చేసి నాయకులు కార్యకర్తలు ఒకరినొకరు తినిపించుకొని పండుగల వార్షికోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాలమన్ రాజు, సీనియర్ నాయకులు చంద్రయ్య. తుర్రం మత్తయ్య, మంగ వేణి, జనసేన మండలాధ్యక్షులు మడవి రాజు, మే డే సతీష్, కవిత కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

నక్కపల్లి అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ శ్రీవిద్య, సూపర్వైజర్ లలిత పర్యవేక్షణలో కార్యకర్త దుర్గారాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అక్షరాభ్యాస కార్యక్రమంలో సర్పంచి నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు జూ పాల్గొని చిన్నారులు చేత అక్షరాభ్యాసం చేయించారు.

# కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ..!



కూనవరం, జూన్ 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా అల్లూరి జిల్లా కూనవరంలో గురువారం తెలుగుదేశం, జనసేన, బిజెపిల ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీని నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూటమి నాయకులు కేక్ కట్ చేసి ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కూటమి నాయకులు మాట్లాడారు. ఈ ఏడాది పాలనలో సుపరిపాలన లక్ష్యంగా ప్రజలకు వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా పాలన జరుగుతుందన్నారు. అనంతరం మోటర్ సైకిళ్లతో భారీ ర్యాలీని నిర్వహించారు. కూనవరం నుండి భీమవరం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మండల అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు, ఎడవల్లి భాస్కరరావు, సోముఖ సత్యనారాయణ, ప్రేమ్చంద్, గద్దిపాటి ప్రసాద్, రంజిత్, పోడియం అప్పారావు, జనసేన నాయకులు హేమంత్, నరేంద్ర, సాంబశివరావు, బద్రి, బిజెపి నాయకులు నోముల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వాల్తేరు' శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయానికి

## ఆ పేరేలా వచ్చింది... ఈ గుడిని ఎవరు కట్టించారు?



విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర రాజధాని అయిన విశాఖ సాగర తీరంలో ఎన్నో ప్రకృతి అందాలు ఉన్నాయి. సాగర తీరంలో సాయంకాలం సమయంలో చల్లని వాతావరణంలో సేద తీరేందుకు ఎంతో మంది పర్యాటకులు తరలివస్తుంటారు. వీటన్నింటి సంగతి పక్కనబెడితే.. విశాఖ నగర తీరాన కొందరు దేవతలు కొలువై ఉన్నారు. వీరిలో ఎరుకమాంబ, శ్యామలాంబ, పోలమాంబ, కుంచమాంబ, ముత్యామాంబ, నూకలమ్మ, ఎర్నిమాంబ, నుత్యమాంబ, నీలమ్మ పేర్లతో ఉండే ఈ గ్రామ దేవతలందరూ విశాఖపట్నాన్ని కంటికి రెప్పలా కాపాడతారని అక్కడి ప్రజలు నమ్ముతారు. ఈ గ్రామ దేవతల్లో ఒక్కొక్కరికి ఒక్కో ప్రత్యేక చరిత్ర ఉంది. ఈ నేపథ్యంలో విశాఖ సమీపంలోని వాల్తేరు శ్రీ కరకచెట్టు పోలామాంబ అమ్మవారి ఆలయ విశిష్టత, ప్రాముఖ్యతల గురించి తెలుసుకుందాం...

### అమ్మవారి ఆలయంలో..

గతంలో అమ్మవారిని జీడిపల్ల అమ్మవారు అని పిలిచేవారు. ఎందుకంటే పండుగ జరుపుకునే సమయంలో ఈ అమ్మవారి గుడిపై జీడిపళ్లు విసిరేసేవారట. గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి శిరస్సుపై సర్పం, చేతుల్లో ఖడ్గం, కుంకుమ భరణి, నిమ్మకాయల దండ అలంకరణతో మనకు దర్శనమిస్తారు. జ్ఞానం, ఐశ్వర్యం, శక్తిని మూడింటిని ఏక కాలంలో ప్రసాదించే అమ్మవారే పోలామాంబ అని స్థానికులు నమ్ముతారు. ఈ అమ్మవారు పొలాల్ని రక్షించే దైవంగా భావిస్తారు. అధిక పంటలు రావడంలో ఈ అమ్మవారి అనుగ్రహం ఉంటుందని గట్టిగా నమ్ముతారు. అందుకే ఈ అమ్మవారికి శ్రీ పోలామాంబ అనే పేరొచ్చింది.

### సముద్ర దేవతగా..

శ్రీ పోలమాంబ అమ్మవారు అక్కడ కొలువు దీరడం వెనుక శతాబ్దాల చరిత్ర ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అమ్మవారిని జీడిపల్ల అమ్మవారు, సర్పదేవత, సముద్ర దేవత పేర్లతోనూ పిలుస్తారు. ఈ అమ్మవారు ఉత్తరాంధ్ర ప్రజలకు, విశాఖపట్నం చుట్టూ పక్కల ఉన్న 14 గ్రామాల వారికి ఈ అమ్మవారే ఆరాధ్య దైవం. పిలిస్తే పలికే దైవంగా.. తమ ఇంటి ఇలవేల్పుగా, సముద్ర దేవతగా, సర్ప దేవతగా, శశ్య దేవతగా భక్తులు కొలుస్తారు. ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో భక్తులు ఈ పుణ్యక్షేత్రానికి భక్తులు తరలివస్తారు. ప్రతి సంవత్సరం ఉగాది, శ్రావణ మాసంలో ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు నిర్వహిస్తారు.

### జాలర్లకు సాగర తీరంలో..

ఈ అమ్మవారిని దుర్గా దేవి అవతారంగా పరిగణిస్తారు. దుర్గాదేవిలోని ప్రకృతి రక్షణా తత్వానికి పోలామాంబను ప్రతీకగా పరిగణిస్తారు. అందుకే ఈ అమ్మవారిని సిరుల తల్లిగా, పంటల తల్లిగా వివిధ రూపాల్లో భక్తులు ఆరాధిస్తారు. ఈ అమ్మవారు సుమారు 900 సంవత్సరాల క్రితం విశాఖ సాగర తీరంలో జాలర్లకు అమ్మవారి విగ్రహం దొరికినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆ విగ్రహాన్ని తమ గ్రామంలో ప్రతిష్టించి కొలుస్తుండగా.. ఒకరోజు జాలర్లకు అమ్మవారు కలలో కనిపించి, తనను పెద్ద వాల్తేరులో ఉన్న మద్ది వంశీయులకు అప్పగించాలని ఆదేశించిందట. దీంతో వారు వెళ్లి అక్కడ అప్పగించారు. ఆ తర్వాత మద్ది వంశం వారికి కూడా కలలో కనిపించి తనను పెద్ద వాల్తేరులోని కరకచెట్టు కింద ప్రతిష్టించమని ఆదేశించగా వారు అక్కడే అమ్మవారిని ప్రతిష్టించి పోలమాంబ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. అప్పటినుంచి ఈ అమ్మవారు కరకచెట్టు పోలమాంబగా ప్రసిద్ధి చెందారు.

### ఉప ఆలయాల సమాహారం..

అమ్మవారికి రెండు వైపులా కుంచెమాంబ, నీలమాంబ అమ్మవార్లు కొలువు దీరి ఉంటారు. ఇక్కడ ఉండే ఉప ఆలయాల్లో నేస్తాలమ్మ, బంగారమ్మ, ముత్యమ్మ, సత్యెమ్మ, పిడుగులమ్మతో పాటు ఇంకా ఇతర దేవతలను మనం చూడొచ్చు. ఈ ఆలయానికి సమీపంలోనే ముగ్గురు అమ్మవార్లు కొలువైన దేవాలయం ఉంది. కుంచెమాంబ పేరుతో లక్ష్మీ దేవి, నీలమాంబ దేవి పేరుతో సరస్వతీ దేవి కొలువు దీరడంతో నిత్యం భక్తుల నుంచి పూజలందుకుంటున్నారు.

### ప్రతి ఏటా ఉగాది తర్వాత..

ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు క్షీరాభిషేకంతో అమ్మవారి ఆలయం తెరచుకుంటుంది. ప్రతి సంవత్సరం ఛైత్ర శుద్ధ పాడ్యమి ఉగాది తర్వాత ఆదివారం నుంచి 9 రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ అమ్మవారి అనుగ్రహం వల్లే అందరికీ ఆహారం లభిస్తుందని, అందరి పోషణాభారం అమ్మవారే తీరుస్తారని భక్తుల విశ్వాసం. ఈ ఆలయం విశాఖ బస్టాండు నుంచి సుమారు 14 కిలోమీటర్ల దూరంలో, సాగర తీరానికి సమీపంలో ఉంది.

13-06Pg6exHMNWJQE.qxd:13-06Pg6exHMNWJQE.qxd 1/1/02 7:19 AM Page 1



# పట్టణంలో రూ.5 కోట్లతో పలు అభివృద్ధి పనులు

## నూజివీడును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతా :మంత్రి కొలుసు పార్థసారధి

**ఏలూరు ప్రభాతవార్త** నూజివీడు పట్టణంలో రూ,5 కోట్ల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి గురువారం భూమి పూజ చేశారు. పట్టణ 26 వార్డు లో సి, సి. రోడ్డు,మరికొన్ని రోడ్లకు శంకుస్థాపన చేశారు.,అనంతరం పెద్ద గాంధీ సెంటర్లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని సంబరాలు జరిపారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులు విశేషంగా పాల్గొన్నారు ,అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏడాది పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామని పార్థసారధి అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వ హయాంలో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చామన్నారు. నూజివీడు నియోజకవర్గంలో జెడ్పి పరిధిలో రూ. 3.55 కోట్ల తో రహదారులు, డ్రైన్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ. 30 కోట్లతో గుంతలు పూడ్చేందుకు ఖర్చుచేశామన్నారు. పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణానికి రూ. 5 కోట్లు కేటాయించామన్నారు. సంక్షేమంలో భాగంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దమొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. నూజివీడు నియోజవర్గం లో ఏడాది కాలంలో రూ.170 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి పేదల ఆకలి తీర్చిన ఖ్యాతి కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నేటి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వం పై నమ్మకం తో ప్రపంచ దిగ్గజ సంస్థలు మన రాష్ట్రంలో ఇప్పటికే రూ 10 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టాయని తద్వారా యువతకు సుమారు 5 లక్షల ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు, మహిళకు ఉచిత బసు, ఉచిత గ్యాస్,తల్లికి వందనం, ద్వారా చదువుకుంటున్న ప్రతీ విద్యార్థికి రూ,15 వేలు ఈ రోజు అందించమన్నారు, పేద వాడికి అన్నం పెట్టే అన్నా క్యాంటీన్, పింఛన్లు రూ,4 వేలు పెంపు, వికలాంగులకు రూ,6 వేలు,అందిస్తున్నామన్నారు, రైతులకు త్వరలో రైతు భరోసా రూ,20 వేలు అందిస్తామన్నారు గత ప్రభుత్వం అందించిన పథకాలు అన్నీ కలిసి కూటమి ప్రభుత్వం అందించే పింఛన్ తో సమానం అన్నారు, గత ప్రభుత్వం 5 సంవత్సరాల్లో అందించే సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం ఏడాది లో అందించిందన్నారు.

ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో భాగంగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతున్నదన్నారు.

కార్యక్రమంలో పలువురు అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



# పేదలసేవ నుండి తల్లికివందనం వరకు కూటమి యేడాది పాలన

## - తిరుపతిలో నేతల సంబరాలు

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రజాపాలన సాగిస్తూ ఏడాదికాలం పూర్తిచేసుకుందని రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ తెలిపారు. ఏడాదిపాలన పూర్తయిన సందర్భంగా గురువారం ఉదయం తిరుపతిలోని టౌన్‌క్లబ్ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి అభిషేకాలుచేసి,పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 365రోజులు ప్రజా పాలన విజయోత్సవ కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రంలో ఏడాదిపాలన విజయవంతంగా పూర్తిచేసుకుని, సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలను నెర వేర్చడం కోసం ప్రతి రోజూ శక్తివంచనలేకుండా సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. ఏడాదికాలంలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి ,తిరుపతికి ఆర్థికంగా చేయూత వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు సూరా సుధాకర్‌రెడ్డి, వి.పుష్పావతి యాదవ్, దంపూరి భాస్కర్, డాక్టర్ సంజయ్, టిడిపి రాష్ట్రమీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మ, తిరుపతి నగర అధ్యక్షుడు వట్టికుంట శంకరనారాయణ; డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, అన్నా సంధ్యాయాదవ్, నాయకులు ఊట్ల సురేంద్రనాయుడు, మన్నెం శ్రీనివాసులు, బిజి కృష్ణయాదవ్ ఉన్నారు.

# రూ. 125 కోట్లతో రామచంద్రపురం అభివృద్ధి

## కూటమి యేడాది పాలనపై మంత్రి సుభాష్ సంతృప్తి

**కోనసీమ బ్యూరో, జూన్ 12( ప్రభాతవార్త):** గడచిన ఏడాది కాలంలో రామచంద్రపురం నియోజవర్గాన్ని రూ.125 కోట్లతో పలు అభివృద్ధి చేసామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రామచంద్ర పురంలో విజయోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ఏడాది కూటమిపాలన అభివృద్ధి, సంక్షేమం దిశగా సాగిందన్నారు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకొని కూటమి ప్రభుత్వం జన రంజక పాలన అందిస్తుందన్నారు. ప్రజలందరి ఆకాంక్షల మేరకు పని చేస్తూ ప్రజా ప్రభుత్వంగా, మంచి ప్రభుత్వంగా మన్ననలు పొందుకున్నామని పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గాన్ని ప్రత్యేకంగా తీసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నా న్నారు.రూ. 125 కోట్ల రూపాయల నిధులు నియోజకవర్గానికి మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ద్రాక్షారామంలో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణం కోసం 11.5 కోట్లు, వెల్ల గ్రామం వద్ద సబ్ స్టేషన్ నిర్మాణానికి 3.3 కోట్లు, రామచంద్రపురం డిగ్రీ కళాశాలకు 5 కోట్లు, నాబార్డు ద్వారా మేజర్ కనెక్టింగ్ రోడ్లు 9 కోట్లు, ఆర్ అండ్ బి ద్వారా గుంతల రోడ్డు నిర్మాణానికి 8 కోట్లు, గొల్లపాలెం కుయ్యేరు రోడ్డుకు 32 కోట్లు, రామచంద్రపురం పురపాలక సంఘం ద్వారా అభివృద్ధి పనులు 16.19 కోట్లు, ఎంపీ లాడ్స్ ద్వారా 60 లక్షలు, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా 19.35 కోట్లు, సిసి రోడ్లు, డ్రైలు నిర్మాణానికి 17.22 కోట్లు, పిఎం కిసాన్ ద్వారా 3 కోట్లు, అంగన్వాడి నిధులు 4 కోట్లు, ఇరిగేషన్ పనుల కోసం 8 కోట్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 90 లక్షలు, పశుసంవర్ధక ద్వారా 2.5 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేపట్టమన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా మహిళలకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 30 జాబ్ మేళాలు నిర్వహించి 2 వేలకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా రామచంద్రపురంలో ఒక ఆసుపత్రి నిర్మించి అన్ని రకాల వైద్య సేవలు, భవనం నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే 4 ఫ్రీజర్ బాక్సులు, 2 వాటర్ ట్యాంకులు సమకూర్చామన్నారు. గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం గాలికొదిలి వేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తున్నామన్నారు. డూప్లికేషన్ పేరుతో ఆపిన పథకాలు మళ్లీ పునరుద్ధరించి అమలు చేస్తున్నామన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.

# సీమ మీదుగా బెంగళూరు-బీదర్ మధ్య బై వీక్లీ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,జూన్ 12,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ రాయలసీమ జిల్లాల మీదుగా బెంగళూరు-బీదర్-బెంగళూరుల మధ్య ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 06539ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15 నుండి 29వరకు ప్రతి శుక్ర,ఆదివారాల్లో బెంగళూరు నుండి రాత్రి 9.15గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 11.30గంటలకు బీదర్ చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో బీదర్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06540బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16నుంచి 29వరకు ప్రతి శని,సోమవారాల్లో బీదర్ నుంచి మధ్యాహ్నం 1గంటకు బయలుదేరి మరుసటిరోజు తెల్లవారుజామున 4గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో లోయలహంక,హిందూపురం,ధర్మవరం,అనంతపురం,గుంతకల్లు,ఆదోని,మంత్రాలయం రోడ్,రాయచూర్,క్రిష్ణా,యాద్గీర్,వాడి,షాహబాద్,గుల్బర్గా,హోమ్నాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

# చరిత్రపుటల్లో నిలిచేలా కుప్పం అభివృద్ధి

## - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

### - ఘనంగా సుపరిపాలన - స్వర్ణాంధ్ర విజయోత్సవాలు!

**కుప్పం, జూన్ 12 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో చరిత్ర పుటల్లో నిలిచేలా ఇకపై కుప్పం అభివృద్ధి ముందుకుసాగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబునాయుడు నాలుగోసారి సిఎంగా బాధ్యతలు చేపట్టి ఏడాదైన సందర్భంగా కుప్పం తెదేపా కార్యాలయంలో సుపరిపాలన, స్వర్ణాంధ్ర విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి ఆయన కార్యకర్తలు, నేతలకు పంచిపెట్టారు. అనంతరం ఆయమన మాట్లాడుతూ కుప్పం మున్సిపల్ అభివృద్ధికి గాను అమరావతి నగరంకు డిజైన్ చేసిన సింగపూర్ బృందంచే మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతోందన్నారు. కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు భూసర్వే, భూముల సేకరణకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. కుప్పంలోని ఎన్టీఆర్ స్టేడియంకు టెండర్లు పూర్తయ్యాయని త్వరలో పనులు మొదలుపెడతామన్నారు. ఎవరూ ఊహించని రీతిలో కుప్పంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. కుప్పంలో అండర్ గ్రౌండ్ డ్రైన్లు, ప్రధాన రహదారి విస్తరణ, వివిధ కంపెనీలతో ఒప్పందాలు జరుగుతాయన్నారు. కుప్పం ప్రజలు అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు. మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి నేతలు, కార్యకర్తలు తీసుకెళ్లాలన్నారు. కార్యకర్తలకు అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. స్థానిక ఎన్నికల దృష్ట్యా అందర్నీ కలుపుకుని పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ కుప్పం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా చేసేందుకు సిఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, కడ సభ్యులు సుగుణమ్మ, సతీష్, రామచంద్ర, కార్పొరేషన్ డైరెక్టర్లు వేణుగోపాల్, రాజగోపాల్, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, జాకీర్, నేతలు సత్యేంద్రశేఖర్, ఆర్ముగం,రవి, ఎవి రవి, ప్రతాప్, చెక్కునత్తం మణి, హర్ష ధర్మతేజ, జయరాంనాయుడు, వసంతమ్మ, శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బిడ్డకు అన్యాయం జరిగితే సిఎం చంద్రబాబు స్పందించలేదు..

## అత్యాచారానికి గురైన బాలికను పరామర్శించడానికి వెళ్లకుండా అడ్డుకోవడమేమిటి?: గవర్నర్‌ను కలుస్తాం :మాజీ మంత్రి మేరుగ నాగార్జున, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం, జూన్ 12, (ప్రభాతవార్త బ్యూరో)** శ్రీ సత్య సాయి జిల్లాలో ఒక దళిత బిడ్డ పైన అత్యాచారం జరిగితే ఇంతవరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించకపోవడం దారుణం అని, అత్యాచారానికి గురైన బాలికను రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో అత్యాచారానికి గురైన దళిత బాలికకు తక్షణమే న్యాయం చేయాలని వైసీపీ నేత,మాజీ మంత్రి మెరుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నివాసంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక దళిత బాలిక అత్యాచారానికి గురైతే.. అక్కడ పరామర్శకు వెళ్లనివ్వకుండా అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. మేము ఏమైనా టెర్రరిస్టులమా అంటూ ఆయన నిలదీశారు. అనంతపురం నగరంలో గిరిజన బాలికను దారుణంగా హత్య చేశారని.. ఈ జిల్లాలో ఇటీవల ఇలాంటి ఆకృత్యాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వెంటనే వీటన్నింటి మీద గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని నాగార్జున అన్నారు. దళిత బాలికపై అత్యాచారం చేసిన వారి మీద ఎస్సీ ఎస్టీ ప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా.. ఆ చట్టం ప్రకారమే బాధితురాలు కుటుంబానికి పరిహారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆ కుటుంబానికి భద్రత కూడా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రామగిరి మండలానికి వెళ్లాలంటే ఏమైనా ప్రత్యేకంగా వీసాలు, పాస్ పోర్టులు ఉండాలా అని ప్రశ్నించారు. ఇవాళ శ్రీ సత్య జిల్లా రామగిరి మండలం పేరూరు పర్యటనకు వెళ్తుండగా వైసిపి నాయకులను అడ్డుకోవడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక అమాయక దళిత బాలికపై దారుణంగా అత్యాచారం జరిగితే... దానిని ఖండిస్తూ పేరూరు పర్యటనకు వెళితే ఎందుకు అడ్డుకుంటున్నారన్నారు. పైగా తెలుగుదేశం పార్టీ అల్లరిమూకలు అలాగే అత్యాచారం చేసిన వ్యక్తుల బంధువులు, మండల కన్వీనర్ ఇలా అందరూ కర్రలు పట్టుకుని విధ్వంసం సృష్టించారన్నారు. వాహనాలను కూడా ధ్వంసం చేశారన్నారు. అసలు ఇదంతా ఏ రాజ్యాంగంలో రాశారని ప్రశ్నించారు. రామగిరి మండలంలో బయటకు వచ్చినవి కొన్నేనని.. వెలుగులోకి రానివి ఇంకా ఎన్నో దారుణాలు జరిగాయన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలను దారుణంగా హింసిస్తూ ఇక్కడ పాలన సాగుతోందన్నారు. ఏడు గుర్రాల పల్లిలో జరిగిన సంఘటన మీద వెంటనే డీజీపీని, గవర్నర్ ను కలుస్తామని ప్రకాష్ రెడ్డి అన్నారు... ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ దళిత బాలిక కుటుంబాన్ని పరామర్శించేందుకు రామగిరి మండలం ఏడుగురాళ్ల పల్లెకి వెళ్లామన్నారు.

# ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకుంటున్న డి సిఎం పవన్‌కల్యాణ్

## యేడాది పాలన సందర్భంగా ప్రత్యేక వీడియో వాల్‌చల్

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాత్ర రోజు రోజుకీ మరింత బలంగా, ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకుంటూ ముందుకు సాగుతోంది. డిప్యూటీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జనసేన పార్టీ ఓ ఆసక్తికరమైన ప్రత్యేక వీడియో సోషల్ మీడియాలో విడుదల చేసింది. "కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను" అనే వ్యాఖ్యతో ప్రారంభమయ్యే ఈ వీడియో ప్రస్తుతం పార్టీ శ్రేణుల్లో ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది.జనసేన పాలనలో సాధించిన విజయాలు: ఈ వీడియోలో పవన్ కల్యాణ్ నాయకత్వంలో గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను హైలైట్ చేశారు. ముఖ్యంగా ప్రతి ఇంటికీ మంచినీటి పంపిణీ, 55 గిరిజన గ్రామాలకు 39 కిలోమీటర్ల రోడ్ల వేయడం, కుంకీ ఏనుగులను కర్ణాటక నుంచి ఆంధ్రాకి తీసుకురావడం, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌లకు సేఫ్టీ కిట్స్ అందించడం వంటి తదితర అంశాలను స్టేటస్ వీడియోలో చూపించారు.రాజకీయ ప్రస్థానంలో గేమ్ ఛేంజర్‌గా పవన్: పార్టీ శ్రేణుల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతున్న ఈ ప్రత్యేక వీడియో, పవన్ ఒక సాధారణ రాజకీయ నేత స్థాయి నుంచి "గేమ్ ఛేంజర్"గా ఎలా ఎదిగారో కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. పిఠాపురంలో ఆయన సాధించిన తొలి ఎన్నికల విజయం ఆ ప్రాంతంలో పార్టీకి 100 శాతం స్ట్రైక్ రేట్ అందించిన తీరు, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రను ఆయన తిరగరాసిన విధానం వంటి అంశాలను వీడియోలో ప్రముఖంగా ప్రస్తావించారు. పవన్ కల్యాణ్ సహనం, పట్టుదల, వ్యూహాత్మక పొత్తుల ద్వారా జనసేనను రాష్ట్ర రాజకీయాల్లో అగ్రస్థానానికి చేర్చినట్లు వివరించారు.పార్టీ శ్రేణులకు స్ఫూర్తి ప్రజలకు భరోసా: ఈ వీడియో ద్వారా జనసేన పార్టీ తన శ్రేణులకు ఒక కొత్త ఉత్సాహాన్ని అందించడమే కాక, రాష్ట్ర ప్రజలకు తమ పాలన లక్ష్యాలను మరోసారి గుర్తు చేసింది.



# ఆక్వా పరిశ్రమకు మంచిరోజులు

## - ఉపసభాపతి రఘురామ వెల్లడి

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వా రంగం సవాళ్ళు అధిగమించి,స్థిరత్వం సాధించడానికి స్వల్ప,మధ్య,దీర్ఘకాలిక వ్యూహాలు అమలు చేయాలని ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం నియమించిన అధ్యయన కమిటీ సిఫార్సు చేసిందని శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు పేర్కొన్నారు. రాష్ట్రమత్స్య శాఖ కార్యాలయంలో ఆనం వెంకట రమణారెడ్డి, బిజెపి ఎంఎల్ఏ కామినేని శ్రీనివాస్‌లతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పదెకరాల నిబంధనతో సంబంధం లేకుండా ఆక్వా రైతులకు రూ.1.60కే విద్యుత్ ఇచ్చే నిర్ణయంపై సిఎం చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఆక్వా ఉత్పత్తుల స్థానిక వినియోగం పెంచేందుకు జీఎస్టీ మినహాయింపు అంశాన్ని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

# రాష్ట్ర కళా, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాలి

## : మంత్రి కందుల దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 12( ప్రభాతవార్త):** కళలకు కాణాచి అయిన సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలోని ఆనం కళాక్షేత్రంలో జరిగే కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం రాజమహేంద్రవరం ఆనం కళాక్షేత్రం నందుఈ నెల 12 నుండి 15 వరకు శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్రం వారిచే నిర్వహించబడుతోన్న 43వ కళా సమ్మేళనం-2025 కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

# కూటమి యేడాదిపాలనపై నేతల్లో వెల్లివిరిసిన ఆనందోత్సాహాలు

**జగ్గయ్యపేట, జూన్ 12, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వ సంవత్సర పరిపాలన విజయవంతంగా కొనసాగిందని, సూపర్‌సిక్స్ పథకాలు కూడా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కార్యరూపం దాల్చాయని కూటమి ప్రభుత్వ పాలకులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, జనేసేన, భారతీయ జనతాపార్టీ నాయకులు సంతోషం వ్యక్తంచేశారు. ఈమేరకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఏడాది విజయోత్సవ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహ కూడలివద్దకు ర్యాలీగా చేరుకుని కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్‌తో కలిసి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ ఆనందోత్సాహాలను ప్రదర్శించారు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో సాధించిన ప్రగతి, ప్రజలకు చేసిన ఉపకారం, ఒకపక్క సంక్షేమ పథకాల అమలుతోపాటు మరోపక్క అభివృద్ధి పనులను కొనసాగించటం సిఎం చంద్రబాబు ప్రత్యేకతగా వర్ణించారు. గత ఐదేండ్ల వైఎస్‌ఆర్సీపి పరిపాలనలో భ్రష్టుపట్టిన వ్యవస్థలను సరిదిద్దటం, సుపరిపాలనను అందించటం, ప్రజల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవటం కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలంటూ నేతలు రఘురామ్, రాజగోపాల్ వివరించారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, బిసి నియోజకవర్గ మహిళా విభాగ అధ్యక్షురాలు, మాజీమున్సిపల్ వైస్‌చైర్మన్ నూకల కుమారరాజ, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలులో విద్యాకిట్లు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

# చిత్తూరులో దారుణం - తండ్రిని హత్య చేసిన కుమారుడు

**చిత్తూరు, జూన్ 12 ప్రభాతవార్త:** చిత్తూరు నగరంలో గురువారం దారుణం జరిగింది. చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ తండ్రి అతని కుమారుడి చేసిలో దారుణ హత్యకు గురయ్యాడు. చిత్తూరు లెనిన్‌నగర్‌కు చెందిన టి.వెంకటరెడ్డి(50)ని అతని కుమారుడు సోమశేఖర్‌రెడ్డి(21) కత్తితో దాడి చేసి హత్య చేశాడు. వెంకటంరెడ్డి నివాసం వున్న ఇంట్లోనే ఈ ఘటన చోటు జరుగడంతో కుటుంబ వ్యవహారాల్లో ఏం జరిగిందో! తండ్రిని కుమారుడు ఎందుకు హత్య చేస్తాడు! తండ్రి ఏం చేయకుంటే కుమారుడు ఇలా చేస్తాడు! అని స్థానికుల్లో చర్చ ప్రారంభమైంది. చిత్తూరు టుటౌన్ ఇన్‌ఛార్జీ ఇన్స్‌పెక్టర్, వన్‌టౌన్ సిఐ మహేశ్వర్ వెల్లడించిన వివరాల మేరకు లెనిన్ నగర్‌లో టి.వెంకటరెడ్డి కుటుంబం నివాసం వుంటుంది. వెంకటరెడ్డికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఖరీఫ్ 2025 సీజన్ నుండి వ్యవసాయ శాఖ పూర్తి డిజిటలైజేషన్

**సచివాలయం,జూన్12,ప్రభాతవార్తప్రతి::** ఇథియోపియాకు చెందిన అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపట్టిన ఆధునిక డిజిటల్ పథకాల అధ్యయనం నిమిత్తం రాష్ట్రాన్ని సందర్శించింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ 2.0అమలుపై వారు అవగాహన పొందారు.ఈ బృందం ఆర్టీజీఎస్ రాష్ట్ర కేంద్రాన్ని సందర్శించి, ఇన్‌పుట్ పంపిణీ, ఈ మార్కెట్ ప్లేస్ సమన్వయం వరకు జరిగే పూర్తి స్థాయి డిజిటల్ సేవల వ్యవస్థపై వివరాలను తెలుసుకున్నారు. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగిస్తున్నారు. ఈథియోపియా బృందానికి డిజిటల్ అగ్రికల్చర్ ఫైనాన్స్ ప్రోగ్రాం డైరెక్టర్ శ్రీ గిరుమ్ కెటెమా టెక్లెమరియం నేతృత్వం వహించగా, మొత్తం 10 మంది సీనియర్ అధికారులు ఇందులో పాల్గొన్నారు.

# విధ్వంసం నుంచి.. వికాసంవైపు

## ఐటీ,విద్యాశాఖ మంత్రి నారాలోకేష్

**విజయవాడ,జూన్ 12,ప్రభాతవార్త బ్యూరో:** విధ్వంసం నుంచి వికాసం వైపునకు, రాష్ట్ర సర్కారు ప్రయాణం ప్రారంభించిందని, ఏడాది సుపరిపాలనతో అన్నింటా ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని,ఐటీ విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో.. డబుల్ ఇంజన్ సర్కాం ఏడాదిగా అనేక విజయాలు సాధించిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనకు, ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రిలోకేష్ ఉండవల్లిలోని తన నివాసంలో గురువారం విలేకరుల సమావేశంలో ప్రసంగించారు.

"పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో సాధించడం, కూటమి ప్రభుత్వ విజయంగా పేర్కొన్నారు. ఏ రాష్ట్రర్టంలో ఇవ్వని విధంగా పెన్షన్ల పంపిణీ మన రాష్ట్రంలో జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథాకాల్లో భాగంగా, పాఠశాలలు ప్రారంభించిన వెంటనే తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నామన్నారు. సమగ్ర సంక్షేమం,సంపూర్ణ అభివృద్ధి..అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. విధ్వంసక పాలననుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి లభించిందని, ప్రజాస్వామం గెలిచి రాష్ట్రమంతటా పండగ వాతావరణం ఉందన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపుకు రాష్ట్రం ప్రగతి ప్రయాణం సాగుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పన రాష్ట్ర ప్రభుత్వ తొలి ప్రాధాన్యమన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు ప్రజా ప్రభుత్వం భర్తీ చేస్తోందని మంత్రి తెలిపారు. డీఎస్సీని ఎట్టిపరిస్థితుల్లోనైనా ఆపాలని ప్రతిపక్ష పార్టీ సుమారు 24 కేసులు వేసిందన్నారు. గురువార నాటితో చివరి కేసు కూడా సుప్రీంకోర్టులో డిస్మిస్ అయిందని మంత్రి తెలిపారు. యువత ఉపాధి అవకాశాల మెరుగుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు వివిధ పారిశ్రామిక సంస్థలో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. డొమెస్టిక్ ఇన్వెస్ట్ మెంట్స్ లో ఏపీ భారతదేశంలోనే నెంబర్ వన్‌గా ఉందని మంత్రి లోకేష్ చెప్పారు. ఆమేరకు 16శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయని, ఇందులో భాగంగా టీసీఎస్, ఎల్జీ, ఎన్టీపీసీ గ్రీన్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్, రిలయన్స్ రెన్యూ పవర్ లాంటి సంస్థలు ఈ రోజు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయన్నారు.

# పశుసంవర్ధక శాఖలో బదలీల ప్రక్రియపై పునఃసమీక్ష చేయాలి:

## ఆంధ్రప్రదేశ్ యానిమల్ హాస్బండరీ గెజిటెడ్ ఆఫీసర్స్ జెఎసి

**విజయవాడ, జూన్ 12, ప్రభాతవార్త :** పశుసంవర్ధక శాఖలో జరుగుతున్న బదిలీ ప్రక్రియను పునఃసమీక్ష చేయాలని, ఏపి యానిమల్ హస్బండరీ గెజెటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఏపి పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న తన భార్య డా పద్మలీలకు అన్యాయం చేశారని వివరించడానికి వచ్చిన డా సురేష్‌పై పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర నాయుడు యొక్క దురుసు ప్రవర్తనను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ యానిమల్ హ్బాండ్రి గెజెటెడ్ ఆఫీసర్స్ జెఎసి తెలిపింది. జిఓ 23 ప్రకారం జరగాల్సిన బదిలీలు నిబంధనలు తుంగలో తొక్కి అడ్డదారిలో రాజకీయ నాయకుల సిఫార్సు లెటర్లున్న వారికి మాత్రమే అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు. తాము ఎన్నిసార్లు బదిలీల ప్రక్రియ పారదర్శకంగా వుండాలని వినతి చేసుకున్నా ప్రయోజనం లేదంటూ వాపోయారు. పైగా తమను టార్గెట్ చేస్తామని డైరెక్టర్ దామోదర్ నాయుడు బెదిరింపులకు దిగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. బదిలీ చేయడానికి కావాల్సిన ఏళ్ళు పూర్తవకుండానే తనను వర్కింగ్‌ప్లేస్ నుండి తీసేశారని విశాఖలో పనిచేస్తున్న డా పద్మలీల తన భర్త డా సురేష్‌తో కలిసి విజయవాడలోని డైరెక్టర్ దామోదరనాయుడుకు వివరించే సమయంలో దామోదరనాయుడు డా సురేష్‌పై చేయిచేసుకోడానికి పయత్నించారని, అభ్యర్థనలు వినకపోగా తమపై చేయిచేసుకోడానికి ప్రయత్నిండాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దాలి



అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

### కాస్మటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల అకౌంట్‌లోకి

### 4 నెలల అద్దె బకాయిలు విడుదల

### వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా బిసి గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల భవితను ఉన్నతంగా తీర్చిదిద్దాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. కాస్మటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల అకౌంట్‌లోకి వేయనున్నట్టు తెలిపిన మంత్రి.. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, వసతి అందించాలన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధనుపెట్టి.. హెల్త్ ప్రొఫైల్ తయారుచేయాలన్నారు. బిసి సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎంజెపి సెక్రటరీ బడుగు సైదులు, ఎంబిసి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఇవో అలోక్ కుమార్, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ ఇందిర పాల్గొన్నారు. గురువారం నుంచి 2025-26 విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి నాణ్యమైన విద్యతో పాటు ఆరో గ్యకరమైన ఆహా రం, వసతి సదు పాయాలు కల్పిం చాలని మంత్రి అధికారులను ఆదే శించారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్న తమైన ప్రమాణాల విద్యను అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన, విద్యాబోధనలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు. ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డన్స్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ విద్యార్థుల భవితవ్యం కోసం శాయశక్తుల కృషి చేయాలన్నారు. దేశం గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. రేపటి భవిష్యత్ నేటి విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, బిసి సంక్షేమ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగునెలల అద్దె బకాయిలు విడుదల చేసిందని.. భవనాల యజమానులతో సంప్రదించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాఠశాలలో, హాస్టల్‌లో పరిశుభ్రత పాటించాలని, దోమల నుంచి రక్షణ కోసం నెట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, వసతి సామాగ్రి వెంటనే అందించాలని మంత్రి సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు వారి కాస్మటిక్ చార్జీలు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని.. ఇందుకు సంబంధించి విద్యార్థులు అందరికీ బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ.. వారి నెలవారి ఆరోగ్య పట్టికను సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంతో ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో 10వ తరగతి, ఇంటర్ ఫలితాల్లో బిసి గురుకులాలు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఫస్ట్ ప్లేస్‌లో ఉండేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## నేడు దోస్త్-2025 రెండో విడత సీట్ల కేటాయింపు

### 35,954 మంది రిజిస్టర్.. 46,886 మంది వెబ్‌ఆప్షన్లు

### 18లోపుగా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడానికి నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) -2025లో రెండో విడత సీట్ల కేటాయింపు నేడు(శుక్రవారం) చేయనున్నారు. ఇప్పటికే మొదటి విడత సీట్ల కేటాయింపు చేయగా.. అందులో 41,285 మంది కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. రెండో విడతలో రిజిస్ట్రేషన్స్‌కి అవకాశం ఇవ్వగా.. వారిలో ఫీజు చెల్లించిన వారు వెబ్ ఆప్షన్లను ఇచ్చిన వారిని నేడు సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. రెండో విడతలో 35,954 మంది రిజిస్టర్ చేసుకోగా వారిలో 33,409 మంది ఫీజును చెల్లించారు. 34,276 మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. రెండో విడతలో 46,886 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారికి నేడు సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీటు పొందిన వారు ఈ నెల 18 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మూడో విడత రిజిస్ట్రేషన్లను ఈ నెల 13 నుంచి 19 వరకు అవకాశం కల్పించారు దోస్త్ అధికారులు. దరఖాస్తు సమయంలోనే వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈనెల 23న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు ఈ నెల 23 నుంచి 28 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. అన్ని ఫేజుల్లో సీట్లు పొందిన వారు ఈ నెల 24 నుంచి 28 వరకు ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. జూన్ 30 నుంచి సెమిస్టర్-1 క్లాసులను ప్రారంభించనున్నారు. మొదటివిడతలో 89,468 మంది రిజిస్టర్ చేసుకోగా .. వారిలో 83,119 మంది ఫీజు చెల్లించారు. అందులో 77,012 మంది దరఖాస్తు చేశారు. వారిలో 65,190 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. అందులో 60,428 మందికి సీట్ల కేటాయింపు చేశారు. కాలేజీల్లో సీటు అలాట్ అయిన వారిలో మంగళవారం మధ్యాహ్నం వరకు 41,285 మంది సెల్ఫ్ రిపోరింగ్ చేశారు.

## ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాల్సిందే

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌తో మున్నూరుకాపు నేతల భేటీ

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను ఎప్పుడు ఏ పదవులు ఇచ్చి ఉపయోగించుకోవాలో.. అప్పుడు వారికి అవకాశాలు ఇచ్చి వారి సేవలు తీసుకొంటుందని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సామాజిక న్యాయం కోసం పాదయాత్ర చేయడమేకాదు తెలంగాణలో కులగణన చేసి దేశంలో కులగణన జరపడానికి మార్గదర్శిగా నిలిచారని, అన్ని సామాజికవర్గాల రాజకీయ అభ్యున్నతి కోసం మన నాయకుడు పాటు పడుతున్నారని అన్నారు.

గురువారం 33 జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన మున్నూరు కాపు సంఘం నాయకులు మున్నూరకాపు సామాజికవర్గానికి చెందిన ఆదిశ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గాంధీభవన్ వచ్చిన నాయకులతో ఆయన సమావేశయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంచి భవిష్యత్ ఉందని అధినాయకత్వం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొంటుందని మహేష్‌కుమార్ మున్నూరు కాపులను సముదాయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్‌కు, ఎఐసిసి చీఫ్ మల్లి కార్జునఖర్గే దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని హామిచ్చారు.

# సెరికల్చర్‌పై గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అందని కేంద్ర నిధులు

### నియామకాలతో పట్టుపురుగుల సాగు బలోపేతం

### రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** సెరికల్చర్‌పై గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సెంట్రల్ ప్రభుత్వం నుంచి నిధులు పొందలేక పోయామని రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు పెంచడానికి ఎంతగానో తోడ్పాటు నిచ్చే ఈ సాగును ప్రోత్సహిస్తామని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. గురువారం బిఆర్కే భవన్‌లోని రైతు కమిషన్ కార్యాలయంలో చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు భవానీరెడ్డి, గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్ తో సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ అధికారులు సమావేశమయ్యారు. సెరికల్చర్ డిపార్టు మెంట్‌లో త్వరగా నియమాకాలు చేపట్టేందుకు ప్రభుత్వంకు సూచిస్తామని ఆయన వివరించారు. గత పదేండ్ల కాలంలో సెరికల్చర్ డిపార్ట్ మెంట్ నిర్లక్ష్యానికి గురైందని, నియామకాలు చేపట్టకపోవడం, నిధులు కేటాయించక పోవడంతో సెరికల్చర్ విభాగం నిర్వీర్య పరిస్థితికి వచ్చిందని అధికారులు కమి షన్ దృష్టికి తీసుకొచ్చారు. ఇక గత ప్రభుత్వంలో హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో సెరికల్చర్‌ను కలపడం వల్ల సెరికల్చర్ మనుగడకే ప్రమాదంగా మారిందని వివరించారు. జిల్లా స్థాయిలో కూడా అధికారుల కొరత తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్రంలో పట్టుపురుగుల సాగులో మంచి లాభాలున్నా.. పట్టించుకోలేదని, పట్టు పరుగుల సాగుతో రైతులు లాభపడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కమిషన్ చైర్మన్, సభ్యులకు సెరికల్చర్ అధికార యంత్రాంగం వివరించింది. ముఖ్యంగా సెరికల్చర్ డిపార్ట్ మెంట్‌లో గత కొన్నేళ్లుగా నియామకాలు చేపట్ట లేదని, రాష్ట్రవ్యాప్తంగా సెరికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగుల సంఖ్య 60 మందే వున్నారని తెలి పారు. సెంట్రల్ సిల్క్ బోర్డు ద్వారా పట్టు పురుగుల సాగుకు నిధులు కూడా తీసుకోవచ్చని, తెలంగాణలో సిల్క్ దుస్తువుల డిమాండ్ ఉందని తెలిపారు. సెరికల్చర్ అధికారులు తెలిపిన వివరాలను విన్న రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్.. సెరికల్చర్ డిపార్మెంట్ లో పేరుకుపోయిన సమస్యలు, అభివృద్ధి చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి హామీ ఇచ్చారు.



అభివాదం చేస్తున్న రాజారాంయాదవ్, మేకల రాములుయాదవ్, తదితరులు

## యాదవ, కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలి

### లేకుంటే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిస్తాం

### యాదవ కురుమ సంఘాల జెఎసి

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** యాదవకురుమలకు మంత్రి పదవి కేటాయించకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి. రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం మధ్యాహ్నం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో యాదవకురుమ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించిన యాదవుకురుమలకు కాంగ్రెస్ పార్టీ మొండి చేయి చూపించిందని ఆరోపించారు. ప్రభుత్వ పదవులను పక్కన పెడితే కనీసం నామినేటెడ్ పదవుల్లోనూ యాదవ కురుమలకు స్థానం కల్పించకుండా యాదవ కురుమలను అవమానించారని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని ఇప్పటివరకు యాదవ కురుమలు మంత్రిగా లేని క్యాబినెట్ లేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరోవైపు యాదవకురుమలకు మంత్రి పదవి కేటాయించాలని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దలు దిగి రాకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈనెల 27న ఇందిరాపార్కు దగ్గర నిర్వహిస్తున్న యాదవకురుమల ఆత్మగౌరవ సభకు జెండాలు, అజెండాలు పక్కనపెట్టి సంఘాలకు అతీతంగా హైదరాబాద్ కు యాదవ కురుమలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాములు యాదవ్ విజ్ఞప్తి చేశారు. యాదవులు పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలని యాదవులను ఆదరిస్తే కాంగ్రెస్ పార్టీని అక్కున చేర్చుకుంటారని అన్నారు.

## ఆటో మీటర్‌చార్జీలు పెంచడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఆటో మీటర్‌చార్జీలు, రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డుతోపాటు ఇతర పెండింగ్ లోఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తెలిపారు. జీహెచ్‌ఎంసీ, ఓఆర్‌ఆర్ పరిధిలో కొత్తగా ఆటోరిక్షా పర్మిట్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ జిఓ జారీ చేసేందుకు కృషి చేసిన కూనంనేని సాంబశివ రావుకు తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు గురువారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ నేతలు సిహెచ్ జంగయ్య, ఎండి ఒమర్ ఖాన్, ఎస్కె లతీఫ్, ఎం శ్రీనివాస్ (ఎఐటియుసి), వి ప్రవీణ్, లింగం (టియుసిఐ), వి మారయ్య, మహేష్ (బిఆర్‌టియు,) పి శ్రీకాంత్, అజయ్‌బాబు (సిఐటియు), పి యాదగిరి (టీఎస్టీయూసీ) పాల్గొన్నారు. జేఏసీ కన్వీనర్ బి వెంకటేశం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ఆటో మీటర్‌చార్జీలు పెంచడం, ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ రూ.12.000 ఆర్థిక సహాయం, ఆటో రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఓలా, ఊబర్, రాపిడోల నుండి డ్రైవర్లను రక్షించడానికి ప్రభుత్వమే ఒక యాప్‌ను రూపొందించడం వంటివి తక్షణమే పరిష్కరించడానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రితో చేర్చించి పరిష్కారానికి కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

**అహ్మాదాబాద్ విమాన ప్రమాదంపై కూనంనేని తీవ్ర దిగ్భ్రాంతి**

గుజరాత్ రాష్ట్రం అహ్మాదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారికి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేశారు. విమానం పడిన భవనంలో నివసిస్తున్న మెడికల్ విద్యార్థు సైతం చనిపోవడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. . చనిపోయిన ప్రయాణికులకు, విద్యార్థులకు, సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కూనంనేని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇప్పటికైనా దేశ పౌర విమానయాన శాఖ కట్టుదిట్టమైన నిర్వహణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# పంచాయతీ ట్రాక్టర్లకు సైతం డీజిల్ లేని దుస్థితి

### పంచాయతీలకు 16 నెలలుగా నిధులు అందడం లేదు: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్ 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గ్రామ పంచాయతీలకు గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను ఉన్నతాధికారులకు అప్పగించేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మారితే మార్పు వస్తుందని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, అయితే ఇప్పుడు గ్రామాల్లో కనిపిస్తున్న ఈ దుస్థితేనా ఆ మార్పు? అని హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు.

'ఇది మార్పు కాదు, ఏమార్పు' అంటూ ఆయన తన పోస్టులో ఎద్దేవా చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలకు క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మాత్రం గ్రామాలకు నిధుల కటకట ఏర్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ నిధుల కొరత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కర్షకుల ప్రయోజనార్థం కొత్త వ్యూహాలు అమలు చేయాలి



వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, పాత్రికేయుడు పాశం యాదగిరి, మాజీ ఐఎఎస్ వి. నాగిరెడ్డి, పూర్వ ఉపకులపతి రఘువర్ధన్‌రెడ్డి తదితరులు

### వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్ అత్తాపూర్) జూన్ 12, ప్రభాతవార్త :** వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం రాజేంద్రనగర్‌లోని విశ్వ విద్యా లయం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతి థిగా హాజరైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం 'అద్భుతమైన వార సత్వం, భవిష్యత్తు సవాళ్లు'పై ఆయన ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చాక దేశ ఆహార అవసరాలు తీర్చే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాల్లోనూ వ్యవసాయ విశ్వవిద్యా లయాలు ఏర్పడ్డాయని, అందులో భాగంగానే హైదరాబాద్‌లోనూ 1964లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పా టైందారు. ఆ విశ్వవిద్యా లయం రూపొం దించిన ఎన్నో వంగడాలు దేశ వ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. దేశం లో అమలుచేసిన భూసంస్కరణలు, హరిత విప్లవాలు సత్ఫలితాలు ఇచ్చినప్పటికీ కొన్ని అసమానతలకు కారణం అయ్యాయని కోదండరాం వివరించారు. ప్రత్యేక తెలంగాణ సహకార మైనందున సన్న, చిన్నకారు రైతాంగ సమస్యలపై ప్రత్యేకదృష్టి పెట్టా లని ఆయన విశ్వవిద్యాలయానికి సూచించారు. సన్న, చిన్నకారు రైతాంగానికి ప్రయోజనకరమైన నూతన వ్యూహాల్ని అనుసరించాలని కోదండరాం సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ మధ్య నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని కోదండరాం అభినందించారు. వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయం తీవ్రమైన మార్పు లకు లోను కానుందని ప్రముఖ పాత్రికేయుడు పాశం యాదగిరి అన్నారు. నేడు నకిలీ విత్తనాలు, ఎరువులతో రైతులు కుదేలవుతున్నారని, భూసారం క్షీణిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం తెలంగాణ సాంప్రదాయ పంటలు, చిరుధాన్యాలపై పరిశోధనలు చేసి రైతాంగానికి ఉపయోగపడాలని పాశం యాదగిరి సూచించారు. రైతు, వ్యవసాయం సుభిక్షంగా ఉండాలంటే వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాలు సమన్వయంతో పనిచేయాలని మాజీ ఐఏఎస్ వి. నాగిరెడ్డి అన్నారు. తెలంగాణ పరిస్థితుల నేపథ్యంలో సమర్థ నీటి యాజమాన్యం అత్యవసరం అని విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి డాక్టర్ రఘువర్ధన్ రెడ్డి అన్నారు. దేశంలో ఏర్పాటైన రెండవ వ్యవసాయ విశ్వవిద్యాలయ 61వ వ్యవస్థాపక దినోత్సవం తన హయాంలో నిర్వహించడం తనకు చాలా సంతోషాన్నిస్తుందని పిజెటిఎయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. తాను ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వ్యవస్థల్ని పునర్ వ్యవస్థీకరిస్తూ కొత్త విభాగాల్ని ఏర్పాటు చేశానన్నారు. ఈ సందర్భంగా 60 యేళ్ల విశ్వవిద్యాలయం ప్రస్థానానికి సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అలాగే ఒక విడియోను ప్రదర్శించారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత

### పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి నైతిక బాధ్యతగా భావించాలని టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచబాల కార్మిక దినోత్సవం స్పూర్తితో బాల బంగరు భవిష్యత్‌కు పునరంకితం కావాలని ఆయన కోరారు. బాల కార్మిక వ్యవస్థను శాశ్వతంగా అంతం చేయాలంటే చట్టాలతో పాటు సామాజిక చైతన్యం అవసరమని అన్నారు. విద్యాసంస్థల పనివేళలలో 18ఏళ్ళ వరకు ప్రతి బాలబాలికలు,యుక్తవయస్సు పిల్లలు బడిలో,కాలేజిలో విద్యాభ్యాసం కోసం ఉండాలని పనిలో ఉండకూడదని ఆయన అన్నారు. బాలల భవిష్యత్ కాపాడడం మన అందరి సామాజిక బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. బడీడుపిల్లలతో ఎవరు కూడా కూలీ పనులు చేయించకూడదని ఆయన కోరారు.

## కెసిఆర్ కుటుంబాన్ని చూసి ఘోషిస్తున్న అమరవీరుల ఆత్మలు

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 12,ప్రభాతవార్త:** కెసిఆర్ కుటుంబాన్ని చూసి అమర వీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయని,అక్రమంగా సంపాదించిన అవినీతి డబ్బు బలుపుతో కెటిఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. గురువారం సిఎల్‌పి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కెటిఆర్ సాఫ్ట్ వేర్ సంస్కారం ఇదేనా? నీ అయ్య నేర్పిన సంస్కారం ఇదేనా?! అని నిలదీశారు. కెటిఆర్ నీ అయ్య ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా? కల్వకుంట్ల కుటుంబం కంటే స్టువర్ట్ పురం దొంగలు నయం అని తీవ్ర పదజాలంతో విమర్శలు చేశారు. కెటిఆర్‌ను తిట్టాలంటే మాకు సంస్కారం అడ్డు వస్తోందని అన్నారు. ఏ శాఖను వదిలిపెట్టకుండా కల్వకుంట్ల కుటుంబం అడ్డదిడ్డంగా దోచుకుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమని ఆరోపణలు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిగ్గులేకుండా కేసీఆర్ వెంట తిరుగుతున్నాడని దుయ్యబట్టారు .వరంగల్ లో కబ్జా చేసి బిఆర్ఎస్ ఆఫీసు కట్టుకున్నారని ఆరోపించారు. నా పైన బిఆర్ఎస్ ప్రభుత్వం 36 కేసులు పెట్టి వేధించిందని అయన గుర్తుచేసుకున్నారు. ఇన్ని అక్రమాలు చేసిన కల్వకుంట్ల కుటుంబం ఇంకా జైలుకు వెళ్లడం లేదనే బాధ మాకుందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కక్ష సాధింపు చర్యలు వద్దు ఓపిక గా ఉండాలని మా సిఎం రేవంత్ రెడ్డి అంటున్నారని ఆయన తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి మంచితనం వల్లనే కల్వకుంట్ల కుటుంబం ఇప్పటి వరకు జైలుకు వెళ్లలేదని ఆయన అన్నారు. ఏనాటికైనా కల్వకుంట్ల కుటుంబం ఊచలు లెక్క పెట్టాల్సిందే..ఆంధ్ర ప్రదేశ్ లో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం జైళ్లకు పంపిస్తున్నారు.గుర్తు పెట్టుకోండి తిన్నది కక్కించడానికే కెసిఆర్ ను కాళేశ్వరం కమిషన్ విచారణకు పిలిచింది. తప్పు చేసిన వారు కమిషన్ ముందుకు వెళ్లాల్సిందే అని ఆయన అన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రపుల్ రామ్‌రెడ్డి

## 'గద్దర్ ఫిలిం అవార్డులను ఆంధ్ర సినిమాలకు ఇవ్వొద్దు'

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 12, ప్రభాతవార్త:** ప్రజాగాయకుడు గద్దర్ పేరిట ఇచ్చే గద్దర్ ఫిలిం అవార్డులను ఆంధ్ర సినిమాలకు ఇవ్వరాదని తెలంగాణ సినిమా వేదిక (టిసివి) డిమాండ్ చేసింది. ఈ మేరకు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, కోర్టుకు శుక్రవారం తమ వాదనలను వినిపించ బోతున్నామని, కోర్టు ద్వారా తెలంగాణ సినిమాకు న్యాయం జరుగుతుందనే తాము భావిస్తున్నామని వేదిక ప్రతినిధులు అశాభావం వ్యక్తం చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక గౌరవ అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్‌రాంరెడ్డి, కన్వీనర్ లారా, కో-కన్వీనర్ మోహన్‌బైరాగి మాట్లాడుతూ తెలంగాణ వచ్చి 12 సంవత్సరాలు అవుతున్నా, సినిమా రంగంలో ఆంధ్ర సినీపెద్దల ఆధిపత్యం ఇంకా కొన సాగుతున్నదని, ఏపి సిఎం చంద్రబాబునాయుడు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఏకమై తెలంగాణ సినిమా రంగానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపిం చారు.

# కెటిఆర్, కౌశిక్‌రెడ్డిపై సైబర్ పోలీసులకు కాంగ్రెస్ ఫిర్యాదు

### సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం తప్పదు

### సిఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశా రని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ సెక్రటరీకి కూడా కెటిఆర్,కౌశిక్‌రెడ్డిలపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే,ప్రజలే ఆయనకు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కెటిఆర్ సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని సామాజిక మాధ్యమాల్లో కౌశిక్‌రెడ్డి అనుచిత పోస్టులు పెట్టారని ఫిర్యాదు చేశామని వివరించారు. ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వీరిద్దరి చర్యలు ఉన్నాయని ఆయన అభ్యంతరం తెలిపారు. రాజకీయాల్లో సున్నితంగా ఉండే వాతవార్ణం దెబ్బతీసేందుకు కెటిఆర్‌కు ఉబలాటం ఎక్కువగా ఉందని ఆరోపించారు. కెటిఆర్ చేసిన తప్పులకు జైలు కు వెళ్ళే రోజు వస్తుందని జోస్యం చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ ప్రభుత్వం లెక్కా కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని ఆయన అన్నారు. జరిగిన తప్పులపై చట్టపరంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కెటిఆర్ గత ప్రభుత్వ అసెంబ్లీలో సంస్కారం గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ను తిట్టొద్దని నీతులు చెప్పాడని గతంను గుర్తుచేసుకున్నారు.మరి ఇవాళ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నువ్వు మాట్లాడుతున్నా భాష ఎలాంటిదో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.ఆనాడు నీతులు చెప్పిన కేటీఆర్ ఇప్పుడు, రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకుని తిడుతున్న మాటలకు సమాధానం చెప్పాలి. తెలంగాణను దోచుకున్న దోపిడిదొంగల కుటుంబం, కల్వకుంట్ల కుటుంబ అని ఆయన అభివర్ణించారు. రేవంత్ రెడ్డి రైతు బిడ్డా, ప్రజల పక్షాన ప్రతిపక్ష నేతగా పోరాటం చేసి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. కెటిఆర్ నువ్వు ఇలాగే మాట్లాడితే నిన్ను రోడ్లమీద బట్టలు ఊడదీసి కొడతారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.కెటిఆర్ చూసుకుని సోషల్ మీడియాలో రెచ్చిపోతున్న కొందరు బిఆర్ఎస్ నేతలకు తగిన గుణపాఠం చెప్తాం అని హెచ్చరించారు.నువ్వు చేసిన తప్పులను, తప్పుడు టీడీఆర్ లను బయటపెట్టి నీ అవినీతి, చీకటి పనులను బట్టబయలు చేస్తాం అని హెచ్చరించారు.తెలంగాణ కోసం కెసిఆర్ చేసింది ఏమి లేదు, ప్రజా పోరాటం తోనే తెలంగాణ వచ్చింది.తెలంగాణ అమరవీరులను అవమానించిన చరిత్ర కెసిఆర్‌ది.కెటిఆర్ భేషరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణలు చెప్పాలి.కౌశిక్ రెడ్డి లాంటి నేతలు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలే బట్టలు ఊడదీసి కొడతారు.చట్టానికి ఎవరూ అతీతులు కారు, ఎవరైనా కమిషన్ ముందు హాజరు కావాల్సిందే అని ఆయన అన్నారు.

13- 5pg 9 Cheli.qxd:13- 5pg 9 Cheli.qxd 1/1/02 5:58 AM Page 1



# అరవడానికో దిండు !

**ఒక్కసారి 'ఛ ఈరోజే బాగాలేదు' అనిపిస్తుంది. అనవసరంగా ఆఫీసులో మాటలు పడట కాలేజీలో చీవాట్లు, అయినవాళ్లతో గొడవ...**




ఇలాంటప్పుడు కోపం, విసుగు వచ్చేస్తాయి కదా! ఆ సమయంలో గట్టిగా అరిచేయాలి అనిపిస్తుంది. ఎవరినో అరిస్తే ఎవరు ఊరుకుంటారండి? పోనీ ఎక్కడికైనా వెళ్లి అరుద్దామంటే చూసినవాళ్లంతా పిచ్చోళ్లు అనుకుంటారు. ఇంకేం చేస్తాం? ఆ కోపాన్నీ బాధనీ లోలోపలే అణచిపెడతాం. అదీ ఆరోగ్యానికి మంచిది కాదు అందుకే 'స్క్రీమింగ్ పిల్లో ట్రెండ్'ని అనుసరించండి. అంటే ఏమీలేదు. దిండులోకి ముఖాన్ని పెట్టి గట్టిగా అరిచేయడమే. దీనితో శబ్దం బయటికి రాదు, ఎవరో ఏదో అనుకుంటారన్న బెంగా ఉండదు. నిజానికి ఇలా అరవడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. కోపం, ఆందోళన, బాధ... వంటి భావోద్వేగాలు మన మనసుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వాటిని బయటికి పంపేయాలి. లేదంటే మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ఒకసారి అరిచేసామో మనసే కాదు శరీరం నుంచీ టెన్షన్ పోతుంది. నెగెటివ్ ఆలోచనలన్నీ మెదడుకు విశ్రాంతి దొరుకుతుంది. పాతవాటికి తెరపడి సరికొత్త ఆలోచనలు మొదలవుతాయి. అన్నింటికీ మించి ఎవరిమీదా ఈ కోపం వెళ్లదు కాబట్టి, బంధాలు దూరమవ్వవు. ఎన్ని లాభాలు కదా... ఇది గుర్తించాయి కాబట్టే సంస్థలూ ప్రత్యేకంగా స్క్రీమింగ్ పిల్లోలను మార్కెట్లోకి తెచ్చాయి. బాగుంది... ప్రయత్నించేద్దాం అనుకుంటున్నారా... పర్లేదు. అయితే దాని వద్దు అని అంటున్నారు మానసిక నిపుణులు. ఎప్పుడో ఒకసారి అయితే ప్రయత్నించొచ్చు. తరచూ దిండు వస్తోంటే నిపుణుల సలహాలు తీసుకోవడం, ధ్యానం, ఆర్ట్, మ్యూజిక్, వ్యాయామం వంటి థెరపీలను ప్రయత్నించడం మంచిది. ▫

## తెలుసుకుందాం..



కమలా సోహోని.. సైంటిఫిక్ విభాగంలో పిహెచ్‌డి చేసిన మొదటి భారతీయ మహిళ. అప్పుడు ఐఐఎస్సీ డైరెక్టర్‌గా ఉన్న ప్రొఫెసర్ సివి రామన్ దగ్గర చదివిన మొదటి విద్యార్థిని కూడా ఈమేనట. కమలలోని ప్రతిభను మెచ్చి మరిన్ని పరిశోధనలు చేయడానికి ఆమెకు అనుమతి ఇచ్చారట. మొక్కల్లోని ప్రతి కణంలోనూ ఆక్సీకరణకు తోడ్పడే 'సైటోక్రోమ్-సి' అనే ఎంజైమ్ ఉంటుందని కనుగొన్నారీమె.

# సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహిస్తూ..



**ఆమె చదివింది పీహెచ్.. ప్రముఖ ప్రభుత్వ రంగ పరిశోధన సంస్థలో శాస్త్రవేత్తగా ఉద్యోగం.. నెల తిరిగేసరికి లక్షల కొద్దీ జీతం.. బంగారం లాంటి ఈ ఉద్యోగాన్ని ఎవరైనా వదులుకుంటారా? కానీ కామినీ సింగ్ వదులుకుంది. ఎందుకంటే ఉదయం నుండి సాయంత్రం నాలుగ్గోడల మధ్య ల్యాబ్‌లోనే గడపడం ఆమెకు సంతృప్తినివ్వలేదు. అందుకే ప్రయోగశాలను వదిలి పంట పొలాల్లోకి అడుగుపెట్టింది.**

ప్రభుత్వోద్యోగానికి రాజీనామా చేసి రైతులతో మమేకమైంది. ప్రస్తుతం ఓవైపు రైతులను సేంద్రీయ వ్యవసాయం దిశగా ప్రోత్సహిస్తూనే.. మరోవైపు మునగాకుతో ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులెన్నో తయారుచేస్తోంది.. అందుకే అందరిలో ఆరోగ్య స్పృహ పెరుగుతోంది. అసలు శాస్త్రవేత్తగా ఉన్న కామిని.. వ్యాపారవేత్తగా మారాలని ఎందుకనుకుంది? పిహెచ్‌డి చేస్తున్నప్పుడే..! ఈ రోజుల్లో ఎంతోమంది మహిళలు వ్యవసాయ రంగంలో కూడా అడుగుపెట్టి అద్భుతాలు సృష్టిస్తున్నారు. డాక్టర్ కామినీ సింగ్ ఇదే కోవకు చెందుతుంది. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన ఆమె.. వ్యవసాయ విద్యలో మాస్టర్స్ పూర్తిచేసింది. ఆపై లక్నోలోని ఫర్ సబ్ ట్రాపికల్ హార్టికల్చర్ (సిఐఎస్‌హెచ్) అనే ప్రభుత్వ రంగ పరిశోధనలో శాస్త్రవేత్తగా ఉద్యోగం సంపాదించింది. కొన్నేళ్ల తర్వాత అలహాబాద్ యూనివర్సిటీలో 'హార్టికల్చర్' పీహెచ్‌ఎలో చేరింది.

**ఓవైపు ఉద్యోగం చేస్తూనే..** మళ్లీ పీహెచ్‌ఎ చేశాను. ఇందులో భాగంగా కేంద్రీయ వ్యవసాయం, సాంకేతిక వ్యవసాయంపై క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేశాను. ఈ సమయంలో స్థానిక రైతులను కలుసుకునే అవకాశం నాకొచ్చింది. ఇలా పంట పొలాలకు వెళ్లినప్పుడే జామ చెట్లు అంటుకట్టడం చూశాను. ఆ పంట మొత్తం అంటుక్టడంలో నేను, మా పిహెచ్‌డి బృందం రైతులకు సహాయం చేశాం. దీంతో పంట ఉత్పత్తి పెరిగి వారికి లాభాలొచ్చాయి. అయితే ప్రయోగశాలలకు మాత్రమే పరిమితమైన అత్యాధునిక వ్యవసాయ పద్ధతుల గురించి.. క్షేత్రస్థాయిలో ఉన్న రైతులకు ఏమాత్రం అవగాహన ఉండట్లేదన్న విషయం పిహెచ్‌డి పూర్తయ్యే సరికి నాకు అర్థమైంది. ఈ గ్యాప్ పూడ్చాలని, సరికొత్త వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలన్న నిర్ణయానికొచ్చా. అందుకే డాక్టరేట్ పట్టా పుచ్చుకోగానే ఉద్యోగానికి రాజీనామా చేసి.. పంట పొలాల్లోకి అడుగుపెట్టా.. అంటోంది కామిని.

**'నువ్వు తప్పు చేస్తున్నావ్' అన్నారు!** నెల తిరిగేసరికి లక్షల కొద్దీ జీతం వచ్చే ప్రభుత్వోద్యోగం వదులుకోవడమంటే మాటలు కాదు. ఆ తదనంతర పరిస్థితుల్ని ఎదుర్కొనే ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉండాలి. నా నిర్ణయం విని చాలామంది 'మంచి ఉద్యోగాన్ని వదులుకొని నువ్వు తప్పు చేస్తున్నావ్.. ఆ తర్వాత ఎదురయ్యే పరిస్థితులను తట్టుకోలేవు' అన్నారు. కానీ నాపై నాకు పూర్తి నమ్మకముంది.. అందుకే వెనక్కి తగ్గలేదు. ఆపై 'జైవిక్ వికాస్ కృషి సంస్థ' పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించా. ఈ వేదికగా స్థానిక రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించడం మొదలుపెట్టా. అయితే దీన్ని ఆచరణలో పెట్టాలంటే పంట ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల రైతులకు లాభసాటిగా అనిపించలేదు. దాంతో ఈ చిట్కాలను అనుసరించడానికి ఎవరూ ముందుకు రాలేదు. అలాగని నేను వాళ్లపై ఒత్తిడి తీసుకురాలేదు. కానీ తక్కువ ఖర్చుతో లాభాలు కురిపించే పంటను మాత్రం రైతులకు పరిచయం చేయాలనుకున్నా. ఈ కారణంగానే పీహెచీలో భాగంగా మునగ పంటపై పరిశోధనలు చేసి నేను సమర్పించిన థీసిస్ పేపర్లు గుర్తొచ్చాయి... దాంతో మరో ఆలోచన లేకుండా మునగ సాగు, ఈ పంట ద్వారా వచ్చే లాభాల గురించి రైతులకు వివరించండి. ఈ పంట సాగుకు వాళ్ళు అంగీకరించడంతో నాలో ఉత్సాహం రెట్టించింది.. అని చెబుతోంది కామిని.



**మునగాకుతో.. 22 ఉత్పత్తులు!** స్థానిక రైతుల సహకారంతో తక్కువ ఖర్చు, ఎక్కువ పంట ఉత్పత్తి ఉన్న మునగ సాగును ప్రారంభించిన కేంద్రం.. మునగాకుతో ఆరోగ్యకరమైన ఆహారోత్పత్తులను తయారుచేయాలన్న ఆలోచన చేసింది. ఇదే 2019లో 'డాక్టర్ మోరింగా' అనే సంస్థకు ఊపిరి పోసింది. మునగ పంటనే ఎందుకు ఎంచుకోవాలంటే. ఈ పంట సాగు కోసం ఎలాంటి రసాయనాల అవసరం ఉండదు. ఏ వాతావరణంలోనైనా తక్కువ ఖర్చుతో దీన్ని పండించచ్చు. పైగా ఇందులో ఆరోగ్యాన్నిచ్చే గుణలెన్నో ఉన్నాయి. మునగాకు, మునక్కాడలు, దీని బెరడు.. ఇలా ఈ చెట్టు అణువణువునా పోషకాలెన్నో నిండి ఉన్నాయి. అందుకే వీటిని వివిధ రకాల మందుల తయారీలో వాడుతుంటారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే నేను కూడా మునగాకుతో ఆరోగ్యాన్నిచ్చే వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయాలనుకున్నా. ఈ కోరనే రైతుల నుంచి మునగాకును సేకరించి.. ప్రత్యేక ఉత్పత్తులను ఎండబెట్టి, పొడిచేసి.. పలు రకాల ఉత్పత్తులను తయారుచేస్తున్నా.. అంటోన్న కామిని.. ప్రస్తుతం తన సంస్థ ద్వారా మునగాకు పొడితో పాటు మునగాకుతో సప్లిమెంట్లు, సబ్బులు, నొప్పి నివారణ నూనె, హెయిర్ ఆయిల్, కుసుమలు/బిస్కెట్లు.. సుమారు 22 రకాల ఉత్పత్తులను తయారుచేస్తున్నారు. ▫

# మార్గదర్శకుడిగా నాన్న



**తండ్రులు పిల్లల పెంపకంలో చురుగ్గా పాలుపంచుకోవడం వల్ల వివిధ అంశాలలో తెలివితేటలతో వ్యవహరించడం, భావోద్వేగాల నియంత్రణ, విలువలు ఒంట పట్టించుకోవడం.. మొదలైన విషయాల్లో చిన్నతనం నుంచే పిల్లలు మరింత నేర్పరులుగా తయారయ్యే అవకాశం ఉంటుంది**

నిపుణులు చెబుతున్నారు. నాన్ననే మార్గదర్శకుడిగా చూస్తారు. వెంటతీసుకెళితే.. చాలామంది చిన్నతనంలో తండ్రి ఎక్కడికి వెళ్తే అక్కడికి తామూ వస్తామంటూ మారాం చేస్తుంటారు. అయితే అలాంటి సందర్భాలలో కొన్ని చోట్లకైనా పిల్లల్ని తీసుకెళ్లడం వల్ల సమాజంలో తమ తండ్రి ఎలా ప్రవర్తిస్తున్నారన్న విషయాన్ని పిల్లలు గ్రహించగలుగుతారు. దాన్నిబట్టి నలుగురిలో ఎలా మాట్లాడాలో, ఎలా ప్రవర్తించాలో వారికి కూడా ఒక అవగాహన వస్తుంది. కాబట్టి పిల్లల్ని సాధ్యమైనంత వరకు తమ వెంట తీసుకెళ్లడం మంచిది. అలాగే వీలైనప్పుడల్లా పిల్లల్ని తండ్రి సంరక్షణలో వదిలేయడం మంచిదే. ఫలితంగా వారి నుంచి కొత్త కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం దొరుకుతుంది.

**పెరిగే అవగాహన..** సాధారణంగా తండ్రితో కూతురికి అనుబంధం కాస్త ఎక్కువగానే ఉంటుంది. అయితే అమ్మాయిలు తండ్రులతో ఎక్కువ క్లోజ్‌గా ఉండడం వల్ల వారు ఎదుర్కొనే భావోద్వేగాలు, ఒత్తిళ్లు.. వంటివి దగ్గర్నుంచి గమనించే అవకాశం ఉంటుంది. దీంతో వారికి ఇలాంటి విషయాలపై అవగాహన పెరుగుతుంది. తద్వారా జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు సులభంగా వాటిని అధిగమించగలుగుతారని

దాంతో మానసిక ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదని నిపుణులు చెబుతున్నారు.

**మార్గదర్శకుడిగా....**

తల్లి మాదిగానే తండ్రి పెంపకం వల్ల కూడా పిల్లలకు కష్టసుఖాలు, బరువు-బాధ్యతలు, ప్రేమానుబంధాలు.. మొదలైనవన్నీ చిన్నతనం నుంచి అలవడతాయి. ఎదుగుతున్న కొద్దీ వీటన్నింటిపై పిల్లలకు పూర్తి అవగాహన ఏర్పడే అవకాశం ఉంటుంది. చిన్నప్పట్నుంచీ ఇలాంటి ఎన్నో విషయాలను తండ్రులను చూసి నేర్చుకోవడం వల్ల క్రమంగా తండ్రులే వారికి మార్గ దర్శకులుగా మారే అవకాశం ఉంటుంది. ఫలితంగా కెరీర్‌లో, సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకో గలుగుతారు. తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చ గలుగుతారు. తద్వారా తండ్రికి తగ్గ పిల్లలుగా పేరు సంపాదించు కుంటారు. ▫

# చిటికెలో బిస్కెట్లు ..

బిస్కెట్లలో **బోలెడన్ని రకాలుంటాయి కదూ!** తమ తమ ఇష్టాలను బట్టి నచ్చేవి కొనుక్కుంటారు. అంతే తప్ప బిస్కెట్లు మన తయారు చేసుకోవడం కొంచెం తక్కువ. ఈ గోధుమపిండితో చేసే డైజెస్టివ్ బిస్కెట్లు చాలా సులువుగా ఇంట్లోనే చేసుకోవచ్చు. దీని కోసం స్వచ్ఛమైన గోధుమపిండి అరకిలో, పలు, పంచదార, రవ్వ, ఎండు కొబ్బరి ఒక్కోటీ కప్పు చొప్పున, సోంపు ఒకటిన్నర స్పూన్, నెయ్యి 3 టేబుల్ స్పూన్లు తీసుకోవాలి. ఒక పాత్రలో ఈ పదార్థాలు అన్నిటినీ వేసి బాగా కలపాలి. మెత్తటి ఈ పిండితో కొంచెం మందమైన రొట్టెలు చేయాలి. దాని ఈద గ్లాసు లేదా మూతతో నొక్కి గుండ్రటి ఆకృతులు వచ్చేలా కట్ చేయాలి. వాటి మీద ఫోర్క్‌తో గుచ్చి, రంధ్రాలు చేయాలి అన్నీ పూర్తయ్యాక. కాగుతున్న నూనెలో వేయించుకుంటే సరి. కరకరలాడే బిస్కెట్లు తయారైపోతాయి. ఇవెంతో రుచీ, ఆరోగ్యం కూడా. నిచ్చతే మీరూ చేసి చూడండి. పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టంగా తింటారు. ఇవి చాయ్‌లోకి మరింత బాగుంటాయి. ▫



# నిమ్మను పెంచేయొచ్చు..

నిమ్మ రుచిలోనే కాదు.. ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలోనూ మేటి. దీన్ని పెంచు కోవడమూ సులువే. **అదెలాగో తెలుసుకుందామా!** పరిమాణాలను బట్టి నిమ్మలో బోలెడు వెరైటీలు ఉన్నాయి ఇవి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాయి. 19వ శతాబ్దంలో విటమిన్ సి లోపం వల్ల వచ్చే స్కర్వీ వ్యాధిని నివారించడానికి బ్రిటిష్ నావికులకు రోజువారీ ఆహారంలో భాగంగా నిమ్మకాయలు ఇచ్చేవారట.

**ఎలా పెరుగుతుందంటే...** నిమ్మ సాధారణంగా చిన్నగా గుబురుగానే కాదు... మధ్యస్థ ఎత్తు వరకూ ఎదుగుతుంది. సువాసన కలిగిన ఆకులు, తెల్లటి పువ్వులు, పసుపు పచ్చ రంగు కాయలతో నిండుగా కనిపిస్తాయి. ఇది వదులుగా ఉంటే సారవంతమైన ఇసుక కలిసిన మట్టి నేలల్లో దీన్ని నాటుకోవాలి, కుండీల్లో పెంచాలనుకుంటే మట్టిలో కాస్త కంపోస్ట్ కూడా కలపాలి. మొక్క చిన్నగా ఉన్న ప్పుడే సరైన మందులు అందించాలి. మూడు నెలలకోసారి సేంద్రియ ఎరువు ఎస్పీకేను అందించాలి. ఆకుల పచ్చదనం, పండ్ల పరిమాణం తగ్గినప్పుడు మైక్రో న్యూట్రియంట్స్ కూడా అందించాలి. వారంలో కనీసం ఐదారు సార్లైనా నీళ్ల పోయాలి. వేసవిలో ఈ అవసరం కాస్త ఎక్కువగా ఉంటుంది. అలాగని నీరు నిలిచే చోట నాటితే సరిగ్గా పెరగదు. దీనికి కనీసం ఆరేడు గంటల ప్రత్యక్ష సూర్యకాంతి, తగినంత గాలి ప్రసరణ అవసరం. నిమ్మ విత్తనాలు, అంటుకట్టడం ద్వారా ఈ మొక్కను సాగు చేయవచ్చు. లైమ్ మొక్కలను తెల్లపురుగు, బూడిద తెగులు ఎండుగడ్డి ఇబ్బంది పెడతాయి. వీటిని అరికట్టడానికి వేపనూనె పిచికారీ చేయాలి. బయోపెస్టిసైడ్లు వాడొచ్చు. ఒకటి కంటే ఎక్కువ మొక్కలు నాటితే వాటి మధ్య గ్యాప్ ఉండేలా చూసుకోవాలి. ▫



**చెలి చిట్కా** ప్రతిగింజలను దంచి రెండు చెంచాల పొడిలో **2 గ్లాసుల చొప్పున పాలలో త్రాగితే బాలింతలకు పాలు వృద్ధి చెందును.** ▫

# జుట్టు సమస్యలకు కాకర !

**కాకరతో చేసిన వంటకాలు తినాలంటే అబ్బా.. చేదు అనుకోకుండా ఉండలేం. అయితే కాకరకాయ వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్న విషయం తెలిసిందే. కాకర వల్ల కేవలం ఆరోగ్యానికే కాదు..**



మన కురుల అందానికీ ఎంతో మేలు జరుగుతుంది. కాకర రసం తరచూ పట్టించడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయార వుతాయి. అలాగే దీనిలో ఉండే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయారవు తాయి. అలాగే దీనిలో ఉండే యాంటీమైక్రోబియల్ గుణాల వల్ల చుండ్రు, తలలో వచ్చే ఇతర ఇన్ఫెక్షన్లు దరి చేరకుండా ఉంటాయి. ఈ ప్రయోజనాలను పొందాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**జుట్టు రాలే సమస్యకు...** ఈ రోజుల్లోనఎంతోమంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం. ఈ క్రమంలో కాకర రసాన్ని ఉపయోగిస్తే ఈ సమస్య నుంచి బయటపడచ్చు. దీనికోసం అరకప్పుకాకర రసాన్ని తీసుకొని దానిలో చెంచా కొబ్బరి నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి పట్టించాలి. మాడుకు కూడా రాసి ఐదు నుంచి పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత ముప్పై నుంచి నలభై నిమిషాల పాటు ఆరనివ్వాలి. అనంతరం గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు అప్లై చేసుకోవడం ద్వారా జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుంది.

**చివర్లు చిట్లితే...** మన ఉపయోగించే హెయిర్‌కేర్ ఉత్పత్తుల్లోని రసాయనాలు, బయట కాలుష్యం ప్రభావం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం సాధారణ సమస్యగా మారిపోయింది. దీనిపై మనం తలస్నానం చేసే విధానం కూడా ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి సరిపడినంత కాకరకాయ రసాన్ని తీసుకొని కురులకు పట్టించాలి. 40 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చొప్పున చేస్తే.. మూడు వారాల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.



**చుండ్రు తగ్గించడానికి ....** కురుల విషయంలో తగినంత శ్రద్ధ వహించక పోవడం, పోషకాహారం తీసుకోక పోవడం, కాలుష్యం తదితర కారణాల వల్ల చుండ్రు సమస్య ఎదురవుతుంది. దీనికోసం కొద్దిగా జీలకర్ర తీసుకొని మెత్తటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని కాకర రసంలో కలిపి దాన్ని మాడుకు అప్లై చేసుకోవాలి. కొంతసేపు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు నుంచి మూడుసార్లు చేయడం ద్వారా చుండ్రు సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

**తెల్లజుట్టు సమస్యకు...** వివిధ కారణాల వల్ల కొంతమందిలో కుదుళ్ల వద్ద మెలనిన్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఫలితంగా చిన్నవయసులోనే జుట్టు తెల్లగా మారిపోతుంది. ఇలాంటి వారు తెల్ల వెంట్రుకలు కనపడకుండా చేయడానికి హెయిర్‌డైని వేసుకుంటూ ఉంటారు. వీటిలోని రసాయనాల వల్ల జుట్టు పాడయ్యే అవకాశం ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే కాకరను ఉపయోగించడం మంచిది. దీనికోసం సరిపడినంత కాకర రసాన్ని తీసుకొని దాన్ని వెంట్రుకల కుదుళ్ల నుంచి చివరి దాకా పట్టించి గంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజులపాటు చేయడం వల్ల తెల్లజుట్టు తగ్గుముఖం పడుతుంది.

**పొడిబారిన జుట్టుకు..** కాకర రసం, పెరుగు అరకప్పు చొప్పున తీసుకోవాలి. వీటికి రెండు చెంచాల నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కొంత భాగాన్ని మాడుకు పట్టించి కాసేపు మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. మిగిలిన భాగాన్ని వెంట్రుకలకు మొత్తం పట్టించి ముప్పై నిమిషాల పాటు అరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. ▫

# శాంతి బాట

మనుషుల మధ్య, దేశాల మధ్య సఖ్యత ఉండాలి కాని వైరం కాదు. మనం మాట్లాడే మాటలు ఎప్పుడు శాంతిగానే ఉండాలి. పరుషంగా ఉంటే లేని పోని అనర్థాలు వస్తాయి. అవే చిలికి చిలికి గాలి వానగా మారతాయి. అందుకే మాటలలో సౌమ్యం ఉండాలి అంటారు. ఇక దేశాలు కూడా అంతే మాటలు హద్దు మీరితే వాటికే నష్టం. "మీ రక్తం పారిస్తాం "అని ఒక దేశం అనడం ఎంత వరకు సమంజసం. అంటే వాళ్ళల్లో ఇంకా వైరం ఉంది అనేగా. కురు, పాండవుల మధ్య వైరం కూడదని శ్రీకృష్ణుడు చెప్పినశాంతి వచనాలు ఎందుకు కొరగకుండా పోయాయి. ధర్మరాజు సమ్మతించిన రారాజు దుర్యోధనుడు ససేమిరా అన్నాడు. శ్రీకృష్ణుడు నవ్వుతూ 'యుద్ధమే జరుగుగాక' అనే మాట నిజమైంది. అలా శాంతి బాట పట్టాల్సిన చోట యుద్ధం నెలకొంది. యుద్ధ భూమిలో తన బంధు, మిత్రులను చూచి పార్థుడు విచార వదనంతో ఉండగా శ్రీకృష్ణుడు బోధించిన భగవత్ గీత అర్జునుడిలో మార్పు తెచ్చింది. అల శాంతి మార్గం పట్టాల్సిన దాయాదులు వైరం తెచ్చుకున్నారు. ఫలితం కౌరవుల ఓటమి, పాండవుల విజయం జరిగింది. మనం ఇరుగు పొరుగు వారితో కూడా సౌమ్యంగానే మాట్లాడాలి. మనల్ని చూసి వాళ్ళు నేర్చుకోవాలి. పట్టు విడుపులు ఉండాలి. లేకపోతే రష్యా, ఉక్రెన్ యుద్ధం మాదిరి శాంతి లేక అశాంతి ఉంటుంది. ముఖ్యంగా మనకు రోజు వారి వైరం అత్తలతోనే ఉంటుంది. అత్త తన పెద్దరికం నిలుపుకోవాలి అని చూస్తే, కోడలు తన మాటే నెగ్గాలి అంటుంది. ఇద్దరి మధ్య మాటలు తార స్థాయికి చేరి ఒక చిన్న పాటి యుద్ధమే జరుగుతుంది. ఫలితంగా గృహాలలో శాంతి లేకుండా పోతుంది. ఒక దశలో అత్తలు కూడా, కోడలు మాట్లాడినా కూడా గంభీరంగా ఉంటారు. అది ఈ రోజులలో పని చేయదు. ఇద్దరి మధ్య ఎన్ని అభిప్రాయ బేధాలు ఉన్నా వాటిని తిరగదోసుకోకూడదు. కలసి, మెలసి ఉంటేనే అశాంతి పోయి శాంతి నెలకొంటుంది. శాంతి బాట మనకు, విశ్వం లోని అన్ని దేశాలకు ముఖ్యం. అందుకే " సర్వే జన సుఖి నో భ వంతు "అన్నారు.

– **కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# ఒకే బోర్డు ఎన్నో పనులు !





కాయగూరలు కట్ చేయాలంటే చాపింగ్ బోర్డుతో పాటు చాకు, స్లైసర్, వాటిని అమర్చుకోవ డానికి వేర్వేరు గిన్నెలు.. ఇవన్నీ అవసరమే! ఈ వస్తువులన్నీ ఒక్కొక్కటి ఒక్కో చోట అమర్చడం వల్ల కొన్నిసార్లు అవి దొరక్కపోవచ్చు. అలాకాకుండా అన్నీ ఒకే చోట అమర్చుకునే అవకాశం ఉంటే.. అదెలా సాధ్యమవుతుంది అనుకుంటున్నారా?

**మల్టీఫంక్షనల్ చాపింగ్ బోర్డుతో..** ఫొటోలో చూపినట్లుగా బాక్స్ మాదిరిగా ఉంటుందీ బోర్డు. పైన కాయగూరలు కట్ చేసుకోవడానికి వీలుగా చాపింగ్ బోర్డులా, బాక్స్ ఓపెన్ చేస్తే.. అందులో చాకులు, వివిధ రకాల స్లైసర్స్ అమర్చునేందుకు ప్రత్యేక అరలుంటాయి. ఇక ఈ బోర్డుకు మధ్య భాగంలో ఉన్న అటాచ్‌మెంట్‌ని తొలగించి..దాని స్థానంలో వివిధ రకాల స్లైసర్స్‌ని అమర్చుకొని.. ఉపయోగించుకోవచ్చు. ఇక బాక్స్ అడుగుబాగంలో జాలీ తరహా ఫోల్డబుల్ బాక్స్ ఒకటి చాపర్‌కు అనుసంధానమై ఉంటుంది. కట్ చేసిన కాయగూరల్ని ఇందులో వేసుకొని శుభ్రం చేసుకోవచ్చు. ఇలా ఒక చాపింగ్ బోర్డుతో ఎన్నో రకాల పనులు చేసుకోవచ్చు. ▫



తెర

# 'మెగా157' రెండవ షెడ్యూల్

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగా157తో అలరించబోతున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటిస్తోంది. హైదరాబాద్‌లో మొదటి షెడ్యూల్‌ను ఇప్పటికే ముగించింది టీమ్. ఈ షెడ్యూల్ లో చిరంజీవి పాల్గొన్నారు. రషెస్ అద్భుతంగా ఉన్నాయి. 1990, 2000లలో చిరంజీవి గోల్డెన్ ఎరాలో కనిపించిన వింటేజ్ మెగాస్టార్ కామెడీ టైమింగ్‌ను ఈసారి మళ్లీ చూపించ



బోతున్నారు. ఇది అభిమానులకు ఒక విజువల్ ట్రీట్. మెగా157 రెండవ షెడ్యూల్ ముస్సోరీ లోని బ్యూటీఫుల్ హిల్ స్టేషన్‌లో ప్రారంభమవుతుంది. ఈ10 రోజుల షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్, తదితరులు ప్రధాన తారాగణం పాల్గొంటారు. చిత్ర బృందం కొన్ని కీలకమైన, వినోదాత్మక సన్నివేశాలను చిత్రీకరిస్తుంది. సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ తర్వాత నయనతార చిరుతో కలిసి మూడోసారి నటించనుంది. మెగాస్టార్ చిరంజీవి ఒక స్కూల్ గ్రౌండ్‌లో టేబుల్ మీద కూర్చొని వుండగా, పిల్లలు తనవైపు పరుగెత్తుకుంటూ వస్తుండగా ఆయన థంబ్స్ అప్ ఇస్తూ ప్రజెంట్ చేసిన ఒక వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ విజువల్ చాలా ప్లజెంట్‌గా వుంది. భీమ్స్ సిసిరోలియో అద్భుతమైన సంగీతం మరింత జాయ్‌ని యాడ్ చేసింది. ఈ వీడియోలో చిరంజీవి చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఇటీవల వచ్చిన ఫెస్టివల్ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి వస్తున్నాంతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి, తన ట్రేడ్‌మార్క్, క్రియేట్ ప్రమోషన్స్‌తో మెగా157పై ఇప్పటికే ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నారు.

# 'బ్రిస్బేన్‌లో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం

ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరంలో ఎన్నారై టిడిపీ, స్థానిక తెలుగు సంఘాల ఉమ్మడి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం, తెలుగుదేశం మినిమహానాడు, సిబిఎన్ 75వ జన్మదినం వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగు దేశం పార్టీ అభిమానులతో పాటు ఇండియా నుండి శ్రీ నారా రోహిత్, మాజీ మంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎన్టీఆర్ తనయులు శ్రీ నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు శ్రీ నన్నూరి నర్సి రెడ్డి, శ్రీ అశ్విన్ అట్లూరి ముఖ్య అతిధిగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ మరియు తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ టి.డి.జనార్ధన్ పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్‌కు పూలదండ, కేక్ కట్టింగ్, ఎన్టీఆర్, శ్రీ నారాచంద్రబాబు నాయుడు గార్లపై ఇటీవల వెలువడిన పుస్తకాల ఆవిష్కరణ మొదలైన కార్యక్రమాలు జరిగాయి. ప్రత్యేక అతిథి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ నందమూరి తారకరామారావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తన రాజకీయ ప్రస్థానంలో వివిధ సందర్భాలలో అన్నగారితో తను మాట్లాడిన సంఘటనలను చెబుతూ ఎన్టీఆర్ వ్యక్తిత్వంలోని గొప్పదనం తెలియజేశారు. శ్రీనన్నూరి నర్సి రెడ్డి తనదైన శైలిలో అనర్గళంగా ఎన్టీఆర్, చంద్రబాబు గురించి ప్రస్తావించారు. శ్రీ అశ్విన్ అట్లూరి, శ్రీ నారా రోహిత్‌లు ప్రసంగించారు. చివరిగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ శ్రీ టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ 2023లో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా తాము ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల్లోనే కాక ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు వున్న ప్రతిచోట శ్రీ ఎన్.టి. రామారావుకు సంబంధించిన పలు కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని, ఆ సందర్భంగా ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవితానికి సంబంధించిన పలు గ్రంథాలను వెలువరిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు తొలుత విజయవాడలో, ఆ తర్వాత హైదరాబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ఎంతో ఘనంగా నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తాము చేస్తున్న ఈ కార్యక్రమాలకు శ్రీ నారాచంద్రబాబు నాయుడు, శ్రీ నారా లోకేష్, శ్రీ బాలకృష్ణ, తెలుగు



దేశం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు సహకరిస్తున్నట్లు శ్రీ జనార్ధన్ తెలిపారు. గత ఏడాది కాలంగా ఎన్టీఆర్ 75 ఏళ్ల సినీరంగ ప్రస్థానాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని నిర్వహిస్తున్నామని, అయితే గల్ఫ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లోని వివిధ నగరాలలో వున్న ఎన్నారై తెలుగుదేశం విభాగాలు, అక్కడున్న తెలుగు సంఘాలు... ఈ ఉత్సవాల్ని తమ వద్ద కూడా నిర్వహించాలని ఆహ్వానించడంతో వారందరితో కలిసి ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఈ బృహత్తర కార్యక్రమాల్ని నిర్వహించడం జరుగుతోందని చెప్పారు.

# 'వార్ 2' డబ్బింగ్ షురూ



అయాన్ ముఖర్జీ దర్శకత్వంతో యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం వార్ 2. ఈ మూవీని ఆగస్ట్14న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఇక ఈ ఏడాదిలో అందరూ ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌ల్లో వార్ 2 మొదటి స్థానంలో నిలుస్తుంది. ఈ భారీ పాన్‌ఇండియా యాక్షన్ దృశ్యాన్ని చూసేందుకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన వార్ 2 టీజర్ దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ టీజర్ ఒక్కసారిగా సినిమా మీద అంచనాల్ని పెంచేసింది. ఇక తాజాగా వార్ 2 డబ్బింగ్ పనుల్ని షురూ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఈ మూవీ కోసం డబ్బింగ్ చెప్పేస్తున్నారు. ఈ మేరకు రిలీజ్ చేసిన వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఈ వార్ 2 వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ ఫ్రాంచైజీలో ఆరవ భాగంగా రాబోతోంది. వార్ 2లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీలు ప్రధాన పాత్రలను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో అడ్రినలిన్‌పంపింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వబోతోన్నారు. ఈ చిత్రం ఆగస్టు 14, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

# 'మిత్ర మండలి' టీజర్ రిలీజ్

బన్నీ వాస్ నూతన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం మిత్ర మండలి. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా.విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్‌కు విశేష స్పందన లభించింది. ఈ చిత్రం అపరిమిత వినోదాన్ని అందించనుందనే నమ్మకాన్ని పోస్టర్ కలిగించింది. తాజాగా మిత్ర మండలి టీజర్‌ను నిర్మాతలు విడుదల చేశారు. టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జూన్ 12 ఉదయం హైదరాబాద్‌లోని ఏఏఏ సినిమాస్‌లో జరిగింది. ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్వరలో థియేటర్లలో నవ్వుల పండుగ రాబోతుందని చాటిచెప్పేలా మిత్ర మండలి టీజర్ ఉంది. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా పోటాపోటీగా టీజర్‌లో నవ్వులు పంచారు. క్రికెట్ తరహా కామెంటరీతో టీజర్ ను వినోదభరితంగా మలిచిన తీరు ఆకట్టుకుంది. బ్యాట్ లేకుండా క్రికెట్ ఆడతారు.. బోర్డు లేకుండా క్యారమ్స్ ఆడతారు.. రోజూ ఎవరో ఒకర్ని ఎర్రిపప్పని చేస్తారు అంటూ ప్రధాన పాత్రధారులు ఎలాంటి హాస్యాన్ని పంచబోతున్నారో చెప్పకనే చెప్పేశారు. ఇక టీజర్‌లో



వెన్నెల కిషోర్, సత్య మధ్య కామెడీ డైలాగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆద్యంతం నవ్వులు పంచుతున్న ఈ ఖిమిత్ర మండలిఖి టీజర్.. నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. టీజర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, బన్నీ వాసు సమర్పిస్తున్న మొదటి సినిమాగా, నా మిత్రులందరూ కలిసి తీసిన ఈ మిత్ర మండలి టీజర్‌ను లాంచ్ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. నేను యంగ్ స్టర్స్‌తో ఎక్కువగా టైం స్పెండ్ చేస్తుంటాడు. దాని వల్ల స్క్రిప్ట్ ఎంపిక వంటి విషయాల్లో ఎంతో హెల్ప్ జరుగుతుంటుంది. ఒకసారి వాసు ఈ కథ వినమని దర్శకుడిని నా దగ్గరకు పంపించాడు. కానీ, మీ ముందు కథ చెప్పలేకపోతున్నాను అని దర్శకుడు వెళ్ళిపోయాడు. నేను కథ వినకుండానే, నేరుగా ఈ సినిమా చూడబోతున్నాం. వీరందరి మాటలు వింటుంటే.. దర్శకుడిలో ఎంతో ప్రతిభ ఉందని అర్థమవుతోంది. ప్రియదర్శి మాకు ఒక వెబ్ సిరీస్ చేశాడు. నిర్మాతలతో నాకు మంచి అనుబంధం ఉంది. టీజర్ చాలా బాగుంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకంటూ, చిత్ర బృందానికి ఆల్‌ది బెస్ట్ అన్నారు. అతిథి, దర్శకుడు అనుదీప్ కె.వి. మాట్లాడుతూ, ఈ మిత్ర మండలి చిత్ర దర్శకుడు విజయ్ నాకు స్నేహితుడు. అవుట్ అండ్ అవుట్ కామెడీతో ఈ స్టోరీ రెడీ చేసుకున్నాడు. రైటింగ్ క్రేజీగా ఉంటుంది. సినిమా మొదటి నుంచి చివరి వరకు మీరు ఎంజాయ్ చేస్తూనే ఉంటారు.




# 'కుబేర' నుంచి 'పి పి డుమ్ డుమ్ సాంగ్

ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల కుబేర సినిమా ప్రమోషన్స్ పాన్‌ఇండియా స్థాయిలో జరుగుతున్నాయి. మూవీ టీం వివిధ నగరాల్లో పర్యటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రమోషన్లలో భాగంగా, ఈ సినిమా నుండి థర్డ్ సింగిల్ పీ పీ డుమ్ డుమ్ ముంబైలో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఈ ట్రాక్‌ను అఫీషియల్‌గా పబ్లిక్‌కి రిలీజ్ చేశారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పెప్పీ బీట్స్‌తో ఈ ట్రాక్‌ను అద్భుతంగా కంపోజ్ చేశారు. ఈ కంపోజిషన్ సింగిల్ లైఫ్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఈ పాట రష్మిక మందన్న పాత్ర చుట్టూ చిత్రీకరించారు. ఆమె గర్ల్స్ హాస్టల్‌లో తన గ్యాంగ్‌తో కలిసి సింగిల్‌గా ఉండటమే హాయిగా జీవించడానికే మార్గం అనే సందేశాన్ని చెప్పడం అలరించింది. చైతన్య పింగళి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. ఇంద్రావతి చౌహాన్ తన వాయిస్‌తో పాటకు జీవం పోసింది. రష్మిక తన పాత్రలో ఒదిగిపోయింది. పెళ్లికి ఒత్తిడి చేసేవారి మాటలతో ప్రభావితం కాకుండా ఉండే ప్రతి అమ్మాయి స్ఫూర్తిని ప్రజెంట్ చేసింది. కుబేరలో ప్రతి పాట డిఫరెంట్‌గా ఉంటూ కథ నేపథ్యాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. దేవీ శ్రీ ప్రసాద్ సూపర్ హిట్ ఆల్బం అందించారు. ఈ చిత్రానికి తగిన భావోద్వేగాలు, జోనర్‌కు తగ్గట్టు పాటలు రూపొందించి, కథను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లేలా చేశారు.



# '8 వసంతాలు' సెకండ్ సింగిల్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన 8 వసంతాలు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్‌సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ అందమా అందమా చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. సెకండ్ సింగిల్ పరిచయమిలా సాంగ్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. సోల్ ఫుల్ నెంబర్స్‌కి పాపులరైన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఒక బ్యూటీఫుల్ మెలోడీగా స్వరపరిచారు. వనమాలి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. వెటరన్ సింగర్ కేఎస్ మెలోడీస్ వాయిస్ ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేసింది. ఆమె మాగ్నటిక్ వాయిస్‌తో సాంగ్ నెక్స్ట్‌కి వెళ్ళింది. సాంగ్‌లో విజువల్స్ చాలా ప్లజెంట్‌గా వున్నాయి. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతమైన కథనంతో ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. తారాగణం: అనంతిక సనిల్‌కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి,
నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్
బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్
దినిపీ: చెర్రీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్
డీఓపీ: విశ్వనాథ్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ మ్యూల్, ఎడిటర్: శశాంక్ మాలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి, యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్ చున్ అంజి
పీఆర్వో: వంశీ శేఖర్.



# 'తమ్ముడు' ట్రైలర్ లాంచ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న తమ్ముడు సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ ప్రవీణ్ పూడి మాట్లాడుతూ, దిల్ రాజు బ్యానర్‌లో అద్భుతమైన చిత్రాలకు పనిచేసే అవకాశం లభించింది. తమ్ముడు చిత్రాన్ని శ్రీరామ్ వేణు చాలా కొత్తగా స్క్రీన్ మీద ప్రెజెంట్ చేశారు. హీరో నితిన్, ఇతర నటీనటుల పర్ ఫార్మెన్స్ చాలా బాగుంది. తమ్ముడు సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. సినిమాటోగ్రాఫర్ కేవీ గుహన్ మాట్లాడుతూ, శ్రీరామ్ వేణుతో ఎంసీఏ, వకీల్ సాబ్ మూవీస్‌కు వర్క్ చేశాను. తమ్ముడు మూవీ ఒక సర్ ప్రైజింగ్ ఫిల్మ్. శ్రీరామ్ వేణు ఒక సర్ ప్రైజింగ్ సబ్జెక్ట్ ను మీకు చూపించబోతున్నాడు. ట్రైలర్ మీకు నచ్చిందని భావిస్తున్నా. తమ్ముడు సినిమా ప్రేక్షకులందరికీ రీచ్ కావాలి అన్నారు. బేబి దిత్య మాట్లాడుతూ, ఈ మూవీలో నా క్యారెక్టర్ పేరు దిత్య. సెట్‌లో వీళ్లందరితో కలిసి వర్క్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. అందరూ నన్ను బాగా చూసుకున్నారు. బాగా చూసుకోవడం అంటే చాక్లెట్స్ ఇవ్వడం కాదు. నాతో మాట్లాడటం, ఆడుకోవడం చేశారు. నితిన్ ఫన్‌గా ఉండేవారు అన్నారు. హీరోయిన్ సప్తమి గౌడ మాట్లాడుతూ, తమ్ముడు మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. ఈ చిత్రంలో ఫస్ట్ కాస్టింగ్ చేసింది నన్నే. తమ్ముడు మూవీలో రత్న అనే క్యారెక్టర్ చేశాను. నితిన్, లయ, వర్ష, స్వసిక..ఇలా వీళ్లందరూ బాగా పర్ ఫార్మ్ చేశారు. నాకు వాళ్లతో ఎక్కువగా సీన్స్ ఉండవు. ఎందుకు అనేది మూవీలో చూడండి. డానీ ఒక క్యారెక్టర్ నాతో పాటు ఉంటుంది. అజనీష్ లోకనాథ్ మ్యూజిక్‌లో నేను చేసిన థర్డ్ ఫిల్మ్ ఇది. ట్రైలర్‌లో మీరు బీజీఎం ఎంత బాగుందో విని ఉంటారు. తమ్ముడు మూవీ తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. అన్నారు. నటి స్వసిక విజయన్ మాట్లాడుతూ, తమ్ముడు మూవీలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఫీలవుతున్నాయి. నేను కెరీర్‌లో బిగినింగ్‌లో ఉన్నాను. ఇలాంటి టైమ్‌లో మంచి రోల్ దొరకడం సంతోషంగా ఉంది. అందుకు నిర్మాత దిల్ రాజుకి, డైరెక్టర్ శ్రీరామ్ వేణుకి థ్యాంక్స్ చెబుతున్నా. తమ్ముడు మూవీలో టాలెంటెడ్ కాస్టింగ్‌తో నటించడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులకు ఒక విజువల్ ట్రీట్ లా ఉంటుంది. జూలై 4న తమ్ముడు మూవీని థియేటర్స్‌లో చూడండి అన్నారు. నటి లయ మాట్లా డుతూ, నేను సినిమా ఇండస్ట్రీ నుంచి విరామం తీసుకుని 20 ఏళ్లవుతోంది. తమ్ముడు మూవీతో తిరిగి నా నట ప్రయాణం మొదలుపెట్టాను. సొంతిం టికి తిరిగి వచ్చిన అనుభూతి కలుగు తోంది. బ్రేక్ తర్వాత ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు సందేహాలు, భయాలు ఉండేవి. ఈ సినిమా టీమ్ నాలో ఆ భయాన్నిపోగొట్టి నమ్మకాన్ని కలిగించారు.



శ్రీరామ్ వేణు నాతో 2 రోజులు ఫొటో షూట్ చేయించి ఈ మూవీకి తీసుకున్నారు. అలాగే ఎంతోమంది ఆర్టిస్టులకు అవకాశాలు ఇస్తున్న దిల్ రాజు బ్యానర్‌తో నేను తిరిగి చిత్ర పరిశ్రమకు రావడం హ్యాపీగా ఉంది. మా ఆన్ స్క్రీన్ తమ్ముడు నితిన్‌తో వర్క్ చేయడం ఆనందంగా ఉంది. నేను తిరిగి ఇండస్ట్రీకి వచ్చానంటే అందుకు నా భర్త, పిల్లల సహకారం ఎంతో ఉంది. నేను ఇప్పటిదాకా చేయాలనుకున్న పాత్రలు, సినిమాలు చేసే అవకాశం మరోసారి టాలీవుడ్ కల్పించింది. తమ్ముడు సినిమా తప్పకుండా విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం మా అందరిలో ఉంది అన్నారు.

# ఎమోషన్స్ మూవీ 'కుబేర'

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్‌ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, ట్రాన్స్ ఆఫ్ కుబేర, పీపీ డమ్ డమ్ సాంగ్స్ చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**కుబేర ప్రాజెక్టు ఎలా మెటీరియలైజ్ అయింది?**

శేఖర్ కమ్ముల లవ్ స్టోరీ తర్వాత ఈ ఐడియాని మాకు చెప్పడం జరిగింది. ఈ కథకు ధనుష్ అయితే బాగుంటుందని ఆయన భావించారు. ఆయనకి ఈ కథని చెప్పారు. ధనుష్ కథ 20 నిమిషాలు విని వెంటనే సైన్ చేశారు. తర్వాత ప్రాజెక్ట్‌ని స్టార్ట్ చేశాము.



**శేఖర్ కమ్ముల ఫస్ట్ టైం ఇంత బిగ్ స్టార్ కాస్ట్‌తో సినిమా చేస్తున్నారు కదా? ఇది ఎంత డిఫరెంట్‌గా ఉండబోతుంది?**

శేఖర్‌కమ్ముల మాకు చాలా ఇష్టమైన డైరెక్టర్. ఆయన లీడర్ సినిమా ఎప్పుడు చూసినా సరే చాలా ఫ్రెష్‌గా అనిపిస్తుంది. ఈసారి మరింత బిగ్గర్ స్టార్ కాస్ట్ తో తీశారు. కచ్చితంగా ఆడియన్స్‌కి చాలా న్యూ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది. చాలా డిఫరెంట్ మూవీ ఇది.

**కుబేర కాన్సెప్ట్ ఏమిటి?**

మోస్ట్ రిచెస్ట్ మాన్ ఇన్ ద వరల్డ్, ది పూరెస్ట్ మ్యాన్ ఇన్ ది స్ట్రీట్స్ ఇది కాన్ఫ్లిక్ట్.

**కుబేర కథలో మిమ్మల్ని ఎక్సైజ్ చేసిన ఎలిమెంట్ ఏమిటి?**

శేఖర్ మంచి ఎమోషన్స్‌తో ఆడియన్స్‌ని టచ్ చేస్తూ ఫీల్ ఉండే సినిమాలను తీస్తారు. ఈ సినిమా కూడా అలాంటిదే. ఇందులో ఉండే ఎమోషన్స్ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతాయి.

**షూటింగ్‌లో ఎలాంటి ఛాలెంజస్ ఎదుర్కొన్నారు?**

రియల్ లొకేషన్స్‌లో షూట్ చేయడం ఎప్పుడూ కూడా సవాల్‌తో కూడుకున్నదే. ఈ సినిమా కోసం అన్ని రియల్ లొకేషన్స్‌లోనే షూట్ చేశాం. రియల్ స్లమ్స్, గార్బేజ్, డంపింగ్ యార్డ్స్‌లో తీసాము. బొంబాయిలో సినిమాని సూట్ చేయడం మరో ఛాలెంజ్. రియల్ వీధుల్లో సినిమాని సూట్ చేయడం జరిగింది. అది రియల్ ఛాలెంజ్.




SHOWROOM: ANDHRA PRADESH: RENAULT VISAKHAPATNAM Ph: 8527240397.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.